ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 263 పేజీలు: 12 వెల: 6.50

ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి: సిఎం చంద్రబాబు 2లో

ఎన్డీయె రికార్డు బ్రేక్ విజయం పక్కా: ప్రధాని 9లో




## బస్సు దుర్ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైన ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ం చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల >>2

# గాఢ నిద్రలోనే బుగ్గి..బుగ్గి


ప్రమాదంలో తగలబడుతున్న బస్సు
పూర్తిగా దగ్ధమై మిగిలిన స్కెలెటిన్

## 19 మంది ప్రయాణికులు సజీవ దహనం

- హైదరాబాద్-బెంగళూరు ప్రైవేటు బస్సుకు కర్నూలు శివారులో మంటలు
- బస్సును ఢీకొని బైక్‌పై వెళ్తున్న మరో వ్యక్తి మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందంటున్న ప్రత్యక్ష సాక్షులు
- ప్రాణాలతో బయటపడిన 22 మంది
- క్షతగాత్రులు తక్షణమే ఆస్పత్రికి తరలింపు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- దుబాయ్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించిన ఎపి సిఎం చంద్రబాబు
- తక్షణ సాయం అందించవలసిందిగా అధికారులకు డిసిఎం పవన్ ఆదేశం
- ఆస్ట్రేలియా నుంచి తీవ్ర విచారం ప్రకటించిన మంత్రి లోకేష్


మరణించిన బైకర్

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. అతి వేగం.. కారణం ఏదైనా నిండు ప్రాణాలను నిశీధిలో కలిపేసింది. అందులో అభం శుభం తెలియని చిన్నారుల కూడా ఉన్నారు ఈ దారుణంలో మాంసపు ముద్దలు కూడా మసిబొగ్గుల్లాగా కనిపిస్తున్నాయి. ఆ మసిబోగ్గుల కుప్పలు అయిన వారికి ఆనవాలుగా అప్పగించే పరిస్థితి వచ్చింది. ఈ దారుణానికి కారణం ఓ డ్రైవర్ దుర్మార్గమే. అతివేగంతో బైకర్‌ను చంపి తప్పించుకోబోయి బస్సులోని 19 మంది ప్రాణాలు బలిగొన్నాడు. ఈ దారుణ సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్నో కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. మాటలకందని విషాదం ఇది. కాసేపట్లో తెల్లవారు తుందనగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులో 20మంది జీవితాలు తెల్లవారి పోయాయి. కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు గ్రామ సమీపంలోని నాయకల్లు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. బైక్‌ను ఢీకొన్న బస్సులో >>2

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా - సిఎం చంద్రబాబు



**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సమావేశంలో రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు, ఇతర రాష్ట్రాల >>2

## దుర్ఘటనలో మరణించిన వారు..

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44 పై అగ్ని ప్రమాదానికి గురైంది... బస్సు ప్రయాణికుల జాబితా.. అశ్విన్‌రెడ్డి(36), జి.ధాత్రి(27), కీర్తి(30) పంకజ్(28), యువన్ శంకర్‌రాజు(22) తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు(48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహా(27) పిల్వామిన్ బేబి(64), కిశోర్ కుమార్(41) రమేష్, అతని ముగ్గురు కుటుంబ సభ్యులు రమేష్(30), అనూష(22), మహ్మద్ ఖైజర్(51), దీపక్ కుమార్ 24 అన్డోజ్ నవీన్‌కుమార్(26), ప్రశాంత్(32) ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్(25) వేణు గుండ(33), చరిత్(21), చందన మంగ(23) సంధ్యారాణి మంగ(43), గ్లోరియా ఎల్లెస శ్యామ్(28) సూర్య(24) హారిక(30), శ్రీహర్ష(24) శివ(24), శ్రీనివాసరెడ్డి(40), సుబ్రహ్మణ్యం(26) కె.అశోక్(27), ఎం.జి.రామారెడ్డి(50) ఉమాపతి(32), అమృత్ కుమార్(18), వేణుగోపాల్‌రెడ్డి(24).

## మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం: తెలంగాణ సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు24:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోరప్రమాదానికి గురైన సంఘటనపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అధికా రులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కర్నూల్ బస్సు ప్రమాదంలో మరణించిన తెలంగాణ పౌరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన క్షతగాత్రులకు రూ.2 లక్షలు ప్రకటించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## నిగ్గు తేలుద్దాం.. సిద్ధమా జగన్?

### ప్రైవేటీకరణ ఆరోపణలపై విచారణ కమిటీకి ప్రభుత్వం సిద్ధం

### ప్రభుత్వ నూతన వైద్యకళాశాలల సంక్షోభానికి జగన్ కారణం

### పరిష్కారం కోసమే పిపిపి విధానమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్



**సచివాలయం,అక్టోబరు 24,ప్రభాతవార్త :** పిపిపి కింద 220అదనపు సీట్లు ప్రతి ఏడాది లభిస్తాయి. ఇది 2నూతన కళాశాలల ఏర్పాటుకు సమానం ప్రజలకోసం సమగ్ర సమాచారంతో 12పేజీల కరదీపికను విడుదల చేసిన మంత్రి. ప్రజల తరపున జగన్‌కు 30ప్రశ్నలు సంధించారు. పది నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతులో పెడుతుందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేస్తున్న ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ధీటుగా స్పందించారు. ఈ ఆరోపణలకు సంబంధించి నిజానిజాలు తేల్చేందుకు నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమీటిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని శుక్రవారం మంత్రి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ కమిటీ ప్ర భుత్వం చేపట్టనున్న పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానం ప్రైవేటీకరణ కిందకి వస్తుందని కానీ, లేక దీనవల్ల ప్రైవేటీకరణ ఫలితాలే సంభవిస్తాయని కానీ నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్ష చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కమిటీని ఏర్పాటు చేసేందుకు మాజీ సీఎం ఇద్దరు లేదా ముగ్గురు నిపుణులను త్వరగా సూచించాలని మంత్రి కోరారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఈ కమిటీ తమ నివేదికను అందించేలా చర్యలు చేపడతామని తద్వారా ప్రజలకు పిపిపి విధానంలో పది >>2

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

### ఆహారభద్రతపై ఎపితో కలిసి పనిచేసేందుకు యుఎఇ సిద్ధం

### ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో ఎపికి యుఎఇ సహకారం: సిఎం చంద్రబాబు

### దుబాయ్‌లో మూడోరోజు ముఖ్యమంత్రి పర్యటన


దుబాయ్‌లో యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ, సిఎం చంద్రబాబు, యుఎఇ అధికార ప్రముఖులు, ఎపి మంత్రులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టుబడిరంగాల వారికి అత్యంత ప్రోత్సాహక వంతమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆహార భద్రత అంశంపై ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ సంసిద్ధంగా ఉందన్నారు. ఆర్థిక,పారిశ్రామిక,పర్యాటక రంగాల్లో యుఏఈ ఏపీ సహకారం అందించాలన్నారు. కృతిమ మేధో రంగం)ఎఐ)లో ఏపీ కీలక ఫలితాలను సాధించనుందన్నారు. ఈ దిశలో యూఏఈ కలిసి ముందుకు వేస్తుందన్నారు. ఏఐ ఆధారితంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రయోజనకర ఫలితాలు ఉభయదేశాలు సాధించవచ్చునన్నారు. శుక్రవారం యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రస్తుతం భారత్ యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై నేతలు చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశం భేటీలో ప్రస్తావన వచ్చింది, సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై చర్చించిన యూఏఈ ఆర్థికశాఖ మంత్రి ఏపీ సీఎం చంద్రబాబునాయుడికి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంతాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఒయాసియా తీసుకున్న చర్యలపైనా సమావే శంలో విశ్లేషణాత్మకంగా చంద్రబాబుకు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకాశాలను అన్వేషించే అంశాన్ని యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మ ప్రస్తావించారు. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు. ప్రస్తుతం యూఏఈ >>2

## 18 మందిపై కేసు కొట్టివేత ఐదుగురిపై నేర నిరూపణ

### జ్యుడీషియల్ కస్టడీకి ఐదుగురు, 27వ తేదీ శిక్ష ఖరారు

### మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసు

**చిత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తుది తీర్పును శుక్రవారం చిత్తూరు 6వ అదనపు జడ్జి కోర్టు వెలువరించింది. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు వుండగా వీరిలో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులపై నేరం నిరూపితం కావడంతో వారిని సత్వరం జ్యుడీషియల్ కస్టడీలోకి తీసుకో >>2

# గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ

### 16 నెలల్లోనే రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే

### వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఎపి-2

### మెల్‌బోర్న్‌లో సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి లోకేష్


సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్,మెల్‌బోర్న్ వ్యాపార రంగ ప్రముఖులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని ఏపీ మానవ వనరులశాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆరో రోజు ఆయన ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ దిరెసిడెన్సీ హాల్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు ఆహ్వానించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. దేశంలో మీ పెట్టు >>2

## బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం

### మరో నాలుగు రోజులు వర్షాలు

11లో



## 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

### నగరపాలక కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

### 4 మండలాలు, 63 పంచాయతీల విలీనానికి సుముఖత

**తిరుపతి,అక్టోబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ప్రసిద్ధిచెందిన తిరుపతి నగరాన్ని మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి నుండి గ్రేటర్ తిరుపతిగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తిరుపతి నగరంలోని 50 డివిజన్లతో బాటు పరిసరాల్లోని పంచాయతీలు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు నాలుగు మండలాలు 63పంచాయతీలను గ్రేటర్‌తిరుపతిలో విలీనం చేసేందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష అధ్యక్షతన ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్ఎ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్‌సి మునికృష్ణ, మిగిలిన కూటమిపార్టీల, వైసిపి కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ప్రతిపాదనలు అంగీకరించడంతో గ్రేటర్ దిశగా అడుగులు వేగంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం తిరుపతి నగరపాలక జనాభా 4,52,004మంది ఉండగా అదనంగా కలిసే మండలాల జనాభా2,97,545 మందితో 7.50లక్షలమంది జనాభాతో గ్రేటర్ తిరుపతి ఏర్పాటుకానుంది. రేణిగుంట మండలంలోని ఎలమండ్యం, జీపాళెం, కరకంబాడి, రేణిగుంట, వెంకటాపురం, కొత్రమంగళం, తండ్లం, విప్పమానుపట్టెడ, సూరప్పకశం, తూకివాకం, గాజులమండ్యం, గరుడరాజుపల్లి, వెదళ్ళచెరువు, చంద్రగిరిమండలంలోని చంద్రగిరి, తొండవాడ, శానంబట్ల, మిట్టపాళెం, నరసింగాపురం, రెడ్డివారిపల్లి, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, తిరుపతి రూరల్ >>2

25-10pg2exHMNWJQE 2_25-10pg2exHMNWJQE.qxd 25/Oct/25 12:32 AM Page 1





ఘటనా స్థలంవద్ద పోలీసులతో మాట్లాడుతున్న బాధితులు



బూడిదైన మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

# గాఢ నిద్రలోనే బుగ్గి.. బుగ్గి

>> మంటలు చెలరేగగా.. 19 మంది సజీవ దహన మయ్యారు. బైక్‌పై ఉన్న వ్యక్తితో కలిపి మొత్తం 20 మంది మరణించారు. మరో 22 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఎమర్జెన్సీ డోర్, విండో ద్వారా బతికి బయటపడ్డారు. క్షతగాత్రులకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు కలిసి సుమారు 43 మందితో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు (డిడి 01 ఎన్ 9490) హైదరాబాదు నుంచి బెంగుళూరు బయలుదేరింది. కర్నూలు జిల్లా కేంద్రం దాటిన తర్వాత కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాతంలోని నాయకల్లు ప్రాంతానికి 3 గంటల సమయంలో చేరుకుంది. ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. అదే సమయంలో కర్నూలు నగరంలోని ప్రగతి నగర్‌కు చెందిన శివశంకర్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బస్సు ముందు వెళ్తున్నాడు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శివశంకర్ ఎగిరి రోడ్డు పక్కన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బైకుకు ఢీకొన్న విషయం గుర్తించిన డ్రైవర్ బస్సు ఆపితే ప్రమాదంపై కేసు అవుతుంది లేదా మరో వివాదం అవుతుంది అనే ఉద్దేశంతో బస్సును ఆపకుండా మరింత వేగంగా ముందుకు వెళ్లాడు. అయితే బైక్‌పై ఉన్న శివశంకర్ మాత్రం రోడ్డు పక్కన పడ్డాడు బైక్ మాత్రం బస్సు కిందికి వెళ్లింది. బైకు దాటి వచ్చామనే ఉద్దేశంతో డ్రైవర్ ముందుకు వెళ్లాడు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పెద్ద శబ్దంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సు బైక్‌ను ఢీకొన్న సమయంలో బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలా కొంత దూరం వెళ్లగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వ్యాపించడంతో బస్సుకు మంటలు అంటుకున్నట్లు నిపుణులు తేల్చారు. బస్సులో ఉన్న ఫ్యాబ్రిక్ ప్లాస్టిక్ తదితర పలుచని వస్తువుల కారణంగా క్షణాల్లో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. అప్పటికే డ్రైవర్ బస్సును ఆపి సహచర డ్రైవర్‌ను నిద్ర లేపాడు. ఇంతలో బస్సులో పొగ అమ్ముకుంది. ప్యాసింజర్ క్యాబిన్ డోర్ తీశారు. కానీ బస్సు మెయిన్ డోర్ ఓపెన్ కాలేదు. అప్పటికే ప్రయాణికుల అరుపులు మొదలయ్యాయి. గందరగోళం నెలకొంది. కొందరు ప్రయాణికులు డ్రైవర్ డోర్ నుండి కిందికి దిగేశారు చాలామంది పెద్ద శబ్దంతో నిద్ర నుంచి తేరుకున్న చూడగా బస్సు మంటల్లో ఉంది. వెంటనే ఎమర్జెన్సీ డోర్ ద్వారా, కిటికీల ద్వారా దాదాపు 22 మంది బస్సులో నుంచి తప్పించుకుని బతికి బయటపడ్డారు. ఇద్దరు డ్రైవర్లు బస్సు దిగి పరారయ్యారు. నిద్రలో ఉన్న వారు మాత్రం బయటకు రాలేకపోవడంతో సజీవ దహనమయ్యారు. 19 మంది బస్సులోనే మంటల్లో కాలిపోయి మరణించారు. బైకర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది బస్సులో మంటలను అదుపు చేశారు. ప్రాణాలతో బస్సు నుంచి బయటపడిన వారిని పోలీసులు కర్నూలు ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పరిశీ లించారు. మంటలకు బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అందులోని కాలిపోయిన మృత దేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తు పట్టడానికి వీలు లేకుండా తయారయ్యాయి. అతికష్టంమీద బస్సుల్లో సజీవ దహనమైన 19 మంది మృతదేహాలను వెలికి తీశారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. డిఎన్ఎ పరీక్షలు నిర్వహించిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. బస్సు నుంచి బయటపడి గాయపడిన వారిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 12 మంది చేరారు. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. మరో ఆరుగురు చికిత్స తీసుకుంటున్నారు. ఈ బస్సు దగ్ధం ఘటనపై ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు 125 సీ/ఏ , 106 సీ/1 సెక్షన్ల మేరకు అభియోగాలు నమోదు చేశారు.

## రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

>> గాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. పిఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

## 5 గ్రామాలకు రాకపోకలు బంద్

**చేజర్ల (నెల్లూరు), అక్టోబరు 24, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో గతవారం రోజులుగా కురుస్తున్న జోరువానలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. యనమదల,తూర్పు కంభంపాడు మధ్యఉన్న నల్లవాగుపై ఉన్న కాజ్‌వే నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. యనమదల తూర్పు కంభంపాడు, కోటి తీర్థం, బిల్లుపాడు, కాకివాయి, గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే గొల్లపల్లి వద్ద ఉన్న పందల వాగుపై పొంగి పొర్లడంతో కాజ్‌వేపై రాకపోకలు స్తంభించాయి.

## 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

>> రవాణా శాఖ మంత్రులు మరియు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాదానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపి, మృతుల వివరాలు తక్షణం గుర్తించి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి ఉత్తమ వైద్య సేవలు అందేలా వైద్యశాఖను దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ మరియు పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని రవాణా శాఖకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు తక్షణం చేపట్టాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యం ఏదైనా తేలితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని సిఎం స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం: 12 మంది హాస్పిటల్‌కు తరలింపు

కర్నూల్ హాస్పిటల్, అక్టోబరు 24 ప్రభాతవార్త: శుక్రవారం కర్నూల్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్ కావేరి ప్రమాద బాధితులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది దీనికి సంబంధించి కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా 12మంది అడ్మిషన్ అయ్యారు. ఆరు మంది అప్పటికప్పుడే డిశ్చార్జ్ అవ్వగా 5 మందిని అడ్మిషన్‌లో ఉన్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు అంతేకాకుండా బస్సులో మరణించిన 19 మందిమృతదేహాల కొరకు మార్చురిరూమ్ దగ్గర అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి 19 ఫ్రీజర్ బాక్స్ లను రెడీ చేసి అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## లిక్కరు స్కామ్‌లో నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఏడుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌లను ఏసీబీ న్యాయస్థానం కొట్టివేసింది. ఏడుగురు నిందితులు కూడా తమకు బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కోర్టులో విచారణ జరిగింది. వాదనల అనంతరం అందరి బెయిల్ పిటిషన్‌లు డిస్మిస్ చేస్తూ ఏసిబి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



శుక్రవారం కర్నూలు ఆసుపత్రిలో బస్సు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అనిత

# బస్సు దుర్ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు

## రాష్ట్ర హోం మంత్రి అనిత

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియంలో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్ల వారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హైవేలో బస్సులు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ఓపి కూడా తయారు చేస్తామన్నారు.

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

>> నాన్‌ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని యుఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని వివరిం చారు. యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టు బడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలి పారు. భారత్‌లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబ డులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోం దన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబా య్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవస రమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు చెప్పారు.

# 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

>> మండలంలోని కెసిపేట, దుర్గసముద్రం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, వేదాంతపురం, తనపల్లి,నల్లమానికాల్వ, చెర్లోపల్లి, తిరుచానూరు, యోగిమల్లవరం, దామినేడు, పాడిపేట, పైడిపల్లి, గొల్లపల్లి, పేరూరు. తుమ్మలగుంట, మంగళం, చిగురువాడ, రామానుజపల్లి, మల్లంగుంట, పాతకాల్వ, సి.మల్లవరం, కాలూరు, వికృతమాల పరిసర ప్రాంతాల గ్రామాలు గ్రేటర్‌తిరుపతిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. రానున్న ఆర్థికసంవత్సరంలోపే గ్రేటర్‌తిరుపతి ఏర్పాటుకానుంది. ఇప్పటికే సుమారు వందకోట్లరూపాయలతో కమాండ్ సిటీ సెంటర్,గ్రేటర్ తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం నిర్మాణం సాగుతోంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండటం, పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో ఈ అడగులు గ్రేటర్‌వైపు పడటం అభివృద్ధికి శ్రీకారమే.

# నిగ్గు తేలుద్దాం..సిద్ధమా జగన్?

>> కళాశాలల అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు తెలుస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**సంక్షోభానికి మూలాలు :** రాష్ట్రంలో కొత్తగా 17ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జగన్‌రెడ్డి ఈ మేరకు తగు చర్యలు చేపట్టకపోవడం వల్లనే సంక్షోభం ఏర్పడిందన్నారు. 10కళాశాలలకు సంబంధించి ఈ సంక్షోభం మరీ తీవ్ర స్థాయిలోఉందని,దీనికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రేనని సోదాహరంగా మంత్రి స్పష్టంచేశారు. ఈ కళాశాలల నిర్మాణం కోసం మొ త్తం రూ.8,480కోట్లు వెచ్చించాల్సి ఉండగా, ప్రకటన అనంతరం 4ఏళ్లలో జగన్మోహనరెడ్డి కేవలం రూ.1,550.39కోట్లు మాత్రమే వ్యయం చేసి నందున సంక్షోభం నెలకొందని మంత్రి అన్నారు. పర్యావసానంగా 2023- 26మధ్యకాలంలో మొత్తం 2,550కొత్త ఎంబిబి ఎస్ ప్రవేశాలు కల్పిస్తాయని జగన్‌రెడ్డిఇచ్చిన హామీగాల్లో కలిసిపోయిందని,కేవలం 800ప్రవేశాలు మాత్రమే జరిగాయని మంత్రి వివరించారు.

# ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి

## దుబాయ్‌లో డయాస్పోరా కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్1 గా తయారవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగు జాతికి తిరుగే లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగు ప్రజలు ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచాను ఇప్పుడు అదే జరుగుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 30యేళ్ల ముందు ఐటీని ప్రోత్సహించాను. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచం అంతా రాణిస్తున్నారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారు. గల్ఫ్ దేశాల నుంచి మీరు తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోంది. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయన్నారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందన్నారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామన్నారు. సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నామన్నారు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో హాజరైన ప్రవాసాంధ్రులు,



దుబాయ్‌లో తెలుగు ప్రజలతో డయాస్పోరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

తెలుగు ప్రజలు యుఏఈ సహా కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు హాజరయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు:** విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోంస్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని చంద్రబాబు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

25-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి రా.3.48
అనూరాధ ఉ.7.51
వర్జ్యం : మ.2.08-3.55
దు.ఉ.6.03-7.38
శుభసమయం: ఉ.8.15-8.50, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** బ్యాంకు లావాదేవీలలోని లోపములను పరిశీలించుకొని లాభపడుతారు.

**వృషభం :** పంతాలు, వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగినది.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో మాట్లాడునప్పుడు సంయమనం పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహన సౌఖ్యం.

**తుల :** మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. సోదరుల కలయిక.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు.

**కుంభం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం :** ఎదుటి వారికి సైతం మీ సహాయసహకారాలు అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# స్వర్ణముఖిలోకి ఈతకెళ్లిన ఏడుగురు యువకులు

## ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు

**తిరుపతిరూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు బాలురు స్వర్ణముఖిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురైయ్యారు. స్వర్ణముఖినదిలో ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో దిగిన యువకుల్లో నలుగురు వరద ప్రవాహానికి గల్లంతు అయ్యారు. చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి ముగ్గురు యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను రక్షించారు. మిగతా నలుగురు ఆచూకి తెలియలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా బాలు (16) అనే యువకుడి మృతదేహం లభ్యం కాగా సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. మిగత ముగ్గురు ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19) యువకుల ఆచూకి తెలియరాదు. ఈ ముగ్గురు కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో వేదాంతపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన యువకుని తల్లిదండ్రులు, ఆచూకి తెలియని యువకుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# 18 మందిపై కేసు కొట్టివేత

>> వాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఎ6 నుండి ఎ23 వరకు వున్న నిందితులపై నేర నిరూపణ కాకపోవడంతో వారిని నిర్దోషులుగా నిర్ధారించి వారిపై వున్న కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నేర నిరూపణ అయిన ఐదు మంది నిందితులకు కోర్టు ఈ నెల 27వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది. మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో ప్రధాన నిందితులుగా చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మరో 18 మంది వుండగా వీరిలో ఐదుగురిపై నేరం నిరూపణ అయ్యింది. 2015 నవంబర్ 17వ తేదీ ఉదయం 11.15 గంటలకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వున్న అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, ముల్‌బాగల్ వెంకటేష్‌లతో పాటు 23 మంది రివాల్వర్‌లు, కత్తులు, మరణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ మేరకు చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 23 మంది నిందితులను గుర్తించి కోర్టులో 2016 ఫిబ్రవరి 18న చార్జీషీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఎ22గా వున్న నిందితుడు విడుదలయ్యారు. అలాగే హత్యకు మరణాయుధాలు సరఫరా చేసిన వ్యక్తి ఎ 21 మృతి చెందాడు. అలాగే ఎ3, ఎ4లు ప్రస్తుతం జైలులో నిర్బంధంలో వుండగా, మిగిలిన వారు బెయిల్‌పై విడుదలై వెలుపల వున్నారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును శుక్రవారం వెలువరించడంతో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులను సత్వరం రిమాండ్ కస్టడీలోకి తీసుకొని వారికి ఈ నెల 27వ తేదీ శిక్షను కోర్టు ఖరారు చేయనుంది.

# 13 నెలల శ్రమ

>> బడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిగణించాలో మూడు ప్రధాన కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసునన్నారు.దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. దీనివల్ల దేశంతో పాటు ఏపీలో కూడా సాఫీగా పెట్టు బడులు పెట్టేందుకు మీకు సహకారం లభిస్తుంది. ఏపీలో 50శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. మీరు ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. మొదటగా మేం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తాం.ఆయా ప్రాజెక్ట్‌కు సం బంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తాం. ప్రాజెక్ట్ ఏ దశలో ఉందో, ఏం చేయాలో తెలు సుకుంటాం. ఉదాహరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఓ కంపెనీకి భూమి కేటాయింపు ప్రస్తుత పరిస్థితి, ఫైల్ ఎక్కడ ఉందో, క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందో అన్న వివ రాలు పంపించాం. ఇచ్చిన హామీని అమలు చేయడం మాకు చాలాముఖ్యం. మీ ప్రాజెక్ట్ ను నిరంతరం ఫాలో అప్ చేస్తాం. మీరు నిర్దేశించిన సమయం కంటే వేగంగా పూర్తిచేయడమే మా లక్ష్యం. ఏపీకి గూగుల్ డేటా హబ్ గురించి అందరూ వినే ఉంటారు. దాని వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉంది. ఆ సంస్థ నాయకత్వం మొదట వచ్చినప్పుడు నేనుస్వయంగా వాళ్లను తీసుకెళ్లి ప్రాజెక్ట్ వచ్చే స్థలాన్ని చూపిం చాను. తర్వాత నేను వారి కార్పోరేట్ కార్యాలయానికి వెళ్లి ఎం దుకు ఏపీని ఎంచుకోవాలనే అంశంపై వారిని ఒప్పించాను. తర్వా త గూగుల్ నాయకత్వం వచ్చి ముఖ్యమంత్రి ఏపీలో కలిశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పులు చేయాలని వారు కోరారు. ప్రధానమంత్రి మోదీ. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడి అవసరమైన విధానపరమైన సవరణలు చేశాం.దీంతో గూగుల్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. భారతదేశం గ్లోబల్ డేటా సెంటర్ హబ్‌గా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.ఆ ప్రాజెక్ట్ ను మేం 13 నెలల్లోనే పూర్తిచే శాం. మేం చెప్పిన సమయం కంటే ఒక నెల మాత్రమే ఆలస్య మైంది. నెల ఆలస్యంపై ఇప్పటికీ మేం బాధపడుతుంటాం. ఆదిత్య మిట్టల్, నాకు మధ్య ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెల్లర్ మిట్టల్ ఏపీకి వచ్చింది. ఇందుకు కావాల్సిన అనుమతులపై ప్రధాని మోడీతో చర్చించి మార్గం సుగమం చేశాం. నవంబర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నాం. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టబడులు వచ్చాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది.

**ఏపీని2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం:** దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది.ఈ పెట్టుబడుల ద్వారా త్వరలోనే నెం.1 అవుతాం. మేం కేవలం ఎంవోయూల కుదుర్చుకోవడమే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్ కోసం కృషిచేస్తున్నాం.ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తీసుకెళ్తాం, విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్ట్ నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇదో అద్భుతమైన నగరం. పార్ట్ నర్‌షిప్ సమ్మిట్‌క్ హాజరై పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలించాలి. బెంగళూరు,గోవా నగరాల కలయిక విశాఖపట్నం. దేశంలోనే 9వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఉంది.

ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(తి.తీది) నేష నల్ ఛైర్ దీపక్ రాజ్ గుప్తా, కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా(మెల్ బోర్న్) డాక్టర్ సుశీల్ కుమార్, సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో సుబ్రమణ్యేశ్వర హోమం



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో శుక్రవారం నుండి సుబ్రమణ్యేశ్వరస్వామి హోమం మొదలైంది. ఆలయ అర్చకులు ఉదయం వేదోక్తంగా ఆలయంలో యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి,నివేదన ,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషనివేదన జరిపించారు. మూడురోజులు తరువాత 27వతేదీ సోమవారం దక్షిణామూర్తి హోమం జరగనుంది. సాయంత్రం వల్లీదేవసేనసమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసమంతా నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## తిరుమలలో నేడు పెద్దశేషవాహనం



**తిరుమల,అక్టోబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** నాగులచవితి పర్వదినం పురస్కరించుకుని శనివారం రాత్రి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంపై ఊరేగనున్నారు. కార్తీకమాసంలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీవారిని విశేష ఆభరణాలంకృతులనుచేసిన మాడవీధుల్లో ఊరేగించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహనం పై ఊరేగిస్తారు. మళ్ళీ నాగులచవితిరోజు పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధిని సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి :డిప్యూటీ స్పీకర్ రఘురామ



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 27నుండి రాష్ట్రంలో శ్రీనివాస కల్యాణాలు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో ప్రతిరోజు ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి జరిపించే తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లో స్వామివారి కల్యాణాలను టిటిడి ప్రణాళికలు రూపొందించింది. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు టిటిడి పలు ప్రాంతాల్లో స్వామివారి కల్యాణాలను వ్యయప్రయాసలకోర్చి తిరుమల తరహాలోనే జరిపించనుంది. ఈనెల 27వతేదీ నుండి నవంబర్ 5వతేదీ వరకు పదిరోజులపాటు అనేక ప్రాంతాల్లో శ్రీనివాసకళ్యాణాలు జరిపించేలా టిటిడి నిర్ణయించింది. టిటిడి శ్రీనివాసకళ్యాణం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వతేదీ మొదలవ్వనున్న ఈ ఉత్సవాలను నవంబర్ 5వరకు శ్రీకాకుళం జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అల్లూరిసీతారామరాజు జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అనకాపల్లిజిల్లాలో ఒక ప్రాంతంలో కల్యాణాలు జరగనున్నాయి. అనకాపల్లి జిల్లాలో మాత్రం సాయంత్రం 6గంటలకు కల్యాణాలు ప్రారంభమవుతాయి. మిగిలిన రెండు జిల్లాల్లో ఉదయం 11గంటలకు మొదలవుతాయి. శ్రీకాకుళం జిల్లాలో 27వతేదీ పార్వతీపురంమండల కేంద్రంలోని అగ్రహారం గ్రౌండ్ లో శ్రీనివాసకల్యాణం జరగనుంది. 30వతేదీ అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరుమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో , నవంబర్ 1వతేదీ చింతపల్లిమండలంలోని గొందిపాకాల(లంబసింగి)గ్రామంలోని నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఉదయం 11గంటలకు స్వామివారి కల్యాణాలు నిర్వహించనున్నారు. నవంబర్ 3వతేదీ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాల్టీ పరిధిలోని ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్ లో సాయంత్రం 6గంటలకు కల్యాణం మొదలవుతుంది.

## తిరుమలేశుని దర్శనంలో విఐపిల తాకిడి

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్ధించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో దేవాదాయశాఖ కార్యదర్శి హరినారాయణ,జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని,సిబిఐ డైరెక్టర్ మనోజ్ శశిధర్, హైకోర్టు జడ్జీలు జస్టిస్ సునీల్ చౌదరి, జస్టిస్ శ్యామ్ప్రసాద్, తెలంగాణ నేత బొంతు రామ్మోహన్, సావిత్రి ఠాకూర్, ఐఒసి ఛైర్మన్ ఆరవిందర్ సింగ్, నటి అశ్విని వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దర్శనాల పేరుతో మోసం - దళారీ అరెస్టు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పన పేరుతో భక్తులను మాయమాటలతో నమ్మించి మోసంచేస్తున్న దళారీని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. అతని వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు, సెల్ ఫోన్,బ్యాంకుపాసుపుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. టిటిడి విజిలెన్స్ కు భక్తులు చేసిన ఫిర్యాదులతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తిరుమల 2టౌన్ సిఐ రాముడు ఈ కేసును దర్యాప్తు చేశారు. తిరుపతి రాఘవేంద్రనగర్ కు చెందిన పి.వంశీకృష్ణ(32)గత కొంతకాలంగా యాత్రికులకు దర్శనాలు, వసతి పేరుతో మోసం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ట్రావెల్స్ పేరుతో నమ్మించేవాడని, తనకు తెలిసిన టిటిడి ఉద్యోగుల ద్వారా దర్శనాలు, వసతి ఏర్పాట్లుచేస్తానని, వారి వద్దనుండి డబ్బులు తీసుకునేవాడని తెలిపారు. ఇలా తమిళనాడు సేలంకు చెందిన కెకె శివకుమార్ నుండి 31,400 రూపాయలు, తెలంగాణరాష్ట్రానికి చెందిన మహేశ్ నుండి 72వేల రూపాయలు తిరుపతి మల్లంగుంట హరిప్రసాద్ పరిచయంతో చెన్నై యాత్రికుల నుండి ఆరువేల రూపాయలు నగదు మొత్తం 1,09,400 రూపాయలు యాత్రికుల నుండి రాబట్టుకున్నాడు. అయితే వారికి ఆ తరువాత ఎలాంటి దర్శనాలు చేయించలేదు. దీనిపై భక్తులు ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# శోకసంద్రంలో గోళ్లవారిపల్లె

- ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదు - కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపి వేమిరెడ్డి పరామర్శ

- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది - నా తరుపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా

- మృతుని కుటుంబానికి ఎంపి, ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**వింజమూరు (నెల్లూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాద ఘటనలో మండలంలోని గోళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్ (31) ఆయన సతీమణి అనూష (27) కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4)లు శుక్రవారం తెల్లవారు జామున కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలోని ఉల్లెందుకొండ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ఘటనలో బస్సు అగ్నికి ఆహుతై సంఘటనలో మృతి చెందిన విషయం విధితమే. దాంతో గోళ్ళవారిపల్లె గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గోళ్ళవారిపల్లె గ్రామంలోని గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలుకాగా కుమారుడు రమేష్ తన అక్క ధనమ్మ కుమార్తెను వివాహం చేసుకున్నారు. కాగా వారికి ఇద్దరు పిల్లలు వారితో కలిసి బెంగుళూరులో నివాసం ఉంటూ అక్కడే ఒక ప్రైవేటు కంపెనీలో



విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బెంగుళూరు నుండి తన సమీప బంధువు కుటుంబంతో కలిసి హైదరాబాద్ కు యాత్రకు వెళ్లారు. యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హుటా హుటీన శుక్రవారం ఉదయం గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కర్నూల్ లోని మృతదేహాలను గుర్తించేందుకు దగ్గరుండి రమేష్ అక్కను, తల్లిని కర్నూలుకు ప్రత్యేక వాహనంలో పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోనే గోళ్ళ మాలకొండయ్య ఇంటి వద్దనే ఉంటూ పరిస్థితి తెలుసుకుంటూ కర్నూలు జిల్లా పాలనాధికారికి, ఎస్పీకి చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. సాయంత్రం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి మాలకొండయ్యను ఓదార్చారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి కుటుంబ పరిస్థితులను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎల్సీ రమణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఇనగలూరు మోహన్ రెడ్డి, జూపల్లి రాజారావు ఉన్నారు.

## తుని ఘటన బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు రాజకీయాల్ని పక్కన పెట్టి మానవీయకోణంలో భాధితుల్ని ఆదుకోవడం సామాజిక భాధ్యత అని రాష్ట్ర మహిళా ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. కాకినాడ ప్రభ్వు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తుని ఘటన భాధితురాలు...ఆమె బంధువులతో శైలజ గురువారం వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. భాధిత విద్యార్థిని కోలుకునే వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. బాలిక చదువు విషయంలో మహిళా కమీషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం నుంచి వేగవంతమైన స్పందన రావడం హర్షణీయమని పేర్కొన్నారు.

## బైక్ ను బస్సు ఢీ కొట్టలేదు: ఎస్పీ విక్రాంత్

### బస్సువెళ్లే సరికే రోడ్డుపై బైక్ పడి ఉంది

### పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ స్టేట్ మెంట్

### కేసును నీరుగార్చే వ్యవహారమంటున్న ప్రజాసంఘాలు

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి అతివేగమే కారణమని.. ముందువెళ్తున్న పల్సర్ బైక్ ను డ్రైవర్ ఢీ కొట్టాడని ఉదయం నుంచి చర్చ జరుగుతుంది. అయితే ఆ విషయాన్ని జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ఒక్కసారిగా తిరగేశారు. అసలు బస్సు బైకును ఢీకొట్టనే లేదన్నారు. బస్సు వెళ్లే సమయానికి రోడ్డుపై బైక్ పడి ఉందన్నారు. బస్సు రోడ్డుపై పడి ఉన్న బైకును మాత్రమే ఎక్కిందని.. వెంటనే ఆపిన బస్సు డ్రైవర్ కిందికి దిగి చూసి బస్సు కింద బైక్ ఉన్నట్లు గుర్తించాడని సీన్ వివరించారు. ఇదంతా పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హోమ్ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో వివరించారు. ఎస్పీ వివరణపై పలువురు అభ్యంతరాలు చెబుతున్నారు. రోడ్డుపై బైక్ పడి ఉంటే పక్క నుంచి వెళ్ళాలి గాని బైక్ పైకి ఎందుకు ఎక్కించారు.. సరే బైక్ పైకి బస్సు ఎక్కిన వెంటనే బస్సును ఆపారని చెబుతున్నారు... ఆ కొద్ది సమయంలోనే బైక్ నుంచి మంటలు పూర్తిగా విస్తరించాయా.. అని ప్రశ్నిస్తున్నారు.

## పండగకు కూతురు ఇంటికివచ్చి తిరిగివెళుతూ అనంతలోకాలకు..

### బస్సుప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి



తల్లి ఫిలోమినన్ బేబి, కుమారుడు కిషోర్ కుమార్ (ఫైల్)

**పటాన్ చెరు అక్టోబరు 24, ప్రభాతవార్త:** దీపావళి పండగకు కూతురి ఇంటికి వచ్చి, పండగ అయిపోయిన తర్వాత తిరిగి ఊరు వెళుతుండగా బస్సు ప్రమాదంలో తల్లి, కుమారుడు ఇద్దరు అగ్నికి ఆహుతై, మృతి చెందారు. హైదరాబాద్ నుంచి బెంగ ఊరు వెళ్తున్న కావేరి ట్రావెల్ బస్సు ఆంధ్రప్రదేశ్ కర్నూలు వద్ద అగ్నిప్రమాదం సంభవించగా బస్సులో ప్రయాణిస్తున్న వారిలో బెంగళూరుకు చెందిన ఫిలోమినన్ బేబి (64), కిషోర్ కుమార్ (41) హెచ్ఎఎల్ స్వచ్ఛంద పదవీవి రమణ చేసారు.

## కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వై ఎస్. జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు సజీవదహనమవడం అత్యంత విషాదకరం. ఈ ఘోర ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మరణించినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి" అని జగన్ ట్వీట్ చేశారు. ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

# జనవరి నుంచి అమరావతిలో క్వాంటం సేవలు

### 2047కు గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా ఎపి - ఆస్ట్రేడ్ ఎగ్జిక్యూటివ్స్ రౌండ్ టేబుల్ లో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్ గా మార్చడమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజ లకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమన్నారు. మెల్బోర్న్ లో ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషన్ ఎగ్జిక్యూటివ్ లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆస్ట్రేడ్ అంతర్జాతీయ విద్య, వాణిజ్య సేవా నైపుణ్యం, డిజిటల్ డెలివరీ విభాగాధిపతి ఎలోడీ జర్నెట్ అధ్యక్షత వహించగా, లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా శరవేగంగా దూసుకుపోతోంది, గత 16నెలల్లోనే 117 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. సుదీర్ఘమైన పాలనానుభవం, సమర్థవంతమైన దార్శనిక నాయకుడి వల్లే ఇది సాధ్యమైంది. ఏరోస్పేస్ డిఫెన్స్, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డీప్ టెక్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, పోర్టులు, ఫార్మా, బయోటెక్నాలజీ, టూరిజం వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ లో విశేష పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి.బలమైన విధాన వ్యవస్థ, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, మూడు ఆర్థిక కారిడార్లు, భవిష్యత్ సిద్ధమైన శ్రామిక శక్తి, క్వాంటం కంప్యూటింగ్, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ వ్యాలీ వంటి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్నాయి. అధునాతన సాంకేతికత, ఏఐ ఆధారిత గవర్నెన్స్ వేగవంతమైన అభివృద్ధికి దన్నుగా నిలుస్తున్నాయి. అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0తో పాటు 24 థీమెటిక్ పాలసీలను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఏఐ వంటి అధునాతన సాంకేతిక రంగంతోపాటు డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. 1053 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 6 ఆపరేషనల్ పోర్టుల ద్వారా ఏటా 193 మిలియన్ మెట్రిక్ టన్నులు సరుకు రవాణా అవుతోంది.



ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ముఖ్యునితో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

# ఆ బస్సు ఎప్పుడూ నిబంధనల ఉల్లంఘనలే

### సీటింగ్ పర్మిట్ మాత్రమే, స్లీపర్ గా మార్పులు

### డిజైన్ మార్చినా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా?

### 16 ట్రాఫిక్ చలానాలు రూ.23,120

**కర్నూలు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** నిబంధనలే పాటించని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తో పాటు కావలసిన అన్ని అనుమతులు ఉన్నాయి. అదే మరి వేమూరి కావేరి ట్రావెల్స్ మాయాజాలం.. వారి మాయలో పడి అధికారులు అన్ని సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకొని ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఉన్న డిజైన్ లో ఒక్క చిన్న మార్పు జరిగిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు.. పూర్తిగా సీటింగ్ డిజైన్ ను స్లీపర్ డిజైన్ గా మార్చినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారు. కర్నూలు జిల్లా శివారులోని చిన్నటేకూరు సమీపంలో జాతీయ రహదారి44పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యమే కాక యాజమాన్య తప్పిదాలు కూడా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఒక బైకును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఆ బస్సు డిజైన్ లో నిబంధనలు ఉల్లంగించారు. 43 సీట్ల కెపాసిటీతో రిజిస్ట్రేషన్ అయిన బస్సును స్లీపర్ కం సీటింగ్ బస్సుగా నడిపించారు. ఇప్పటికి బస్సు సర్వీసు ఏడు సంవత్సరాలయింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో స్లీపర్ అరేంజ్మెంట్స్ చేయడానికి గుర్తించలేదా.. గుర్తించినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక స్థానిక ఆర్టిఏ అధికారుల తనిఖీలలో కూడా స్లీపర్ డిజైన్ అనుమతించారు. బస్సు రిజిస్ట్రేషన్ నంబరు డీడీ 01, ఎన్ 9490 కాగా, ఇది 2018 మే 2న డామన్-డయూ ప్రాంతంలో వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్టర్ అయినట్టు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. రవాణా శాఖ వివరాల ప్రకారం, ఈ బస్సుపై 2024 జనవరి 27 నుండి 2025 అక్టోబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 16 ట్రాఫిక్ చలాన్లు నమోదయ్యాయి. వీటిలో నో ఎంట్రీ జోన్లలోకి ప్రవేశించడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ఉన్నాయి. ఈ చలాన్లకు సంబంధించిన రూ.23,120 జరిమానా పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. అయితే, బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్, 2027 మార్చి 31 వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్, 2026 ఏప్రిల్ 20 వరకు ఇన్సూరెన్స్ చెల్లుబాటు అవుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మరణయాత్రగా మారిన బెంగళూరు ప్రయాణం

### పండగ కోసం వచ్చిన సంధ్యారాణి, కూతురు చందన సజీవదహనం

**పాపన్నపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ప్రజల హృదయాలను కలచివేసిన కర్నూలులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తల్లి-కూతుళ్ల దుర్మరణం చెందారు. దుబాయ్ లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన మంగ ఆనంద్ గౌడ్ భార్య సంధ్యారాణి (43), కుమార్తె మంగ చందన (24)లు శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే..సంధ్యారాణి పాపన్నపేట మండల కేంద్రానికి చెందినవారు. ఆమె భర్త ఆనంద్ గౌడ్ దుబాయ్ లో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి కుమా రుడు శ్రీవల్లభ్ గౌడ్, కుమార్తె చందన ఉన్నారు. చందన బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తుండగా, కుమా రుడు ప్రయాగ రాజ్ లో ఉన్నత విద్యను అభ్యసి స్తున్నాడు. దసరా పండుగను పురస్కరించు కొనికుటుంబ మంతా స్వగ్రామాలకు వచ్చి బంధువులను, తల్లి దండ్రులను కలుసుకున్నారు. పండుగ అనంతరం గురువారం సాయం త్రం సంధ్యారాణి, చంద న బెంగళూరు వెళ్లేందుకు చింతల్ నుండి ఒక ప్రయివేటు బస్సులో బయలు దేరారు. కూతురిని బెంగ ఊరులో దింపి, అక్కడి నుంచే దుబాయ్ కు వెళ్లేందుకు సంధ్యా రాణి ఏర్పాట్లు చేసుకున్నారు.

అయితేతెల్లవారు జామున కర్నూ లు సమీపంలో బస్సులో మం టలు చెలరేగడంతో ఇద్దరూ సజీవదహనం అయ్యారు.



తల్లీకూతుళ్ల సంధ్యారాణి, చందన (ఫైల్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాప్రయోజన ప్రకటన
fssai
Eat Right India
ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం
ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా - ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం
కొవ్వును తగ్గించుకోండి
మీ ఆహారంలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోండి. అధిక కొవ్వు పదార్థాల వాడకాన్ని తగ్గించండి. అలాగే మీ ఆహారంలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉన్నటువంటి వాల్ నట్స్ (అక్రోట్), అవిశె గింజలు వంటి వాటిని చేర్చుకోండి.
లీన్ ప్రోటీన్ ఉత్పత్తులను ఎంచుకోండి
రెడ్ మీట్, ప్రాసెస్డ్ మీట్ స్థానంలో అధిక ప్రోటీన్, తక్కువ కొవ్వు ఉండే స్కిన్ లెస్ కోడి మాంసం, చేపలు, పప్పుధాన్యాలు, సోయా పనీర్ మరియు తక్కువ కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు వంటి లీన్ ప్రోటీన్ ఉత్పత్తులను తినండి.
పీచు పదార్థాలను తీసుకోండి
ఆహారంలో పీచు పదార్థాలను ఎక్కువగా చేర్చుకొనుటకు పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి.
ఫుడ్ లేబుళ్లపై ఉన్న వివరాలు చదవాలి!
ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు కొంటున్నారా? అయితే వాటి లేబుళ్లపై ముద్రించిన కొవ్వు పదార్థాల వివరాల గురించి చదవండి. వీలైనంత వరకు తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పదార్థాలను ఉపయోగించండి.
ఊబకాయాన్ని ఆపండి/అధిక బరువును తగ్గించుకోండి
సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి
సంచాలకులు 08645 241 0295
జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755
జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు జస్టిస్ ఎన్.వి. రమణకు ఆహ్వానం : ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు

విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఆహ్వానించినట్లు ఆ పరిషత్తు.అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని అమరావతి శ్రీ సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయి. జనవరి 4 వ తారీఖున ఉదయం నిర్వహించే " తెలుగు వైభవ సభ కు". ముఖ్య అతిథి గా విచ్చేయమని భారత సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ ను డా.గజల్ శ్రీనివాస్, మా శర్మ లు కలసి వారిని ఆహ్వానించారు. సానుకూలం గా స్పందించారని, తెలుగు భాషా వికాసం కోసం ప్రజలందరూ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నదని జస్టిస్ ఎన్. వి. రమణ అభిప్రాయం పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

వార్త

కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా
ఒక్కోసారి పెద్ద పెద్ద సమస్యలను సృష్టిస్తుంది.
-ఫ్రాంక్లిన్

# రహదారిలో మరణ మృదంగం!


కర్నూలు శివార్లలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాన్న వార్తవింటేనే హృదయ విదారకమవుతుంది. జాతీయ రహదార్లలో అతివేగం ప్రమాదకరమన్న సంకేతాలు, హెచ్చరికలలో ఎన్ని బోర్డులు పెట్టినా వేగ నియంత్రణలో అటు డ్రైవర్లు కాని, వారిని అదుపు చేయడంలో ఆర్టీఏ అధికారులు కానీ ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో అన్యాయంగా ప్రాణాలు పోతున్నాయి. గమ్యానికి సజావుగా చేరుతామన్న నమ్మకంతోగురువారం రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సెక్కిన 41 మంది ప్రయాణికుల్లో 19 మంది ఈ ప్రమాదంలో బుగ్గిపాలయ్యారు. వారు నిద్రిస్తున్నస్లీపర్ లోనే మాడి మసయిపోయారు. బతికి బయటపడిన వారిలో 21 మంది ప్రయాణికులు ఈ అతివేగాన్ని గమనించి బస్సులో ఆందోళన చెందినవారే. కీడు శంకించిన వారే. ముందు నుంచి బయటపడాలనుకున్న ప్రయాణికుల దురదృష్టమేమిటో కానీ హైడ్రాలిక్ డోర్ఓపెన్ కాలేదు. వెనుకనున్న అద్దాలు బద్దలు కొట్టి బయటకు వచ్చిన వారే సజీవులైనారు. మిగతా వారంతా విగత జీవులే. కనీసం వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడాలేదు. వారి బంధువులతో పోల్చుకునే డిఎన్ఎ పరీక్షలు జరిగితే తప్ప ఎవరి వారెవరెవరో తెలుసుకోవడం కష్టం. సాధారణంగా రాత్రి ప్రయాణాలంటేనే భయంకర అనుభవాలు చూడాల్సి వస్తుంది. ప్రయాణంలో నిద్ర సమయం కలిసి వస్తుందనే ఆలోచనలతో టిక్కెట్ ధర ఎక్కువయినా రాత్రిపూట ప్రయాణమైనా చేయడానికిష్టపడ్డారు. కర్నూలు నుంచి డోన్‌కు వెళ్లేదారిలో కర్నూలు శివారు ఉల్లింద కొండ సమీపంలో చిన్నటేకూరు గ్రామంవద్ద తెల్లవారు జామున 3.30కి ఒక ప్రయివేటు ట్రావెల్‌బస్సు బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టగానే బైకును 300 మీటర్ల దూరం ఈ బస్సు ఈడ్చుకెళ్లడంతో ద్విచక్ర వాహనం పెట్రోలు బంక్‌లో మంటలు చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం జరిగినప్పుడు డ్రైవరు బస్సునుంచి దూకి పరారైపోయాడే తప్ప ప్రయాణికుల క్షేమం గురించి ఆలోచించినట్లు లేదు. ప్రత్యక్ష సాక్షులు చెప్పే కథనాలను బట్టి సహాయ డ్రైవరు బస్సు ఎమర్జెన్సీ డోర్ తెరవాలని చూసినా తలుపులు తెరుచుకోలేదు. బస్సులోకి పొగచూరి స్లీపర్‌లో పడుకున్న వారికి తప్పించుకునే అవకాశమే లేకపోయింది. కింది సీట్లలో ఉన్న 21 మంది మాత్రమే బస్సు అద్దాలు బద్దలు కొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా అటు అధికారులు కానీ బస్సు తాలూకు డ్రైవర్లు కానీ అసలు సమాచారాన్ని మించి ఏవేవో కథలు వినిపిస్తూనే ఉంటారు. కానీ ప్రయాణికుల్ని రక్షించే బాధ్యతను ఏ మేరకు చేపట్టారో చెప్పరు. చెప్పలేరు. ఈ ప్రమాదం విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు, మంత్రులు చెప్తున్న సమాచారానికి పొంతనలేదు. అతివేగాన్ని గమనించి ఆందోళనతో ఆక్రందించిన వారు తెగించి బయటపడ్డారు. నిజానికి బస్సు ఇన్సూరెన్స్ రోడ్‌టాక్స్, బేస్ రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై నిర్దిష్టంగా చెప్పగలిగినవారు లేరు. ప్రమాదం జరుగుతుందని ఊహించకపోయినా, ఒకవేళ ప్రమాదం జరిగితే ప్రయాణికులకు అందివ్వాల్సిన పరిహారానికి అర్హత లెక్కకట్టేందుకైనా బీమా సౌకర్యం ఉండాల్సిందే. వాహనానికి ఫిట్‌నెస్ ఎంత అవసరమో, ఇన్సూరెన్స్ తాజాగా ఉందోలేదో తనిఖీ చేయాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులదే. ఈ బస్సుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే డయ్యూడామన్ రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ మధ్య కాలంలో బస్సుకు ఎక్కడ కొన్నా ఎక్కువ సీట్లు బాడీ బిల్డింగ్ కోసం వేరేరాష్ట్రాలకు వెళ్తుంటారని, బస్సు మాత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్టీఏ అధికారులు నానా హంగామాచేస్తుంటారు. కానీ విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వహించిన అధికారులెవరో తేల్చివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఏ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలన్న చట్టపరమైన ఆదేశాలు ఏవీ అమల్లో ఉండవు. బస్సు మంటల్లో కాలిపోకముందే అదృష్టవశాత్తు వెనుక డోర్ బద్దలు కొట్టి కొందరు తమను రక్షించారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ముందుగానే డ్రైవరు హెచ్చరికగా ముందు తలుపు తీసివుంటే మరికొందరు బతికి ఉండేవారన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. గాఢనిద్రలో ఉన్నవారు ఎవరూ బతికి బయటపడలేదు. లోపల చిక్కుకున్న వారి ఆర్తనాదాలు విని బయటవారే వారిని రక్షించేందుకు పూనుకున్నారు. వారు అభినందనీయులు. బైకిస్టు శివశంకర్ మృతి చెందినవారిలో ఉన్నారు. ఫోరెన్సిక్ బృందం ఆధ్వర్యంలో మృతదేహాలు ఉన్న చోటనే పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఇలాంటి అనుభవం తలచుకుంటేనే మనసు కలిచివేస్తుంది. ప్రయివేట్ ట్రావెల్ బస్సులు నడిపే తీరులోనే ఎన్నో లోపాలున్నట్లు గతంలో నుంచే ఆరోపణలున్నాయి. అధికారులు తరచు తనిఖీలు చేస్తుంటే ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చు. అలాకాకుండా నిర్ణీత సమయంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టడం, బస్సుల ఇన్సూరెన్స్ తాజాగా అమలులో ఉండే విధంగా యాజమాన్యాన్ని హెచ్చరించే విధి నిర్వహణచేసే విధంగా అధికారులను ఆదేశించాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయమైడ్రైవర్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవడం వలన ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడే డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు పునరావృతం అవకుండా చూడొచ్చు.

సమర్థులైన వారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మా గాంధీ

# మాటల్లో ఆగ్రహం, చేతల్లో అనుగ్రహం!

**తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దం పట్టాయి. అప్పుడే కాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికారులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.**

దామెర్ల సాయిబాబ

'పరంబు పంజైనా బసులకాపరి తప్పు, ప్రజలు దుర్జనులైనా ప్రభువుని తప్పు, భార్య గయ్యాలి అయి నా ప్రాణనాథుని తప్పు, తనయుండు దుష్టుడైనా తండ్రితప్పు, కూతురు చెడిన మాత తప్పు, సైన్యంబు చెదరినా సైన్యనాధుని తప్పు... అంటూ ఎవరు తప్పుచేస్తే ఎవరు బాధ్యులో ఏనాడో ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి శతకంలో శేషప్ప కవి చెప్పారు. దేశంలో అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతాలు పెరిగిపోతున్నాయని అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవస్థ ఇలా దిగజారిపోవడానికి ఎవరు బాధ్యులో తెలియనివారు లేరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. తర తమ బేధాలు లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్లు మానవతా విలువలను మంట కలుపుతున్నారు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. పాలకులు అభివృద్ధి పేరుతోఎన్ని లక్షల కోట్లు అప్పులు తెస్తు న్నారో అదే స్థాయిలో అవినీతి కూడా విజృంభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒక్కటేమిటి ఎక్కడ అప్పు దొరుకుతుందో శోధించి అక్కడికి వెళ్లి రకరకాల విన్యాసాలుచేసి ఒప్పించి, మెప్పించి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులు తేవడమే గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికిప్పుడు ఈ సంప్రదా యం ఆరంభం కాకపోయినా గత రెండు, మూడు దశాబ్దాల నుంచి కొనసాగుతున్నా రానురాను పెరిగిపోతున్నది. మరోకపక్క అప్పులతోపాటు పన్నుల రూపంలో ఆదాయాన్ని పెం చుకుంటున్నారు. ఇంకొక పక్క దిగజారిపోతున్న మానవతా విలువలపట్ల నిజాయితీ అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. అంతో, ఇంతో నిజాయితీతో జీవనం సాగిస్తున్న అధికారులను అసమర్థులుగా పరిగణించే దురదృష్ట పరిస్థితులుదాపురించాయి. ఎలుకలను చూసి పిల్లి తప్పు కున్నట్లుగా అవినీతిపరుల ముందు నీతివంతులు తలవంచు కునే నికృష్టపు రోజులు వచ్చాయి. రాష్ట్రాల పరిధిలో ఎసిబి కానీ కేంద్రస్థాయి సిబిఐ కానీ రాజకీయ ఒత్తిడిల నుంచి బయటపడలేకపోతున్నాయి. రాజకీయ అవినీతి శృతి మించి పోతున్నది. అధికారుల్లో ఉన్న అవినీతి ఒక ఎత్తైతే, కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకులు దళారుల వల్లనే పరిస్థితి అదుపు తప్పిపోతున్నదేమో ననిపిస్తున్నది. వారి రాజకీయ అధికారం ధాటికి నిజాయితీ, సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అవినీతి మూలంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎన్ని లక్షలకోట్లు భారత్ కోల్పోయిందో అంచనాలకే అందదు. అవినీతిని అంతం చేయాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు రాజకీయ నాయకులే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్న సంఘటనలు గతంలో ఎన్నో బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్ మాజీ మంత్రిఒకరు ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో కోట్లాది రూపాయలు దిగమింగి తన ఆత్మమిత్రురాలు ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన వైనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రట్టు చేసింది. ఆ మధ్య కర్ణాటకలో బాధ్యత కలిగిన మంత్రే తనచావుకు కారణమని ఒక యువ గుత్తేదారు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో తప్పనిపరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సివచ్చింది. సబ్బుల తయారీకి అవసరమైన ముడిసరుకుల టెండర్ ఆమోదముద్ర పొందడానికి లంచం ముట్టచెప్పాల్సిందేనని గుత్తేదారుకు ఆ ప్రాంత శాసనసభ్యు డు తన కుమారుడికి అప్పగించడంతో ఏకంగా నలభై లక్షలరూపాయలు తీసుకుంటూ లోకాయుక్త పోలీసుల ఉచ్చులో చిక్కుకున్నాడు. ఇక

ఒక్క మాట

సాక్షాత్తు హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయలు నోట్లకట్టలు బయటపడ్డాయి. రాజ్యాంగంకల్పించిన రక్షణవల్ల ఆయనపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయలేని నిస్సహాయ పరిస్థితి. దీంతో ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చింది? ఎవరు ఎందుకోసం ఇచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబు దొరకదు. మొన్న ఒడిశాలో ఒక సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఒక ఐఎఎస్ అధికారి పది లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఆయన ఇంటో సోదా చేసి నలభైలక్షలకుపైగా నగదును అధికారులు కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుచేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయట పెట్టిన విషయాలు అందుకు అద్దంపట్టాయి. అప్పుడేకాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికా రులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం. ఏళ్లతరబడి కష్టపడి అక్రమార్జనను వెలికితీసి కేసులుపెట్టిన తర్వాత కూడా మూడోకంటికి తెలియకుండా కేవలం రాజకీయఒత్తిడిల మేరకు ఉపసంహరించిన సందర్భాలు గతంలో ఎన్నో ఉన్నాయి. ఫలితంగా అవినీతి అదుపు లేకుండాపోతున్నది. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానేఉంటాయి. మూడో నేత్రానికి దృశ్యగోచరమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టివదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టివనరులు, తాహతులు అంచనా వేసుకొని ఎవరికివారే ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ప్రత్యక్ష సాక్షులతో రుజువు చేయడం అసాధ్యం. ఇది పైస్థాయిలో అయితే మరింతకష్టం. ముడుపులు ఇచ్చినవారు ఇచ్చినట్లు కానీ, తీసుకున్నవారు తీసుకున్నట్లు కానీ ఏపరిస్థితుల్లోనూ చెప్పరు. ఎవరైనా ఆరోపణలుచేసినా ఇద్దరుకలిసి ఖండించడమేకాదు తమ పరువుకు భంగం కలిగించారంటూ న్యాయస్థానం మెట్లెక్కడానికి కూడా వెనుకాడరు. ఇక ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమాచారం మేరకు వలపన్ని పట్టుకున్న కేసుల్లో కూడా ఏళ్లతరబడి జాప్యం జరిగి కోర్టుల్లో మగ్గిపోతున్నాయి. ప్రజల అందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేసేది మరోరకం అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు. ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఇక్కడే. ఇప్పుడు తాజాగా తెలంగాణలో చెక్‌పోస్టులను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. చెక్‌పోస్టుల్లో భారీఎత్తున అవినీతి జరుగుతున్నదని, ప్రైవేట్ దళారులను పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. నిన్న, మొన్న జరిగిన ఎసిబి దాడుల్లో ఇది బయట పడింది. ఇప్పుడే కాదు అంతకుముందు కూడా ఎన్నోసార్లు ఈ చెక్‌పోస్టులపై ఆకస్మిక తనిఖీలు చేసిలక్షలాది రూపాయలుపట్టుకున్న ఉదంతాలు ఎన్నోఉన్నాయి. ఇన్ని దశాబ్దాలుగాఅక్కడ జరుగుతున్న అవినీతి స్పష్టంగా తెలిసినా దాన్ని నిరోధించలేకపోయారు. ఇప్పుడు తాజాగా ఆ రవాణా చెక్ పోస్టులను ఏకంగా ఎత్తివేస్తూ ప్రభుత్వం ఆదేశాలుఇచ్చింది. వాస్తవంగా ఇతర రాష్ట్రాలనుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాల నుంచి పన్నువసూలు తాత్కాలిక పర్మిట్లజారీ పేరుతోపాటు మోటారు వాహనాల చట్టం ఉల్లంఘలను అరికట్టేందుకు ఈ చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. కానీ జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసినా అనేక రాష్ట్రాలు చాలాకాలం క్రితమే వీటిని తొలగించినా తెలంగాణలో మాత్రం ఇవి మొన్నటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుల తొలగింపుపై ఈ యేడాది జులై ఆఖరివారంలోనే మంత్రివర్గం కూడా నిర్ణయం తీసుకున్నది. అయినా అవి తొలగిపోలేదు. మోకాలొడ్డిందెవరు? ఈజాప్యానికి కారణాలు ఏమిటో పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొన్న ఈవిషయంలో ఆగ్రహం వ్యక్తంచేయడంతో హుటాహుటిన అమలుకు శ్రీకారం చుట్టారు. జిఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టులు అవసరంలేదనే కారణం చూపిఎత్తివేసిన మాట నిజమే అయినా అక్కడ జరుగుతున్న అవినీతిని నియంత్రించలేకపోయారనేది వాస్తవం. అందరూ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం లేదు. కానీ అధికశాతం ఆ బాటవైపే నడుస్తున్నారు. ఏదిఏమైనా అవినీతి శృతిమించిపోతున్నది. ఉన్నత స్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి అరికట్ట కుండా దేశం నుండి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. ●

# మూడు పువ్వులు ఆరుకాయలుగా చీప్ లిక్కర్ వ్యాపారం


బుగ్గన మధుసూదనరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ వారు ఇబ్బడి ముబ్బడిగా చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు లాటరీ రూపేణ ఎన్నిక అయిన వారికి గ్రామ, గ్రామాన, ఆయా నగరాలలో అనుమతులు మంజూరు చేసిన విషయం మనందరికీ విదితమే. అయితే ఒకవైపు ఈ చీప్ లిక్కర్ షాపుల ద్వారా వాటి యజమానులకు లక్షల్లో ఆదాయం సమకురుతూ ఉంటే, మరోవైపు దీనికి బానిసలు అయిన నేటి యువత జీవితాలు మాత్రం అధోగతి, గుగ్గిపాలు అవుతున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఇక రోడ్డు మీద మనం ఏదేని పని మీద నడిచి వెళ్తుంటే ఏదైనా హీరో సినిమా రిలీజ్ అయితే ఏ విధంగా టికెట్ల కోసం క్యూలో నిలబడతారో ఆ విధంగా మందుబాబులు, మద్యం ప్రియులు చీప్ లిక్కర్ కోసం ప్రతిరోజు ఉదయం నుంచే షాపుల దగ్గర బారులు తీరి ఉండటాన్ని చూస్తే మన దేశం ఎటుపోతుందో, ఎలాంటి వినాశక పంథాలో పయనిస్తుందో ఒక్కసారి తలచుకుంటేనే ప్రతి మానవతావాది గుండె కూడా కాస్తంత బాధతో బరువెక్కిపోతుంది అనే మాట అక్షర సత్యం. ఎందుకంటే నేటి యువత ఈ చీప్ లిక్కర్‌కు ఎక్కువగా బానిసలై దాసోహమై అటు తమ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు, ఇటు ఆర్థికంగా కూడా చితికిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఎంతైనా ఆందోళనకరమైన విషయం. అదే విధంగా 'మందు వేయరా చిందులు తొక్కరా' అన్న తరహాలో ముఖ్యంగా సామాన్య, దిగువ తరగతి ప్రజానీకం ఈ చీప్ లిక్కర్ మత్తుకు ఎక్కువగా బలిఅవుతూ తమ కుటుంబ సభ్యులను సైతం ఆర్థికంగా దివాలాఎత్తి రోడ్డునపడే పరిస్థితిని కల్పిస్తుండటం అత్యంత శోచనీయమైన, హేయమైన విషయం. ఇక మన రాష్ట్రప్రభుత్వం వారు తమ ప్రభుత్వాన్ని నడపడానికి ఈ చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు ఎడాపేడా గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటంతో ఇక చీప్ లిక్కర్ రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఎక్కడ చూసిన ఏరులై పారుతుండటం, అందుకు మద్యం ప్రియులు సైతం తమ వంతుగా సహకరిస్తుండటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎదురులేకుండా పోయింది. తద్వారా వారి పరిస్థితి ఆడింది ఆట పాడిందిగా మారిపోయింది. ఇంకా చెప్పుకుంటూపోతే తెలిసో తెలియకో లేదా చెడు స్నేహాల మూలనో నేటి యువత ఒక్కసారి ఈ చీప్ లిక్కర్‌కు పొరపాటున బానిసలు అయ్యారో ఇక వారి జీవితాలు కుక్కలు చింపిన విస్తరే. ఇక వీరి అగమ్యగొచర పరిస్థితి ఎలా ఉంటుంది అంటే చీప్ లిక్కర్‌కు బానిసలు అయిన పుణ్యమా అని వీరికి అటు బయటి సమాజంలోని ప్రజలతో, ఇటు తమ కుటుంబసభ్యులతో నిత్యం చివాట్లు, అవహేళనలు తప్పవు కాక తప్పవు. ఇక వీరిరువురి దృష్టిలో వీరు ముందుకు బానిసైన చవట దద్దమ్మలుగా మిగిలిపోవాల్సిందే. అంతేకాదు వీరు చీప్ లిక్కర్‌ను పీకలదాకా సేవించి ఇటు తమ ఇంటికుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగడం, అటు తమ ప్రాంతవాసులతో కూడా చీటికిమాటికీ అరుపులు, కేకలతో గోడవలకుదిగుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేయడం ఈ మందు బాబులకు నిత్యకృత్యమైన వ్యవహారంగా జరుగుతూ ఉంటుంది. ఏదిఏమైనా ఈ చీప్ లిక్కర్‌వ్యసనం మూలాన ఇటు మందు బాబులు చాలాతీవ్ర స్థాయిలో ఆర్థికంగా నష్టపోవడం, అటు ఈ సమాజంలోతమ కుటుంబ సభ్యుల పరువు ప్రతిష్టలను బజారుకు ఈడ్చడం, ఒక సహజ ప్రక్రియ. నేటి యువత తల్లిదండ్రులు ఎల్లవేళలా నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఈ చీప్ లిక్కర్ వ్యసనానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత వారి భుజస్కందాలపై ఉంది. ●

# రోడ్డు భద్రత దేశ అభివృద్ధికి పెను సవాలు

డి జె మోహన రావు

ఒక దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సువిశాలమైన మనదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల గుండా జరుగుతుంది. మన దేశంలో అన్ని రహదారులు కలిపి సుమారు 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా గుర్తింపు పొందింది. మొత్తం సరుకు రవాణాలో 71శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం, 2023సంవత్సరంలో దేశంలో4,64,029 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో జరిగిన 4,61,312 ప్రమాదాలతో పోలిస్తే ఈ సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదాలలో 1,73,826 మంది ప్రాణాలు కోల్పోగా, 4,47,969 మంది గాయాల పాలయ్యారు. మరణాల సంఖ్య కూడా 2022 (1,71,100) తో పోలిస్తే 1.6 శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు జాతీయ రహదారుల్లో 34.6 శాతం(60,127) నమోదయ్యాయి. ఆ తర్వాత రాష్ట్రరహదారుల్లో 23.4 శాతం(40,611 మరణాలు) సంభవించాయి. ఎక్స్‌ప్రెస్‌వేలపై మొత్తం 3,630 రోడ్డు ప్రమాదాలు నమోదవ్వగా 2,762 మంది గాయపడ్డారు. 2,372 మంది మరణించారు. మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో ద్విచక్ర వాహనాల వల్ల అత్యధికంగా 79,533 (45.8 శాతం )మరణాలు సంభవించాయి. ఆ తర్వాత పాదచారుల మరణాలు 27,586 (15.9శాతం), ఇతర వాహనాల వలన 24,776 (14.3శాతం) మరణాలు నమోదయ్యాయి. అత్యధిక ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9గంటల మధ్య నమోదవుతున్నాయి. ఇది మొత్తం ప్రమాదాలలో 20.7శాతంగా ఉంది. 2023లో జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్‌లో 11.7 శాతం(7,041), ఆ తర్వాత తమిళనాడులో 10.4 శాతం(6,258), మహారాష్ట్రలో 8.5 శాతం (5,104), కర్ణాటకలో 7శాతం (4,230), మధ్యప్రదేశ్‌లో 7 శాతం (4,184 మరణాలు) నమోదయ్యాయి. సాధారణంగా, రోడ్డు ప్రమాదాల వల్ల మరణించే వారి కంటే గాయపడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ అండమాన్ నికోబార్ దీవులు, జార్ఖండ్, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రం గాయపడిన వారి కంటే రోడ్డు ప్రమాదాలవల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తాయి. దేశంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలకు కారణాలలో అతి వేగం మొదటిది. ఇది మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో 58.6 శాతం(1,01,841) ప్రాణాలను బలిగొంది. ప్రమా



దకరమైన లేదా అజాగ్రత్తతో కూడిన డ్రైవింగ్ లేదా ఓవర్ టేకింగ్ కారణంగా 23.6 శాతం(41,035) మరణాలు సంభవించాయి. ఇవి కాకుండా, మద్యం లేదా మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వాడకం, సిగ్నల్ జంపింగ్ వంటివి కూడా ప్రాణాంతక కారణాలుగా ఉన్నాయి. మరోవైపు, వ్యక్తిగత నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాలకు ప్రధాన కారణాలలో హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోక పోవడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటివి ఉన్నాయి. మౌలిక సదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు ప్రధాన కారణాలు. నాణ్యత లేని రహదారి నిర్మాణం లేదా గుంతలు, గతుకులతోకూడిన రోడ్లు వీటిలో ముఖ్యమైనవి. ఇవి కాకుండా పాదచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరి మితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం వంటివి ఇతర లోపాలు. అలాగే, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయ స్సు మళ్లిన డ్రైవర్లు, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడం, స్పీడ్‌బ్రేకర్లపై తెలుపుచారలు గుర్తించకపోవ డం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవ డం వంటి నిర్వహణ లోపాలు కూడా ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణనష్టాన్ని మాత్రమేకాక, దేశ ఆర్థికవ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. కుటుంబ యజమాని మృత్యువాత పడితే, ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటాయి. నైపుణ్యంగలవారు చనిపోతే, వారి సేవలు లభించక దేశ స్థూల జాతీయోత్పత్తిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్నవాహనాలు ప్రమాదానికి గురైతే, యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు ధ్వంసమై ఉపయోగం కోల్పోతాయి. బీమా సంస్థలకు కూడా భారీగా నష్టం వాటిల్లుతుంది. ప్రమాదాలను నియంత్రించడానికి వ్యక్తులు, అధికారులు, ప్రభుత్వాలు సమన్వయంతో కృషిచేయాలి. వ్యక్తిగతంగా, వాహనదారులు అతివేగంగా వాహనాలునడపరాదు. బ్లూటూత్ మొబైల్ ఫోన్‌వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టుధరించాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడపకుండా, తగిన విశ్రాంతి తీసుకోవాలి. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పరంగా చూస్తే రహదారుల వెంబడి మరిన్ని స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలి. మౌలిక సదుపాయాలలోభాగంగా స్పీడ్‌బ్రేకర్స్ మీద రేడియం రంగు (తెలుపు చారలు)వేయాలి. అలాగే మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్నప్రదేశాల్లో సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి. అంతేకాకుండా మైనర్లకువాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా, ఆ బండి యాజమానులపైనా జరిమానా, లైసెన్సురద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేయాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరిమానాతో పాటుగా, 5 సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. ఈ చర్యలు కేవలంఅధికారులు, ప్రభుత్వాలు మాత్రమేచేపట్టలేవు. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత. ●

# ప్రజావాక్కు



## ప్రమాదకర వ్యసనం మద్యం

**మద్యపానం** అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు కుటుంబాలను, సమాజాన్ని నాశనంచేసే ప్రమాదకర వ్యసనం. మద్యం వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని పలురాష్ట్రాలు నిషేధాన్నిఅమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆచరణలో సవాళ్లు ఎక్కువగా ఎదురవుతున్నాయి. మద్యం ఆరోగ్యాన్నీ, ఆర్థిక స్థితినీ, మానవ సంబంధాలనూ దెబ్బతీస్తుంది. మద్యానికి బానిసైన వ్యక్తి కుటుంబంలో గృహహింస, ఆర్థిక సంక్షోభం, పిల్లల విద్యా హాని వంటి సమస్యలకు కారణమవుతాడు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం, భారతదేశంలో 25శాతం మహిళలు భర్తల మద్యపాన హింసకు గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ఆల్కహాల్ 200కుపైగా వ్యాధులకు కారణమవుతోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కీర్తి కండూతి

**మణిపూర్‌లో** హింసచెలరేగి ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. రెండుతెగల మధ్యజరిగిన గొడవల్లో ఆస్తులు దగ్ధమయ్యాయి. ఎన్నో అమాయక ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోయాయి. గిరిజన మహిళలు అవమానపాలయ్యారు. కొన్ని నెలలపాటు ఇలాంటి దారుణ ఘటనలు ఆ రాష్ట్రంలో యధేచ్ఛగా జరిగాయి. అయినా మోడీమణిపూర్ వైపు కన్నెత్తి చూడలేదు. అక్కడ జరుగుతున్న హింసను ఖండించలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించటం, ఓదార్పు వంటివి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సహాయం అందించలేదు. అసలు మణిపూర్ అనే ఒక రాష్ట్రం దేశంలో లేనట్లు అక్కడంతా ప్రశాంత వాతావరణం ఉన్నట్టు ప్రవర్తించారు. మణిపూర్ ప్రజలు సర్వం కోల్పోయి వారు అనాథలుగా మారాక మణిపూర్ గుర్తొచ్చింది.

- మిథునం, హైదరాబాద్

## వైద్యసౌకర్యాలు కల్పించాలి

**మనరాష్ట్రంలో** ఇటీవలజరిగిన ప్రసూతిమరణంపై మంత్రి వర్గం స్పందన, అధికారులను అప్రమతం చేసి ,ప్రసవ మరణాలు నివారణకు సత్వర వైద్యం అందించేందుకు కావాల్సిన కృషినిపెంచాలని ఆదేశించారు. ప్రసవం వరకు గర్భిణీ స్త్రీలకు నెలవారీ పరీక్షలు, మందులు ,పౌష్టికాహారంతప్పనిసరి. ఆక్రమంలో వారి ఆరోగ్యం బాగుంటుంది.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## గోతులమయంగా రహదారులు

**అధ్వానంగా** మారిన రహదారి హనుమకొండ జిల్లా గోపాల్పూర్ చౌరస్తా నుండి గోపాల్పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ వరకు ఉన్న కిలోమీటన్నర ఉన్న రహదారి అధ్వానంగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గోపాల్పూర్ ప్రాంతం దినదినంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది గోపాల్పూర్ నుంచి జవహర్ కాలనీకి భీమారం కి కోమటిపల్లికి నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయి వివిధ పనుల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యాపారులు జవహర్ కాలని గోపాల్పూర్ భీమారము ప్రాంతంలోని వివిధ కాలనీ లలో ఉంటారు వివిధ పనుల నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు బస్టాండ్ కరీంనగర్ భూపాల్ పల్లి జనగాం వెళ్లే ఈ రహదారి గోతుల మయంగా మారింది.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఇంకెన్నాళ్లు ఈ ప్రచారం

**శారీరక** దృఢత్వం, ధైర్యం, శౌర్య ప్రతాపాలు, త్యాగగుణం గల వారు సైనికులు. వారు దేశానికి రక్షణగా నిలుస్తారు. దేశానికి సేవచేస్తారు. రాజులు, మహారాజులు చక్రవర్తులు పాలించే కాలంలోను సైనికులు ఇరుగు పొరుగు రాజ్యాలతో యుద్ధాలు చేయవలసి వస్తే ప్రాణాలు లెక్క చేయక శత్రు సైన్యాలతో పోరాడేవారు. తమ శౌర్య ప్రతాపాలతో రాజ్యాన్ని కాపాడేవారు. ఈ ప్రయత్నంలో కొందరు వీర మరణం చెందేవారు. నాటి రాజులు, మహారాజులు చక్రవర్తులు కాలంలోనైనా ప్రధాన మంత్రులు, మంత్రులు పాలనచేస్తున్న ఈ రోజుల్లోనైనా సైనికులు చేసే పనిఅదే. ఆపరేషన్ సింధూర్‌లో కూడా భారతదేశానికి చెందిన త్రివిధదళాలు ఏమీఆశించకుండా తమడ్యూటీ తాము చేశాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తెలంగాణ రైజింగ్

**రైజింగ్** తెలంగాణలో ఏమి ఉండాలి అని సర్వే చేస్తున్నారు. మంచిదే చేయాల్సిందే. దానికి అనుగుణంగా పాలసీ రూపకల్పన జరుగవలసిందే. ఇందులో ఏమీ సమస్య లేదు. అయితే రైజింగ్ అంటే ఏమిటి వెలిగిపోతోంది అనే కదా అర్థం. వ్యవసాయ ఆధారితం అయిన రంగంలో వెలిగి పోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా తయారు కావడానికి కావాల్సిన విధాన నిర్ణయాలుజరగాలి. వ్యవసాయ ఆర్థికనమూనా అమలు కావాలి. ప్రాథమిక రంగం బలంగా ఉంటేనే ఆ రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-భారత అవినాష్, జనాగం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త







దుబాయ్‌లో మూడో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖామంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## రోడ్ల నిర్మాణానికి సహకరించండి

**.. నందివెలుగు రోడ్డులో కల్వర్టు నిర్మాణం అత్యవసరం**

**.. రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ కు విన్నవించిన ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 24:** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ కృష్ణబాబును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. శుక్రవారం మంగళగిరి సెక్రటేరియట్లో రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ కృష్ణబాబుకు ఎమ్మెల్యే నసీర్ వినతిపత్రం అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కల్వర్టులు, రోడ్ల నిర్మాణాలపై నివేదిక సిద్ధం చేశామని వివరించారు. వీటికి తగిన అనుమతులు ఇచ్చి సహకరించాలని కోరారు. నందివెలుగు వెళ్లే రోడ్డులోని జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని విన్నవించారు. భారీ వర్షాల సమయంలో ఈ కల్వర్టు వద్ద ముంపు కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మణిపురం బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే నసీర్ వినతి మేరకు రోడ్లు, భవనాల శాఖ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.



శుక్రవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్కె ఖాజావలీ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## జగన్‌వి 420 మాటలు

**బాలకృష్ణపై దురుద్దేశ్యంతోనే జగన్ వ్యాఖ్యలు : చీఫ్‌విప్ జీ.వీ**

వినుకొండ,అక్టోబర్24,ప్రభాతవార్త: పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్ జగన్ చెబుతున్న 420 కబుర్లు మానుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు హితవు పలికారు. శుక్రవారం చీఫ్‌విప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జీ.వీ తీవ్రంగా ఖండించారు. జగన్ నిజస్వరూపాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించి 11 సీట్లకు పరిమితం చేసినా తీరు మాత్రం మార్చుకోలేదన్నారు. వైకాపా పాలనలో పవిత్రమైన అసెంబ్లీని కౌరవసభగా మార్చిన చరిత్ర జగన్‌ది అని విమర్శించారు. నాడు వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలందరూ మర్చిపోలేదన్నారు. నేడు కూటమి పాలనలో ప్రజలందరూ మెచ్చుకునేలా అసెంబ్లీని ఎంతో గౌరవంగా నడిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీని దేవాలయంగా భావించే వ్యక్తి నందమూరి బాలకృష్ణపై జగన్ అసత్య ప్రచారం చేయడానికి సిగ్గుందా అని ప్రశ్నించారు. సభలో అందరితో హుందాగా వ్యవహరించే బాలకృష్ణపై దురుద్దేశ్యంతోనే జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బాలకృష్ణకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే గూగుల్ డేటా సెంటర్ నిరా ్మణానికి 2019లోనే అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడానికి తానే కారణమని జగన్ చెప్పుకోవడానికి సిగ్గుందా అని అడిగారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో జగన్ ఒక్కసారైనా ప్రజల సమస్యలను పట్టించున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా పాలన కొనసాగుతుంటే జీర్ణించుకోలేక ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ చెప్పే మాటలను కనీసం ఆయన కుటుంబసభ్యులైనా నమ్ముతారా అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.



**ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై జీ.వీ దిగ్భ్రాంతి**

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు వద్ద అగ్ని ప్రమాదానికి గురైన ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ చైర్‌ను సందర్శించిన కమిటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు24, ప్రభాతవార్త: వర్సిటీలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ (అధ్యయన కేంద్రం) కు న్యూఢిల్లీకి చెందిన ఎక్స్‌పర్ట్ కమిటీ శుక్రవారం సందర్శించింది. డైక్ సెంటర్ నుంచి అంబేద్కర్ చైర్ కార్యకలాపాలను ఎవల్యూషన్ చేసేందుకు డాక్టర్ బి.కె.పాండే ఏకసభ్య కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఏలూరి అశోక్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఇంటరాక్షన్, ఎవల్యూషన్ కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ గడిచిన 5ఏళ్ళలో చేపట్టిన ప్రగతిని అశోక్‌కుమార్ వివరించారు. అంబేద్కర్ చైర్ పరిశోధకులు, అధ్యాపకులు ప్రచురించిన పబ్లికేషన్స్, థీసీస్‌లు, పీహెచ్‌డి అవార్డులు, సామాజిక కార్యక్రమాలు, సాధించిన అవార్డులు, ఎంఓయులను వివరించారు. డాక్టర్ పాండే ఒక్కొక్క పరిశోధకునితో ప్రత్యేకంగా మాట్లాడారు. అంబేద్కర్ చైర్‌లో చేస్తున్న పరిశోధనలు సమాజానికి దోహపదడాలని సూచించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన అంబేద్కర్ చైర్ అభివృద్ధికి అంబేద్కర్ ఫౌండేషన్ మరింత సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులు డాక్టర్ బి.కె.పాండే మాట్లాడుతూ అంబబేద్కర్ చైర్ చేస్తున్న పరిశోధనలు, కార్యక్రమాలు ఎంతో ఉన్నతంగా ఉన్నాయన్నారు. ఫౌండేషన్ నిబంధనలు పాటిస్తూ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. చైర్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్, ఎన్.అబ్రహం, ఎస్తేరు, పరిశోధకులు పాల్గొన్నారు.



## ఏఎన్‌యులో ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య ఘర్షణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు24, ప్రభాతవార్త: ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. గురువారం రాత్రి 11.30సమయంలో ఇదే కళాశాలకు చెందిన డే స్కాలర్ ఇంజనీరింగ్ బాలుర వసతిగృహానికి వచ్చి హాస్టల్ విద్యార్థిపై దాడికి దిగారు. కళాశాలలో జరిగిన వాగ్వాదం ఈ దాడికి కారణంగా తెలిసింది. ఇదే సమయంలో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం చెలరేగడంతో వార్డెన్‌లు, సెక్యూరిటీ సిబ్బంది డే స్కాలర్ విద్యార్థిని అదుపుచేసి నైట్ పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులకు పిర్యాదుచేశారు. వారిని కూడా అతను ఎదిరించినట్లు తెలిసింది. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘనటపై వర్సిటీ నలుగురు సభ్యులతో కమిటీ నియమించింది. ఈ కమిటీ శనివారం నివేదిక అందించనుంది. బాలుర వసతిగృహాలకు ఎటువంటి సెక్యూరిటీ గేటు లేకపోవడం, ఛీఫ్ వార్డెన్, ఇతర వార్డెన్‌లు ఉన్నా పేరుకే వారు విధులు నిర్వహించడంతో ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విద్యార్థులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో హాస్టల్‌లోకి ఎవరువస్తున్నారో తెలియని పరిస్థితి, ఏడాదిగడిచిన కొందరికి గుర్తింపు కార్డులు లేవని ఛీఫ్ వార్డెన్ కూడా వీటిపై దృష్టి సారించకపోవడంతో బయటి వ్యక్తులు హాస్టల్‌కు వచ్చి విద్యార్థులపై దాడికి దిగడం జరుగుతుందని కొందరు విద్యార్థులు వాపోతున్నారు. గతంలో కూడా పలు సంఘటనలు జరిగిన విషయం తెలిసిందే. పటిష్ట చర్యలు తీసుకుని ఇటువంటి సంఘటనలు జరుగకుండ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఏఎన్‌యులో భారీ-చోరీ

**- సుమారు రూ.5లక్షలు విలువ చేసే కేబుల్ వైర్‌ల అపహరణ**

**- పోలీసులకు పిర్యాదు : క్లూస్ టీం పరిశీలన**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు24, ప్రభాతవార్త: ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం వర్క్‌షాప్ బిల్డింగ్‌లో గురువారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. వర్క్‌షాపు బిల్డింగ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఖరీదుగల కాపర్‌వైర్ చోరీ చేశారు. అలాగే ఎలక్ట్రికల్ విభాగంలో కేబుల్స్ కూడా కట్ చేశారు. ఇందులో కొంత భాగం భవనం పక్క పొదల్లో పడేశారు. వర్క్‌షాపులో విద్యార్థులకు నిత్యం ప్రాక్టికల్ జరుగుతుంటాయి. గురువారం రాత్రి ఈ సంఘటన జరిగి ఉంటుందని గమనించిన సిబ్బంది ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన సూచనలతో రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంలు విభాగాన్ని పరిశీలించి పెదకాకాని పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు క్లూస్ టీంతో వచ్చిన విచారణ చేపట్టారు.

## ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌లపై దృష్టి సారించండి

**క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్ లతో మంత్రి నారా లోకేష్ భేటీ**

**భారత్ లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వెల్లడి**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 24:** ఏపీలో ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులను గుర్తించడానికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యాన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)ను నిర్వహిస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో క్రికెట్ విక్టోరియా ఎగ్జిక్యూటివ్ లతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఏపీ క్రీడాకారులను







ఐపీఎల్ స్థాయికి తీసుకెళ్లడమే ఏపీఎల్ ముఖ్యోద్దేశం. ఐపిఎల్ 2025 మెగా వేలంలో ఆంధ్రప్రదేశ్ నుండి షేక్ రషీద్, త్రిపూర్ణ విజయ్, నితీష్ రెడ్డి, సత్యనారాయణ రాజు, పైలా అవినాష్ ఎంపికయ్యారు. వీరితో పాటు గతంలో ఐపిఎల్‌లో ఆడిన ఇతర ఆటగాళ్లను కూడా వివిధ ఐపిఎల్ జట్లు తమ జట్టులో చేర్చుకున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచేందుకు ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్ లు నిర్వహించే అంశాన్ని పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. క్రికెట్ సౌకర్యాలు, ఈవెంట్ల నిర్వహణలో పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించాలి. మహిళా క్రికెట్ క్రీడాకారులకు అవకాశాలను విస్తరించే కార్యక్రమాలపై దృష్టిసారించాలని కోరారు. లైవ్ స్ట్రీమింగ్, సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అభిమానుల అనుభవాన్ని మెరుగుపర్చేందుకు చొరవచూపాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## సిఆర్డీఏ గ్రీవెన్స్‌డే లో 16అర్జీలు

తుళ్ళూరు,అక్టోబర్ 24,ప్రభాతవార్త : రాజధాని అమరావతి పరిధిలో రైతులు,రైతు కూలీలు ఎదురొ ్కంటున్న సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం తుళ్ళూరులోని సిఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు.కార్యక్రమంలో పలువురు రాజధాని ప్రాంత రైతులు,రైతు కూలీలు పాల్గొని తమ సమస్యలను,అర్జీలను సిఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెసల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ కి అందజేశారు.అర్జీలను సాధ ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నోడల్ అధికారి జయశ్రీ హామీ ఇచ్చారు.సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డే కు హాజరై,అర్జీదారులు తెలిపిన పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిషా ్కరం చూపారు.ప్రతి శుక్రవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు తుళ్ళూరులోని సిఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే కొనసాగుతుందని,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.శుక్రవారం జరిగిన గ్రీవెన్స్‌డే లో మొత్తం 16అర్జీలు రాగా,వాటిలో 15భూసంబంధిత వ్యవహారాలు,1 సామాజిక సంక్షేమ విభాగ (ఇంజనీరింగ్)ఫిర్యాదు ఉన్నట్లు అధికారులు తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, జి.భీమారావు,జి.రవీందర్,ఎం.శేషిరెడ్డి,సామాజిక సంక్షేమ విభాగ డిసిడిఓ బొర్రా శ్రీనివాసరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్‌లు అందచేత

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 24,ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హోంగార్డులకు హెల్మెట్‌లను ఆప్ సబ్‌కీ ఆవాజ్ స్వచ్ఛంధ సంస్థ అందచేసిన హెల్మెట్‌లను సిపి రాజశేఖరబాబు హోంగార్డులకు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీస్ శాఖ అధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఓపెన్ హౌస్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ



సందర ్భంగా ఆప్ సబ్ కీ ఆవజ్ స్వచ్ఛంధ సంస్థ వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆప్ సబ్ కీ ఆవజ్ స్వచ్ఛంధ సంస్థ వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు 120 హెల్మెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం హోంగార్డులకు హెల్మెట్‌లు అందచేసిన స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులనున అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని వారిలో ఎక్కువగా హెల్మెట్ లేకపోవడం వలనే మరణాలు సంభవిస్తున్నాయని వాహనదారులకు హెల్మెట్ ఉపయోగాలపై పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛంధ సంస్థ వారు కూడా హోంగార్డులకు హెల్మెట్‌లను అందచేయడం చాలా సంతోషమన్నారు. ఆయనతో పాటు అడ్మిన్ డిసిపి కెజివి సరిత,హోంగార్డ్స్ కమాండెంట్ టి.ఆనందబాబు,ఏఆర్ ఏడిసిపి కె.కోటేశ్వరరావు,హోంగార్డ్సు డిఎస్‌పి ఎస్‌వి రమణ,హోంగార్డ్స్ ఆర్ఐ సుధాకరరెడ్డి,ఆప్ సబ్ కీ ఆవజ్ స్వచ్ఛంధ సంస్థ ప్రెసిడెంట్ వి.శివకుమార్,సెక్రటరీ బి.కిరణ్‌కుమార్,కె.ఈశ్వరరావు,డాక్టర్ రాధామాధవి,హోంగార్డులు పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా ఔట్‌ఫాల్ డ్రైన్‌లలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 24,ప్రభాతవార్త: వర్షాకాలం దృష్ట్యా ఔట్‌ఫాల్ డ్రైన్‌లలో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా డీ సిల్టింగ్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచ ంద్ర అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలాదేవి వీధి,ఘంటశాల మ్యూజికల్ కళాశాల రోడ్డు,కొత్త వంతెన,బిఆర్టీఎస్ రోడ్డు,ఎర్రకట్ట,కెఎల్‌రావు రోడ్డు,కలరా హాస్పటల్,కెఓటి రోడ్,ఆర్టీసి వర్క్‌షాపు రోడ్ ప్రాంతాలను పర్యటించి పారిశుధ్య నిర్వహణ,ఔట్‌ఫాల్ డ్రైన్లో జరుగుతున్న డీ సిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కెఎల్ రావు ఔట్‌ఫాల్ డ్రైన్ వద్ద ఎక్సలేటర్‌తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రకట్ట రోడ్డులో గుంతలు ఎక్కువగా ఉండటం గమనించి ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని,నగరంలో గుంతలు ఎక్కడా లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏదైనా ఉంటే వెంటనే వాటిపై పాత వర్క్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలరా హాస్పటల్ వద్ద ఉన్న కల్వర్ట్‌కు గ్రేటింగ్లు వేయాలని,వ్యర్థాలను తొలగించేందుకు వీలుగా ఉంటేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసి వర్క్‌షాపు రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడకు వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆహారంలో నాణ్యత,సమయపాలన,పారిశుద్ధ నిర్వహణ,త్రాగునీటి సరఫరా వంటి విషయాలపై ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని,అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.



## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కోసం ఫ్రైడే డ్రై డే

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 24,ప్రభాతవార్త: దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కోసం ఫ్రైడే డ్రైడే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కుమ్మరిపాలెం సెంటర్ ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న వారి ఇళ్ళల్లో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయోలజిస్ట్ కామేశ్వరరావు,మలేరియా సిబ్బంది,ఏఎన్‌యంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## వీధి విక్రయదారులు గుర్తింపు కార్డు,వెండింగ్ సర్టిఫికెట్ పొంది యుండాలి

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 24,ప్రభాతవార్త: వీధి విక్రయదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ పట్టణంలో వివిధ రకాల వీధి వ్యాపారాలు చేస్తున్న వీధి విక్రయదారులందరూ గుర్తింపు కార్డు,వెండింగ్ సర్టిఫికెట్‌లను పొందాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ ఛాంబర్ నందు ఉదయం 10.30 గంటలకు పట్టణ వీధి విక్రయదారుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు వీధి విక్రయదారులకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించి తీర్మానాలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి విక్రదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ పట్టణంలో వివిధ రకాల వీధి వ్యాపారాలు చేస్తున్న విక్రయదారులందరూ విజయవాడ పట్టణం గుర్తింపు కార్డు,వెండింగ్ సర్టిఫికెట్ పొందటానికి గాను పట్టణం లోని మెప్మా రిపోర్స్ పర్సన్స్ ద్వారా సర్వే చేస్తున్నారన్నారు. ఈ సర్వేలో నమోదు కాబడిన వీధి విక్రయదారులందరూ విక్రయదారులందరూ గుర్తింపు కార్డు,వెండింగ్ సర్టిఫికెట్ పొందటానికి రుసుంగా రూ.200లు చెల్లించాలన్నారు. అదే విధంగా పట్టణం మొత్తం గ్రీన్,అంబర్,రెడ్‌జోన్‌లుగా మార్కింగ్ చేసిన జోన్లనున జోనల్ కమీషనర్‌ల యొక్క సమక్షంలో వివిధ స్టేక్ హోల్డర్‌లతో సమావేశం నిర్వహించి జోన్‌ల తుది జాబితా తయారు చేయాలని తీర్మానించామన్నారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I, VEDA VAHINI PALAPARTI,** D/O. Palaparti Syamalananda Prasad, Hindu, Age 44, years, Residing at D.NO. 76-8/1-27/2, Lalitha Nagar, Vijayawada-520012, NTR District, do solemnly affirm and declare as under: I state and declare that my name is recorded as Veda Vahini Palaparthi (The Letter "H" is extra mentioned in my surname Palaparthi) in my Aadhar Card No. by mistake, instead of **Veda Vahini Palaparti** which is correctly mentioned in my Secondary School Certificate.

**(Ro.No.27222)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కష్టపడే తత్వం జీవితంలో సమతుల్యతలతోనే విద్యార్థికి అభివృద్ధి సాధ్యం

గుంటూరు విద్య,అక్టోబర్ 24,ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని జీవితంలో సమతుల్యతను పాటిస్తే వారిలో అభివృద్ధి సాధ్యమవుతుందని మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ రాజీవ్‌కుమార్ అన్నారు.జిల్లాలోని విశదలలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగిన ఒక సదసుసలో రాజీవ్ కుమార్ ముఖ్యఅతిధిగా మాట్లాడారు.సాంకేతికతలో నూతన ఒరవడులు,పరిశ్రమలకు విద్యార్థుల సన్నద్ధత అంశంపై రాజీవ్‌కుమార్ కీలకోపన్యాసం చేశారు.కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి,ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఫైనాన్స్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ మన జీవితంలో టెక్నాలజీ ప్రతి నిమిషం భాగమైంది.30ఏళ్లకు పైగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తున్నా,బిల్ గేట్ ,స్టీవ్ బామర్,సత్యనాదేళ్ల వంటి ప్రముఖ సీఈవోలతో కలిసి పనిచేశా ఆర్థికాభివృద్ధి,జీడిపి వృద్ధిలో కృత్రిమ మేధ కీలకంగా ఉంటోంది.కంప్యూటర్ల రాకతో మూడో పారిశ్రామిక విప్లవం మొదలైంది.కృత్రిమ మేధ ఎవరిని రీప్లేస్ చేయలేదు.కానీ ఎవరికైనా సహాయకారిగా ఉంటుంది.నా ఉద్యోగం అంతా మైక్రోసాఫ్ట్ లోనే కొనసాగింది.మరో సంస్థలో ఎక్కువ జీతం ఆఫర్ వచ్చినా వెళ్లలేదు.కష్టపడి పనిచేయడం మైక్రోసాఫ్ట్ లో నేర్చుకున్నా ..అపజయం పాలైనప్పుడు చేతులెత్తేయడం కాకుండా మళ్ళీ మళ్ళీ ప్రయత్నించి గెలవడం ముఖ్యం దేనికి భయపడకుండా ముందుకువెళ్లాలి.అప్పుడే మీ లక్ష్యం చేరుకోవచ్చు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం అని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.

## సురక్ష యాప్‌తో కల్తీ మద్యానికి చెక్

గుంటూరు వెస్ట్,అక్టోబర్ 24,ప్రభాతవార్త : క్యూఆర్‌కోడ్ స్కాన్‌తో సురక్షితమైన మద్యం అందిస్తున్నామని రాష్ట్రంలో పారదర్శకంగా మద్యం విదానాన్ని అమలుచేస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.శుక్రవారం స్థానిక సెంటర్‌లోని వైన్స్ వద్ద సురక్ష యాప్ గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.కూటమి ప్రభుత్వ ఆధ్వర యంలో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు.మద్యం కొనుగోలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి మద్యం తీసుకోవాలని సూచించారు.వైసీపీ నాయకులు మద్యం విధానంపై చౌకబారు విమర్శలు చేసు_న్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వంలోని నకిలీ మద్యానికి బీజాలు పడినట్లు స్పష్ట మైందని తెలిపారు.ఇంకా దీనిపై వైసీపీ నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని విమర్శించారు.

## డిజిటల్ దిశగా మహిళా శక్తి-సమాజ అభివృద్ధికి కొత్తదారి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్,అక్టోబర్ 24,ప్రభాతవార్త : మాజేటి కళ్యాణమండపంలో నిర్వహించిన డిజిటలైజ్డ్ ఉమెన్ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ మహిళా శక్తిని చూస్తూ ఎంతో ఆనందంగా ఉందని,ఆశ్లేష గారు ఎంతో వినూత్నమైన ఆలోచనలతోడిజిటల్ వేదిక ద్వారా మహిల ఎంపవర్‌మెంట్‌కు మార్గం సుగమం చేశారు.,ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు,మహిళల ఆర్థిక స్వావలంభనకు దారి చూపించే ఒక ఉద్యమం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఆ దిశగా నడుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇలాంటి ఆలోచనలు సమాజంలో మహిళా శక్తిని మరింతగా వెలుగులోనికి తీసుకొస్తా_యని ఒక మహిళ మరో మహిళకు శక్తిగా నిలబడే వేదికగా డిజటలైజ్డ్ ఉమెన్ మారాలని ఆకాంక్షిస్తున్నానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్-8 ప్రారంభ వేడుకలు

గుంటూరు విద్య,అక్టోబర్ 24,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్ 8,2025 ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కోఆర్డినేటర్ దగ్గుల తిరుపతిరెడ్డి బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు.అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని 20రోజుల ముందు నుంచి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపి ఎక్సైజ్ సురక్షా యాప్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు వెస్ట్,అక్టోబర్ 24,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎక్సైజ్ అధికారులతో కలసి ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన మద్యమే వినియోగదారుడికి చేరాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సరికొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది.దుకాణం వద్దే కొనుగోలు చేసిన మద్యం అసలు దనాన్ని వెంటనే చెక్ చేసుకునే వీలు కల్పించే ఈ యాప్ ద్వారా బాటిల్‌పై ఉన్న హాలోగ్రామ్ స్టిక్కర్‌ను స్కాన్‌చేస్తే ఆ మద్యం బ్రాండ్,సైజు,ధర,తయారీ సంస్థ,ఏ డిపో నుంచి సప్లయి అయ్యిందన్న వివరాలను క్షణాల్లో తెలిసిపోతాయి.ఈ వివరాలు వెంటనే ఎక్సైజ్ శాఖ దృష్టికి వెళ్తాయి.ప్రజలు తమ మొబైల్స్‌లో ప్లేస్టోర్ ద్వారా ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సులభంగా వాడుకోవచ్చు,ఈ యాప్ ఎక్సైజ్ శాఖలో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్

సత్తెనపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ హనుమంతరావు శుక్రవారం తెలియజేశారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు మాదల గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. గ్రామంలో సరైన ధృవపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో వర్గ విభేదాలతో గొడవలు సృష్టిస్తే సహించేది లేదని డిఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు నాగమల్లేశ్వరరావు, కిరణ్, వంద మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బారసాల కార్యక్రమంలో డాక్టర్ గజ్జల

సత్తెనపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని 6వ వార్డుకు చెందిన రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గుంటూరు జానీ మనుమరాలి బాలసాల కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా ఇందూరి వారి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందూరి లోకేష్‌రెడ్డి - శైలజా కుమార్తె జెత్విక అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి నరసింహారెడ్డి, నాగేశ్వరరావు,



నరసింహారావు, తుమ్మల వెంకటేశ్వర్లు, ఎం.ఏడుకొండలు పాల్గొన్నారు.

## అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

ముప్పాళ్ళ అక్టోబర్ 24 ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలోని శ్రీ మహంకాళేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు రుద్రవరం గ్రామానికి చెందిన ఇందూరి లోకేష్ రెడ్డి ,శైలజ కుమార్తె జైత్విక అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ..గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఇందూరి నరసింహారెడ్డి నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

సత్తెనపల్లి రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండల పరిధిలోని ఎన్నా దేవి కాలనీ వద్ద సమీపంలో పవర్ ఎక్సెంట్ సమీపంలో కారు ద్విచక్రవర్తనం ఢీకొన్నాయి..హైదరాబాద్ నుండి విజయవాడకు వెళుతున్న కారులో ఉన్న వ్యక్తులు వర్షం కారణంలో కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనానికి ఢీకొనటంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైనాయి క్షతగాత్రులను ఏరియా హాస్పిటల్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

## 15 ద్విచక్ర వాహనాలు సీజ్

ముప్పాళ్ళ, అక్టోబర్ 24ప్రభాతవార్త :ముప్పాళ్ళ మండలం పరిధిలోని మాదల గ్రామంలో సత్తెనపల్లి డీస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసుల విస్తృత తనిఖీలునిర్వహించారు.తనికీల్లో పెద్ద ఎత్తున కర్రలు, బడిసెలు,గొడ్డళ్ళు, సీసాలు స్వాధీనం.సరైన పత్రాలు లేని 15ద్విచక్ర వాహనాలు సీజ్. తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు, రూలర్ సీఐ ,ఎస్సైలు ,కానిస్టేబుల్స్ ,తదితరులు పాల్గొన్నారు.

## ట్రూనాట్ ల్యాబ్ తనిఖీ: డాక్టర్ మాధవి

సత్తెనపల్లి టౌన్ అక్టోబర్ 24ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో డిఎల్ టి ఏవో (డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్ ,టీబీ అధికారి డాక్టర్ మాధవి లత ఐసీటీసీ ,టీబీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ రికార్డులు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు గురుంచి ఆరా తీసినారు .ఇప్పటివరకు 570 రక్త పరీక్షలు చేయించుకున్నారు అని తెలిపారు.అనంతరం ట్రూనాట్ ల్యాబ్ ను పరిశీలించాయ్యారు. అనంతరం ఐసీటీసీ మరియు టీబీ యూనిట్ సిబంది తో సమావేశ్యం ఆయి సలహాలు సూచనలు చెప్పడం జరిగింది. మరియు రికార్డు లు చూసి సంతృప్తి వ్యక్తపరిచినారు తెలిపారు.ఈ కార్యక్రమంలోహాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు,టీబీ యూనిట్ స్టాలిన్, ఐసీటీసీ సిబంది కౌన్సిలర్ పెరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సుభాని, స్టాఫ్ నర్స్ అనూష,తదితరులు పాల్గొన్నారు

## ఫిలిప్ మోరిస్ ఐపిఎం ఇండియా గ్రో టాలెంట్ గ్రో బిజినెస్ విస్తరణ

అమరావతి అక్టోబర్ 24 ప్రభాతవార్త : ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్ ఇండియా అనుబంధ సంస్థ అయిన ఐపిఎం ఇండియా దాని ప్రధాన చొరవ గ్రో టాలెంట్ గ్రో బిజినెస్ విస్తరణతో ప్రతిభ అభివృద్ధికి దాని నిబద్ధతను మరింత వేగవంతం చేస్తోంది. రెండు శక్తివంతమైన ఎనేబుల్‌లపై నిర్మించబడింది. కెరీర్ యాజమాన్యం వృద్ధి నమూనా, స్వీయ ఆధారిత కెరీర్ ప్రణాళికను ప్రారంభించే ప్రతిబింబించే ఫ్రేమ్‌వర్క్, వ్యక్తిగతీకరించిన అభివృద్ధి మద్దతు



అందుబాటును ప్రజాస్వామ్యం చేసే డిజిటల్ కోచింగ్ ప్లాట్‌ఫామ్ ఉద్యోగులు తమ కెరీర్‌లను బాధ్యత వహించడానికి సాధికారత ఇస్తూనే, అదే సమయంలో వ్యాపార ప్రాధాన్యతలతో వ్యక్తిగత వృద్ధిని సమలేఖనం చేస్తుందని ఐపిఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ పేర్కొన్నారు.

# మహిమలకు నిలయం పేటేరు బదరికాశ్రమం

రేపల్లె-ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అంటే ఆ కాలజ్ఞాని జీవసమాధి గుర్తుకు వస్తుంది. అలాగే శ్రీ రాఘవేంద్ర స్వామి గురించి తెలియని వారు ఉండరు. మంత్రాలయం అంటే శ్రీ రాఘవేంద్ర స్వామి వారి సజీవ సమాధి ప్రతి ఒక్కరికి గుర్తుకు వస్తుంది. భరతమాత ఒడిలో ఎందరో మహాత్ములు, యోగులు, అవధూతలు జీవసమాధి చెందటం భక్తులు సందర్శించుకోవటం ఈ కాలచక్రంలో కొనసాగుతూనే ఉంది. జీవ సమాధి చెందిన కొందరు యోగులు గుప్తంగానే ఉండిపోతున్నారు. ఏదో శిష్యులకు, బంధువులకు చెందిన కుటుంబాల వారు నిర్వహించే ఆరాధన కార్యక్రమాలకు మాత్రమే పలువురి జీవసమాధులు పరిమితమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా రేపల్లె మండలంలోని పేటేరులో ఒక ప్రముఖ రాజయోగి జీవ సమాధి గురించి ప్రత్యేక కథనం.

జీవ సమాధి చెందిన యోగుల చరిత్రలు విన్నా తెలుసుకున్నా ఆ ప్రదేశాలను సందర్శించి ధ్యానం చేసుకున్నా వెలకట్టలేనంత పుణ్యం లభిస్తుందని జన్మజన్మల నుంచి తెలిసి తెలియక చేసిన కర్మలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పేటేరు గ్రామం చారిత్రాత్మకమైనది. ఆధ్యాత్మిక చర్చాగోష్ఠులు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలకు, వ్యవసాయ రంగానికి అవసరమైన కొడవళ్ళ తయారీ కార్ఖానాలకు, చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం. పేటేరులో బదరికాశ్రమం ఉంది. శ్రీ బృహద్వాసిష్ఠ అచల బోధ సిద్ధాంతులైన వేంకట రాజయోగీంద్రులు జీవ సమాధిలోకి ప్రవేశించి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్నాయి.

1865 వ సంవత్సరంలో చల్లగాలి వేంకట రాజయోగీంద్రులు జన్మించారు. నవంబర్ నెల 16వ తేదీ 1925 వ సంవత్సరంలో జీవ సమాధి చెందారు. వీరు ఎన్నెన్నో మహిమలను చూపారు. పైగా కారణజన్ములు. తెలుగు, సంస్కృత భాషల్లో పాండిత్యాన్ని సంపాదించారు. భాగవతం, భవిష్య పురాణం, మత్స్య పురాణం, బ్రహ్మపురాణం, బ్రహ్మాండ పురాణం, బ్రహ్మవైవర్త పురాణం, విష్ణు పురాణం, వామన పురాణం, నారద పురాణం, వాయు పురాణం, వరాహ పురాణం, అగ్ని పురాణం, లింగపురాణం, పద్మ పురాణం, కూర్మ పురాణం, గరుడ పురాణం, స్కాంద పురాణం, దేవీ భాగవతం అభ్యసించారు. పురాణాలతో పాటు వేదాలను అధ్యయనం చేశారు. ప్రభ, రథ, చక్ర, ఖడ్గ, బంధ కవిత్వం రచించారు. వీరికి అన్నపూర్ణతో వివాహం జరిగింది. ఆదిదంపతులైన వీరికి ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు జన్మించారు. వేంకట రాజయోగీంద్రులు దేవీ పూజలు, దేవతార్చన చేసేవారు. అష్టాంగ యోగాలు ఆచరించే వారు.

ఈ తరుణంలోనే వీరి జీవితం మలుపు తిరిగింది. అప్పటి ప్రకాశం జిల్లాలోని ఇనగల్లుకు చెందిన వేంకట సుబ్బరాజు యోగి స్వప్నంలో దర్శనమిచ్చి వేంకట రాజయోగీంద్రులకు గురోపదేశం చేసి శిష్యునిగా

## వందేళ్లుగా తపోనిష్ఠలో వేంకట రాజయోగీంద్రులు -వయసేమో 160 ఏళ్లు



స్వీకరించారు. ఓంకార పీఠం గురు శిష్య పరంపరలో వేంకట రాజయోగీంద్రులకు స్థానం లభించింది.

ఓంకార పీఠంలో గురు శిష్యులుగా శ్రీధర్ స్వామి యోగీంద్రులు, శివరామాఖ్య దీక్షితులు, నాగేశ్వరయోగీంద్రులు, రామజోగీంద్రులు, రాజశేఖర స్వామి, రామకృష్ణ యోగి, దెందుకూరి సాంబయార్యులు, చక్రాల సుబ్బరాజు యోగీంద్రులు(ఇనగంటి సుబ్బరాజు), చల్లగాలి వేంకట రాజయోగీంద్రులు, తాతినేని సీతారామయోగి ఉన్నారు.గురోపదేశం పొందిన క్షణం నుంచి వేంకట రాజయోగీంద్రులు వేదాంత మార్గాన్ని అనుసరించారు.

సంసార జీవితం శాశ్వతం కాదని గుర్తించారు. రాజయోగంలో విరాగిగా మారారు. ధనం, భూములు ఇచ్చేందుకు దాతలు ముందుకు వచ్చినా వేంకట రాజయోగీంద్రులు స్వీకరించలేదు. వీరికి ఎలాంటి కోరికలు లేకపోవటమే అందుకు కారణం. క్షత్రియ వర్ణానికి చెందిన వేంకట రాజయోగీంద్రులకు యజ్ఞోపవీతం సంస్కారం ఉంది. నిత్యం గాయత్రి అనుష్ఠించేవారు. శారదాంబ, శీతలాదేవి, కనకదుర్గ, కాశీ అన్నపూర్ణేశ్వరి తదితర దేవతల అనుగ్రహం పొందారు

**ఏడాది ముందే జీవ సమాధి ప్రస్తావన...**

జన్మరాహిత్యం కోసం చేసిన సాధన పరిపక్వత దశకు చేరటంతో జీవ సమాధిలోకి ప్రవేశించటానికి ఒక సంవత్సరం ముందుగానే వేంకట రాజయోగీంద్రులు ప్రకటించారు. తన నిర్ణయాన్ని 1924వ సంవత్సరంలో శిష్యుల ఎదుట స్పష్టం చేశారు. 1925వ సంవత్సరం నవంబరు 16వ తేదీ రానే వచ్చింది. ఆ రోజు మధ్యాహ్నం వరకు శిష్యులకు గురు బోధన కార్యక్రమాలు జరిగాయి. జీవ సమాధి ఘట్టానికి సమయం సమీపిస్తున్నప్పటికీ ఒక శిష్యుడు వృత్తి రీత్యా బంగారు ఆభరణాల తయారీలో నిమగ్నమై వేంకట రాజయోగీంద్రుల జీవ సమాధి కార్యక్రమం గురించి మర్చిపోయాడు. వీపు వెనుకభాగంలో అరచేతితో ఎవరో కొట్టినట్టు బాధ కలగటంతో వెనక్కి తిరిగి చూస్తే అక్కడ ఎవరూ లేరు. గురువు జీవ సమాధి కార్యక్రమం గురించి అప్పుడు గుర్తుకు వచ్చింది. నగల దుకాణం అలాగే వదిలేసి వెంటనే పేటేరు గ్రామానికి చేరుకున్నాడు. చివరిగా శిష్యుల సందేహాలను నివృత్తి చేసిన వేంకట రాజయోగీంద్రులు అందరినీ ఆశీర్వదించారు.

మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాను వెల్లకిలా పడుకొని ఖిఊ..ఖి అన్న వెంటనే లేవదీసి పద్మాసనంలో కూర్చోబెట్టి జీవ సమాధి కార్యక్రమం పూర్తిచేయాలని ఆదేశించారు. వేంకట రాజయోగీంద్రుల ఆదేశాలను శిష్యులు అమలు చేశారు. ఓ ప్రత్యేక వాహనంపై పేటేరులో ఊరేగింపుగా కొంత దూరం వెళ్ళేసరికి శవాన్ని ఊరేగించటం ఏమిటని ప్రజలు అడ్డుకున్నారు. ఆ కాలంలో శవాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకు వెళ్ళనిచ్చేవారు కాదు. వేంకట రాజయోగీంద్రులు చనిపోయారేమోనని ప్రజలంతా భావించారు. అప్పుడు శిష్యులు ఈ సమస్యను వేంకట రాజయోగీంద్రుల చెవిలో చెప్పారు.

దీంతో సగం కళ్ళు తెరిచారు. వేంకట రాజయోగీంద్రులు ప్రాణంతోనే ఉన్నారని గుర్తించిన ప్రజలు తమని క్షమించమని ఊరేగింపులో పాల్గొన్నారు. "శ్రీమద్గురు వేంకట రాజయోగినే నమః" అనే నామస్మరణతో శిష్యులు, భక్తులు జీవ సమాధి ప్రదేశానికి చేరుకున్నారు. భూమిని తవ్వి కింద నాపరాయి పరిచి వేంకట రాజయోగీంద్రులను కూర్చోబెట్టి తూర్పు, పడమర, దక్షిణం, ఉత్తరం దిక్కులలో నిటారుగా నాపరాళ్ళను ఏర్పాటు చేసి పై భాగంలో ఓ నాపరాయిని ఉంచి తల భాగం తెలిసేలా వెనుక నుంచి ఓ వెదురు కర్రను పైకి కన్పించేలా మట్టి కప్పివేసి జీవ సమాధి కార్యక్రమం ముగించారు.

బదరికాశ్రమంలో ప్రతి సంవత్సరం 9 రోజులపాటు ఆరాధన మహోత్సవాలు జరిగేవి. ఇలా 25 సంవత్సరాల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రస్తుతం వేంకట రాజయోగీంద్రుల ఆరాధనా మహోత్సవం తిథి ప్రకారం ఒక రోజుకే పరిమితం చేశారు. ఇటీవలి కాలంలో బంధువులు, భక్తుల సహకారంతో బదరికాశ్రమం అభివృద్ధి జరిగింది. వేంకట రాజయోగీంద్రుల విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇక్కడ నిత్య పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. శిష్య పరంపర కోసం వేంకట రాజయోగీంద్రులు రచించిన "వేంకట రాజకీయము" అనే అచల గ్రంథాన్ని 1942 సంవత్సరం మార్చి 17వ తేదీ శ్రీ వేంకట రాజయోగి గురు మండలి అందుబాటులోకి తెచ్చింది. మహిమాన్వితమైన అన్నపూర్ణాదేవి అష్టకం ప్రాచుర్యం పొందింది. ఆధ్యాత్మిక క్షేత్రంగా పేటేరు బదరికాశ్రమం విరాజిల్లుతోంది.

## రామచంద్రాపురంలో తీవ్ర మంచినీటి ఎద్దడి

ఎ కొండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో ప్రజలు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలోని రోఇత మంచినీటి సరఫరా పథకం పైప్‌లైన్ పాడైపోవడంతో గత కొన్ని రోజులుగా కుళాయిలకు తాగునీటి సరఫరా జరగకపోవడం అలాగే ఈ ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను క్లోరిరేషన్ చేయకపోవడంతో ట్యాంకన వినియోగంలో ఉన్న సమయంలో తాగు నీటిలో పురుగులు వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు



ఆరోపించారు. ఈ రక్షిత ట్యాంక్‌కు సంబంధించి పాడైన సిమెంట్ నిచ్చెనకు సైడ్ రయిలింగ్ విరిగిపోవడంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ సిబ్బంది గత కొన్ని నెలలుగా క్లోరినేషన్ చేయడంలేదని ఈ నీరు తాగడం వల్ల డయేరియా ఇంకా ఇతర జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ట్యాంక్ బజార్‌లోనే ఉన్న ఇండెన్ ఆయిల్ కంపెనీ వారు నిర్మించిన ఆర్వో ప్లాంట్ చెడిపోయి నెలలు కావస్తున్నా రిపేర్ల కోసం రూ.2లక్షల ఖర్చు అవుతుందని గ్రామ పంచాయతీ అధికారులు ఆర్వో ప్లాంట్ రిపేర్లకు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల పరిషత్ నిధుల నుండి ఈ ఆర్వో ప్లాంట్‌ను బాగుచేసి శుద్దిజలాలు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ తిరువూరు జాతీయ రహదారి పక్కనే డ్రైనేజి సౌకర్యం లేక ఈ భారీ వర్షాలకు ఇళ్ల వద్ద మురుగునీరు నిల్వ ఉండడం వల్ల ఆవాస ప్రజలు మురుగునీటితోనే సహవాసం చేస్తున్నారు. ఎన్‌హెచ్-30 అధికారులు రహదారి విస్తరణ సమయంలో డ్రైన్‌ల నిర్మాణం చేయడంలేదని దీనివల్ల ఈ గ్రామంలో రహదారి పక్కన నివాస గృహాల్లోకి వరద నీరు చేరుతుందని దీనివల్ల దోమల బెడద ఎక్కువై అంటువ్యాధులు విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ గ్రామ పంచాయతీ నిర్లక్ష్య వైఖరి విడనాడి గ్రామంలో తాగునీరు సరఫరా చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కార్తీకమాసం సందర్భంగా వివిధ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ఎ కొండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త : ఎపిఎస్ఆర్టీసి ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు డిపో నుండి కార్తీకమాసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తిరువూరు ఇన్‌చార్జ్ డిపో మేనేజర్ జివి నాగమల్లేశ్వరరావు శుక్రవారం మీడియాకు తెలిపారు. అన్నవరం శ్రీశైలం ప్రసిద్ధ పంచారామాలైన అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట పుణ్యక్షేత్రాలకు ప్రతి శని ఆదివారాల్లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని డిఎం తెలిపారు. అన్నవరం క్షేత్రానికి సాయంత్రం 6 గంటలకు శ్రీశైల క్షేత్రానికి సాయంత్రం 7 గంటలకు పంచారామాలకు రాత్రి 10 గంటలకు కార్తీక పౌర్ణమి పుణ్యదినాన నవంబరన 3 సాయంత్రం 6 గంటలకు అరుణాచల క్షేత్రానికి ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిఎం తెలిపారు. ఈ అవకాశాన్ని తిరువూరు పరిసర ప్రాంత భక్త ప్రయాణీకులు వినియోగించుకుని ఎపిఎస్సార్టీసి సంస్థ డిపో అభివృద్ధికి సహకరించాలని డిఎం కోరారు. టికెట్లు కావాలసిన వారు ఆన్‌లైన్‌లో గాని, దగ్గరలోని ఆర్టీసి రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు బుక్ చేసుకోవచ్చునని డిఎం తెలిపారు. వివరాలకు 7382487969, 9885661835 నెంబర్లను సంప్రదించాలని ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి రాయితీలు లేవని ఇన్‌చార్జ్ డిఎం జివి నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## సర్పంచ్ పర్వతనేని దంపతుల ఉదార స్వభావం సేవాభావానికి పలువురి ప్రశంసలు

ఎ కొండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి చంద్రమోహన్‌రావు దంపతులు స్థానికంగా ఉన్న ఎస్‌కె జానీ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి సర్పంచ్ నాగమల్లేశ్వరి చంద్రమోహన్‌రావులు వైసిపి నాయకులు పరామర్శించి



వారికి రూ.10వేలు మట్టి ఖర్చుల నిమిత్తం అందించి తమ ఉదార స్వభావాన్ని మానవతా విలువలు చాటినందుకు సర్పంచ్ నాగమల్లేశ్వరి, చంద్రమోహన్‌రావు దంపతులను ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలు అభినందించారు. ఈ సర్పంచ్ దంపతులు కులం లేదు మతం లేదు జండా లేదు అన్న మాజీ సిఎం జగనన్న బాటలో తూచా తప్పక నడుస్తూ ఏ వర్గం వారికి ఆపద వచ్చిన కష్టకాలంలో అన్ని విధాల తనవంతు ఆర్థిక సాయం అందచేస్తున్న సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి చంద్రమోహన్‌రావు దంపతుల ఉదార స్వభావాన్ని సేవా భావాన్ని ప్రజలు ప్రశంసించారు.


## రహదారుల నిర్మాణం, మరమ్మతులకు ప్రాధాన్యత: ఎమ్మెల్యే 'కన్నా' 'వార్త' ప్రభావం

సత్తెనపల్లి టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : పట్టణంలోని రోడ్ల దుస్థితిపై 'వార్త'లో వచ్చిన కథనం (అక్టోబర్ 24 తేదీన)పై శాసనసభ్యులు కన్నా లక్ష్మీ ్మనారాయణ దృష్టి సారించారు. నియోజకవర్గ ప్రజలు రోడ్ల కారణంగా పడుతున్న ఇబ్బందులను ఆయన తీవ్రంగా పరిగణించారు.పట్టణాభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ ్మనారాయణ ప్రకటించారు. రోడ్లు, భవనాల శాఖ ఆర్ఎంబి అధికారులతో సమీక్ష నిర్వహించి, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రధానంగా దెబ్బతిన్న రైల్వే గేట్, జూనియర్ కళాశాల, పోలేరమ్మ గుడి ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన మరమ్మత్తులను త్వరలోనే పూర్తి చేయించి, ప్రజలకు మెరుగైన ప్రయాణ వసతి కల్పిస్తామని అని తెలిపారు.

ఫొటో రైటప్ : మంత్రి మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో ఎపిజిఈయు కెఆర్ సూర్యనారాయణ

## రాష్ట్ర వైద్య శాఖ మంత్రితో మర్యాదపూర్వక కలయిక

అమరావతి అక్టోబర్ 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నర్సుసుల విభాగం రాష్ట్ర చైర్‌పర్సన్ మంజుల దేవికి రాష్ట్రస్థాయి ఈతల పోటీలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఆరు పథకాలు సాధించిన గవర్నమెంట్ నర్సులలో ప్రథమ మహిళగా గుర్తించి సన్మానించిన రాష్ట్ర వైద్య శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్



ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ మరియు జనరల్ సెక్రెటరీ కె రమేష్ బాబు, ఆర్‌టిసి విభాగం నుండి కేదార్‌రావు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ చైర్ పర్సన్‌గా మంజుల దేవి, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గవర్నమెంట్ నర్సెస్‌కి సంబంధించి కొన్ని వినతులతో కూడిన పత్రాన్ని మంత్రికి చైర్‌పర్సన్ మంజులాదేవి అందజేశారు. వినతులలో ముఖ్యంగా స్టాఫ్ నర్స్ నుండి నర్సింగ్ ఆఫీసర్‌గా మార్పు చేయుటకు, 2.హెల్త్ సెంటర్లో నాలుగవ స్టాఫ్ నర్స్ ని నియమించాలని 3.మారుమూల ప్రాంతాల్లోని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో నైట్ టైం డ్యూటీ చేసే స్టాఫ్ నర్స్‌కి సపోర్టింగ్ ఎఫ్ఎన్ఓ పోస్ట్ అదనంగా నియమించాలని తదితర వినతులతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందచేయగా మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తానని మాట ఇచ్చారు.

## కాలేజీలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణ

తిరువూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త : తిరువూరు పట్టణంలోని 1వార్డులో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పరస శ్రీనివాసరావు, తంగిరాల వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఏరువా ప్రకాష్ రెడ్డి, వెలుగోటి




ఆదినారాయణ, మైనార్టీ నాయకులు, వార్డు అధ్యక్షుడు కె.నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై నరకయాతన... ఇక్కట్లు తీర్చండి సారూ

సత్తెనపల్లి, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణ 10 వ వార్డు లోని బిసి హాస్టల్ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డు నుండి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.వర్షం పడ్డప్పుడు చెరువును తలపిస్తుంది.ఈరోడ్డు మార్గంలో గుంతలు ,ముళ్ళకంప చెట్లు,పాములు, వీధి దీపాలు లేక తాగుబోతులు సౌరవిహారం చేస్తున్నారు. విద్యార్థుల రాక పోకలకు ఇబ్బందికరంగా బిక్కు బిక్కు మంటూ వచ్చి పోతున్నారు, ఈరోడ్డు మున్సిపల్ తీర్మానం చేసి, ఎస్టిమేషన్ తీసిఉన్నారు తక్షణమే మున్సిపల్ అధికారులు కలుగజేసుకుని రోడ్డునిర్మాణం, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా నగర ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారు.



బాపట్ల జిల్లా వార్త



## భారీ వర్షంతో కాలనీలు జలమయం

వేమూరు అక్టోబరు 23 (ప్రభాతవార్త) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. కాలనీలో సిసి రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తూ చెరువుల దర్శనమిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేమూరు అంబేద్కర్ నగర్‌లో జంగాల కాలనీలోకి వర్షపు నీరు చేరడంతో ఆ ప్రాంతాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగిరెడ్డి తహశీల్దార్ సుశీల ఎంపీడీవో రవికుమార్‌లు సందర్శించి కాలనీ వాసుల్లో కమిటీ హాల్‌లో వసతి ఏర్పాటు చేశారు. అదే విధంగా జంపనిలోని కొత్త కాలనీలో వర్షపు నీరు చేరి వర్షపు నీరు చేరి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షపు నీటిని తరలించేందుకు అధికారులు పరిస్థితులను వేగవంతం చేయాలని పంచాయితీలకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా భారీ వర్షాలకు పలు గ్రామాల్లో వరి పంట పొలాలు నేలకొరిగాయి. భారీ వర్షాలు అటు ప్రజలను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి.

## ఓటరు ఇంటింటి సర్వే పకడ్బందీగా జరపాలి

### -బిఎల్వోలు చిత్తశుద్ధితో పని చేయాలి: నియోజకవర్గ ఎన్నికల అధికారి నాగిరెడ్డి

వేమూరు అక్టోబరు 23 (ప్రభాతవార్త) : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగిరెడ్డి ఆదేశించారు. గురువారం వేమూరు తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాలపై అధికారులు అఖిలపక్ష నేతలతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ 2002ఓటర్ల జాబితాను పరిశీలించి ఇంటింటి సర్వే ద్వారా 2025నాటికి వార్డులు ఇంటి నెంబర్ల ఆధారంగా సంబంధించిన ఓటర్లు ఆయా చిరునామాలలో ఉన్నారా లేదా అన్న విషయాన్ని గుర్తించాలని మరణించిన వారిని వలసలు వెళ్ళిన వారిని జాబితా నుండి తొలగించాలన్నారు. పోలింగ్ కేంద్రం వరుస నెంబర్లను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. స్థానికంగానే చిరునామాలు మారితే వారు నివశించే ప్రాంతానికి చెందిన పోలింగ్ కేంద్రం పరిధిలోకి వారి పేర్లను జోడించాలన్నారు. బిఎల్‌వోలు నిబంధనల ప్రకారం పని చేయడంతో పాటు కమీషన్ ఆదేశాల ప్రకారం సకాలంలో సర్వే పూర్తి చేయాలన్నారు. మండల స్థాయి తహశీల్దార్లు, బిఎల్వోల పనితీరుపై దృష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని 233పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్వే పూర్తి చేసే సమయంలో 1200మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. బిఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బందికి గ్రామాల స్థాయిలోని అఖిలపక్ష నేతలు సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలో కొల్లూరు మండలంలోని నాలుగు పోలింగ్ కేంద్రాల స్థాయిలో 1200మంది ఓటర్లు దాటిన ప్రాంతాలను గుర్తించామని సంబంధించిన నివేదికలను కమీషన్ ఆమోదం కోసం పంపడం జరిగిందని తహశీల్దార్ సుశీల వివరించారు. సమావేశంలో తహశీల్దార్లు నాగరాజారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నెహ్రూబాబు, డిప్యూటీ తహశీల్దార్ రవీంద్ర, ఎన్నికల డిటి జేమ్స్‌పాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, ఎన్నికల విభాగం ఆపరేటర్ శ్రీనివాస్, టిడిపి, వైసిపి, జనసేన పార్టీ నాయకులు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరు పరిధిలో నీటమునిగిన పంట

కొల్లూరు, అక్టోబరు 24 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని కొల్లూరు క్రాప మరియు పరిసర గ్రామాల్లో భారీ వర్షాలకు నీట మునిగిన వరి పంటను కొల్లూరు మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు శుక్రవారం సందర్శించి షుమారు 178ఎకరాల్లో వరి పంట నీట మునిగి పడిపోయినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల ద్వారా వరి పంటలో నిల్వ ఉన్న నీటిని బయటికి పంపించుకోవాలని రైతులకు సూచించారు. మరియు అధిక వర్షాల వలన వరి పంట వివిధ దశల్లో ముంపు గురైనట్లయితే నీటిని పూర్తిగా తీసేసి పైపాటుగా ఒక ఎకరానికి 20కి యూరియా 10కిలోలు పోటాష్ బూస్టర్ డోసుగా వేసుకోవాలని ఆయన సూచించారు. నీరు తీయలేని పరిస్థితిలో పైర్లపై 20గ్రాముల యూరియా లేదా పోటాషియం, నైట్రేట్‌ను పిచికారి చేస్తే పైరు త్వరగా పుంజుకుంటుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.




## గ్రామసభలు పక్కాగా నిర్వహించాలి

పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: మండలంలోని రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన ప్రణాళికను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అధికారులను ఆదేశించారు. మూడవ విడత రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో ఇప్పటికే సంబంధిత పట్టాదారులకు గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించి 9(2)నోటీలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకెవరికైనా ఇవ్వాల్సి ఉంటే వారికి కూడా గ్రామసభలో ఇస్తామన్నారు. రీ సర్వేకి సంబంధించిన రికార్డులను తమ సిబ్బంది తయారు చేయడం జరిగిందన్నారు. రైతులకు జారీ చేసిన 9(2)నోటీల్లో ఏవైనా సందేహాలున్నట్లయితే గ్రామ సభలో అర్జీలను దాఖలు చేసుకోవచ్చన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఈ నెల 25వ తేదీన ఆరెమండ గ్రామ సచివాలయంలో, 26న ఉప్పరపాలెం గ్రామ సచివాలయంలో, 27న దొప్పలపూడి గ్రామ సచివాలయంలో గ్రామసభలు జరుగుతాయని చెప్పారు. ఆయా గ్రామాల విఆర్వోలు రైతులు గ్రామ సభలకు హాజరయ్యేవిధంగా చూడాలన్నారు. భూ యజమానుల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఆలేటి మాధవి, మండల సర్వేయర్ సిహెచ్ శ్రీనివాసరాజు సమావేశంలో పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే పారదర్శకత: ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: రాష్ట్రంలో పారదర్శకమైన పాలన కూటమితోనే సాధ్యమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. గుంటూరులోని నరేంద్రకుమార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సురక్షా యాప్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తుందన్నారు. అయితే కొంత మంది పనికట్టుకొని మద్యంలో కల్తీ అని, నకిలీ అని లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారన్నారు. వారి అపోహాలకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం సురక్ష యాప్‌ను తీసుకొచ్చిందన్నారు. దీని వల్ల మద్యం దుకాణంలో కొనుగోలు చేసిన బాటిల్‌ను స్కాన్ చేసినట్లయితే ఆ బాటిల్‌కు సంబంధించిన వివరాలన్నీ తెలుస్తాయన్నారు. బాటిల్ ఎక్కడ తయారైంది....ఎన్ని రోజుల క్రితం తయారైంది. దానికి సంబంధించిన ధర అన్నీ వివరాలను తెలుస్తాయన్నారు. పారదర్శకమైన పాలన అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ రకాలైన జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. మద్యం వినియోగదారులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొన్నూరు ఎక్సైజ్‌శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మేడికొండ రమేష్ సురక్షా యాప్ పోస్టర్‌ను ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు.



## ప్రాథమిక ఆర్థిక సూత్రాలే సుస్థిర స్వేచ్ఛకు పునాది

### -ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్ -విజ్ఞాన్‌లో ఘనంగా ప్రారంభమైన ఉద్యమ్ సిరీస్

పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: వేదోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉద్యమ్-ఇగ్నైటింగ్ విజ్డమ్, ఇన్‌స్పైరింగ్ చేంజ్ అనే నూతన కార్యక్రమ సిరీస్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ అదర్ ఫారెన్ లాంగ్వేజెస్, ఆఫీస్ ఆఫ్ ది డీన్-స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ముందుగా వాయిస్ ఆఫ్ విజ్డమ్ కన్వర్సేషన్స్ ఫర్ ఎ చేంజింగ్ వరల్డ్ అనే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పే ఐదు ప్రాథమిక స్తంభాలు – అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం, సామాజిక భద్రత, ప్రజా భాగస్వామ్యం అని చెప్పారు. ఇవే సుస్థిర ఆర్థిక స్వేచ్ఛకు పునాది కావాలన్నారు. ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మందగమనం దిశగా వెళ్తున్నాయన్నారు. ఈ పరిస్థితి ఉన్న వ్యవస్థలపైనే సవాలు విసురుతోందన్నారు. సంక్షోభం అంటే కేవలం ఆర్థిక క్షీణత కాదు, అది ప్రస్తుత వ్యవస్థను ప్రశ్నించే మార్పును కోరుకునే దశ అని వివరించారు. పేదరికాన్ని పూర్తిగా అంతరింపచేయడం కష్టమని, ప్రపంచ ఆర్థిక నిర్మాణంలో ఉన్న లోపాల వల్ల అది నిరంతరం పునరుత్పత్తి అవుతూనే ఉంటుందన్నారు. గ్లోబలైజేషన్ ప్రభావంతో వ్యక్తిగత స్వేచ్ఛ క్షీణిస్తుందన్నారు. నిజమైన స్వేచ్ఛ అంటే కేవలం రాజకీయ హక్కులు కాదు, ప్రతి వ్యక్తికి ఆర్థిక, సామాజిక, మానసిక స్వతంత్రత కలగడం. ఈ మూడు లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణం అవుతుందన్నారు. గ్లోబలైజేషన్ ప్రపంచాన్ని ఆర్థికంగా ఏకం చేసినప్పటికీ, సామాజికంగా, రాజకీయంగా, అసమానతలను మరింతగా పెంచిందన్నారు. ప్రపంచ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, సాధారణ ప్రజల ఆర్థిక స్వేచ్ఛ రోజు రోజుకీ తగ్గిపోతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని,గ్లోబల్ మార్కెట్ ఒత్తిడికి లోనుకాకుండానే ఆర్థిక విధానాలను రూపొందించుకోవాలని సూచించారు. మరో అతిథి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జ్ఞానం ఎప్పుడూ పంచుకున్నప్పుడే పెరుగుతుందన్నారు. ఒకరికి ఒకరు నేర్చుకోవడం, పరస్పర మేధో మార్పిడి సమాజ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు తమ మేధో పరిపక్వతను పెంపొందించుకోవడం, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు. భవిష్యత్తులో నాయకత్వం వహించాలంటే వినయంతో నేర్చుకోవడం, శ్రద్ధగా వినడం, పరిశీలనతో వ్యవహరించడం అత్యంత కీలకమన్నారు. ఒక మంచి మాట, ఒక స్ఫూర్తిదాయక ఆలోచన మన జీవితాన్ని సరైన దారిలో నడిపించగలదని ప్రేరణాత్మకంగా అన్నారు. అనంతరం అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదు

బాపట్ల,అక్టోబర్24,ప్రభాతవార్త: డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని తెలియని, లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బాపట్ల పట్టణంలోని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు వాటి పర్యవసానాలు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అతి సరళంగా అర్థమయ్యే విధంగా విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో నుండే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరస్తుల వ్యవహార శైలి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అయితే మరింత త్వరగా విషయ పరిజ్ఞానం పొందుతారని అందుకే జాతీయ హోం శాఖ వారు నిర్వహిస్తున్న జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంచుకోవడం జరిగిందన్నారు. నేరస్థులు సంప్రదాయ నేరాల నుండి సాంకేతిక నేరాలవైపు మారారని, ప్రస్తుత నూతన సాంకేతిక యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవన శైలిలో ఒక భాగం అయిపోయిందన్నారు. దాని ఉపయోగం విరివిగా పెరిగిందని, దీనినే అదునుగా చూసుకున్న సైబర్ నేరస్తులు అనేక మందిని తమ వలలో వేసుకొని వారి నేరావృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. వీరిలో బాధితులు అనేకమంది విద్యావంతులు, టెక్నాలజీ గురించి తెలిసిన వారే ఉండటం బాధాకరమన్నారు. సైబర్ నేరం జరిగిన గంటలో 1930 కి ఫోన్ చేయటం వలన ఫలితం ఉంటుందన్నారు., అంతకంటే ఆ సైబర్ నేరస్థుల వలలో పడకుండా అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ గారితో పాటు బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ డి. వెంకయ్య చౌదరి , ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు , బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు , ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ , బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు , సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్ గారు, 300 విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### -జాయింట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవత్సవ

కొల్లిపర,అక్టోబరు 24 ప్రభాతవార్త: రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని జాయింట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవత్సవ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర రైతు సేవా కేంద్రంలో ఆయన రైతులు..మండల స్థాయి అధికారులు..వ్యవసాయాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.మండలంలో ఎన్ని వేల ఎకరాలు వరిసాగు అవుతుందని వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని అడిగారు.దీంతో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అద్యక్షుడు కొండా కిషోర్‌రెడ్డి,జిల్లా నాయకులు వింతా వేణుగోపాలరెడ్డి..జనసేన నాయకులు కట్టా శ్రీహరిరెడి..రైతులు పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు గోతాలు ముందుగానే రైతులకు అందించాలని కోరారు.అదే విధంగా కాటా వేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెను వెంటనే లారీలకు లోడింగ్ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు కొనుగోలు స్లిప్పును అందజేయాలన్నారు.ధాన్యం నూర్పిళ్ళ సమయంలో వ్యవసాయ కార్యాలయాల ద్వారా సబ్సిడీపై ఒక్కో రైతుకు రెండు లార్పాలిన్ పట్టాలు అందించాలని కోరారు.గత ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని..ధాన్యం లోడు చేయటానికి గోతాలు కూడా ఇవ్వలేకపోయారని ఆరోపించారు.ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ రవాణా చేయటానికి ఎవరూ ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ధాన్యం తేమశాతాన్ని 17 నుంచి 22 శాతం వరకు ఉండేవిధంగా చూడాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్‌శ్రీవత్సవ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.ధాన్యాన్ని ఎవరైనా లారీలు..ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తే ఆ నగదు రైతుల ఖాతాలో జమచేయనున్నట్లు తెలిపారు.ధాన్యం రవాణా,గోతాలు విషయంలో ఈ ఏడాది ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని హామీఇచ్చారు.సమావేశంలో సివిల్ సప్లయర్స్ జిల్లా మేనేజర్ తులసి,జీడీసీఎంఎస్ జిల్లా మేనేజర్ హరిగోపాల్,తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ధ,మండల వ్యవసాయాధికారి ఎన్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## గ్రీవెన్స్ ద్వారా వచ్చిన ప్రతిధరఖాస్తును పరిశీలించాలి

కొల్లిపర,అక్టోబరు 24 ప్రభాతవార్త: గ్రీవెన్స్ ద్వారా వచ్చిన ప్రతిధరఖాస్తును పరిశీలించాలని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు.స్ధానిక తహశీల్ధార్ కార్యాలయంలో వీఆర్‌ఓలు..విలేజ్ సర్వేయర్లతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ కొత్త రేషన్‌కార్డు కోసం పెట్టుకున్న ప్రతి ధరఖాస్తును పరిశీలిం చాలన్నారు. మండలంలోని గ్రామాల ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూచుకోవాలన్నారు. విఆర్ఓలు. విలేజ్ సర్వేయర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిప్యూటి తహశీల్ధార్ రాజేష్,మండల సర్వేయర్ హరికృష్ణ,ఆర్‌ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ప్రమాదంపై అంబటి దిగ్భ్రాంతి



పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: కర్నూలు జిల్లా శివారు చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర సంఘటన తనను కలిచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. బస్సు ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్య అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని అంబటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు నాగుల చవితి వేడుక

### -నాగేంద్రస్వామి దేవాలయం వద్ద ఏర్పాట్లు -ఉదయం 3.30గంటల నుంచే స్వామివారి దర్శనం

### -ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలి-కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి

పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రాకకు తగ్గట్లుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి చెప్పారు. ఈ నెల 25వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట) వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేందుకు, స్వామి వారి పుట్టలో పాలు పోసేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, స్వామివారికి పొంగళ్ళు సమర్పించుకునేందుకు పొంగళ్ళ శాలను కూడా భక్తులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. జీబీసీరోడ్డుపై ఉన్న దేవాలయం కావడం వల్ల ఆర్‌అండ్‌బి, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించినట్లు చెప్పారు. వేకుజామున 3.30గంటల నుంచి స్వామివారి దర్శనం చేసుకొనేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఇతర దేవాలయాల నుంచి కూడా సిబ్బందిని ఇక్కడకు రప్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు కూడా నెట్టుకోకుండా, తోసుకోకుండా స్వామివారిని దర్శించుకునేందుకు దేవాలయం సిబ్బందికి సహకరించాలన్నారు.



## వేదిక్ బ్రాహ్మణసమాఖ్య కార్తీక వన సమారాధన బ్రోచర్ ఆవిష్కరణ

తెనాలి టౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): వేదిక్ బ్రాహ్మణ సేవాసమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన, ఆదివారం ఉదయం స్థానిక నాజరపేటలోని అనుగోలు వారి వీధిలోని,విద్యా శంకర భారతి నృసింహ సదనంలో, బ్రాహ్మణ కార్తీక సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్షులు అమ్మని సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం నృసింహ సదన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివారం ఉదయం పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని, సమాఖ్య ఆధ్వర్యంలో ద్వితీయ కార్తీక సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, సమారాధన కార్యక్రమానికి రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు వెలగలేటి గంగాధర్,ఆకెళ్ళ వెంకటనారాయణమూర్తి, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కోశాధికారి వివిఎస్ ఎస్వి ప్రసాద్,గుంటూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకరమంచి లలిత శాస్త్రి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు సమారాధన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో కుందేటి సుబ్రహ్మణ్యం దుబ్బా కౌండిన్య,సాయి,తిరుమల రావు,అనిల్ కుమార్, కామేశ్వరరావు,దుబ్బా కిరణ్ సాయి,మేడూరు శ్రీనివాస్ మూర్తి,ఆంజనేయులు, ఎల్లాప్రగడ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## హోమ్ కంపోస్ట్‌పై అవగాహన కార్యక్రమం

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): పురపాలక సంఘం ఆధ్వర్యంలో,పట్టణంలో హోమ్ కంపోస్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పరిధిలోని 22 మరియు 25 వార్డుల్లోని అపార్ట్మెంట్స్ నందు హోమ్ కంపోస్ట్ ఎలా తయారు చేయాలి,అనే దానిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ,ప్రతి ఇంట్లో వచ్చినటు వంటి చెత్త,ఆహార పదార్థాలతో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చని అపార్ట్మెంట్ ప్రజలకు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమం లో 22వ వార్డు కౌన్సిలర్ షేక్. మహబూబ్ బాష, 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య,మునిసిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు ,హెల్త్ ఆఫీసర్ మువ్వా ఏసుబాబు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది మరియు నాగరదీపికలు పాల్గొన్నారు.



## పోలియో దినోత్సవం సందర్భంగా చిత్రలేఖనం పోటీలు

తెనాలి టౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): వరల్డ్ పోలియో డే సందర్భంగా, శుక్రవారం రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో, పట్టణంలోని మారీస్ పేటలో గల నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హై స్కూల్ నందు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలను చిత్రలేఖనం ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్ నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో, ముఖ్య అతిథులుగా విచ్చేసిన అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు షేక్ కరిముల్లా,విజేతలకు బహుమతులు అందజేశారు. జూనియర్ విభాగంలో, మరియు సీనియర్ విభాగాలలో ఈ పోటీలు నిర్వహించారు.అనంతరం వరల్డ్ పోలియో డే సందర్భంగా, స్కూలు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, రోటరీ సభ్యులు రోటరీ క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, రోటరీ అమరావతి రీజన్ జాయింట్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నం, కొల్లి రాజేంద్రప్రసాద్, మహమ్మద్ రఫీ తదితరులు పోలియో ర్యాలీలో పాల్గొన్నారు.అదేవిధంగా శుక్రవారం పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలియో మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.





## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): విద్యుత్ లైన్లకు అడ్డుగాఉన్న చెట్లకొమ్మలు తొలగించుట మరియు 11కేవి విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిర్వహించుటకై,అక్టోబర్ 25శనివారం,ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎపిసిపిడిసిఎల్, అసిస్టెంట్ ఇంజనీర్ బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.తెనాలి పట్టణం, బుర్రిపాలెం రోడ్డు,గాంధీచౌక్,శివాజీ చౌక్, కవిరాజాపార్క్ రోడ్డు,నందులపేట,యడ్లపాటి వెంకట్రావు రోడ్డు ప్రాంతాల్లో,విద్యుత్ మరమ్మత్తులు దృష్ట్యా,విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని,కావున వినియోగదారులు, విద్యుత్ శాఖవారికి సహకరించవలసిందిగా, అయన కోరారు.

## డేటాసెంటర్‌పై జగన్ మతిభ్రమించిన వ్యాఖ్యలు: తెదేపా విమర్శ

తెనాలి టౌన్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): విశాఖలోని డేటా సెంటర్ తన హయాంలోనే రూపుదిద్దుతుందని మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వాస్తవాలు వివరించాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి.ఖుద్దూస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు మాట్లాడటం జగన్కు వెన్నతో పెట్టిన విద్య అని,గూగుల్, ఆదాని రాష్ట్రానికి తానే తీసుకువచ్చానని ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నాడని, గురువారం వైసీపీ కార్యాలయంలో జగన్ విలేకరుల సమావేశం దాదాపు రెండు గంటలు నిర్వహించి అన్ని అసత్యాలే పలికాడని, తన హయాంలో జరిగిన నకిలీ మద్యం తయారీ కుంభకోణాన్ని కూటమి ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. నకిలీ మద్యం తయారీలో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించడమే కాకుండా నిందితులని అరెస్టు చేయటానికి,పార్టీ నుంచి బహిష్కరించడానికి కూడా వెనుకాడలేదని,ఆ రకమైన చర్యలను మీ ప్రభుత్వ హయాంలో తీసుకున్నారా? అంటూ ఖుద్దూస్ తీవ్రంగా విమర్శించారు.ఒకవైపు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం తీవ్రంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వంపై జగన్ బురదజల్లే కార్యక్రమం చేస్తున్నాడని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, ఆయన హెచ్చరిం చారు. రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్, కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి,పార్టీ సీనియర్ నాయకులు అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,ముళ్ళపూడి వెంకట్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ,ఉపాధ్యక్షుడు సుభాష్ బాబు,పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈక్రాప్ నమోదుకు నేటి వరకు గడువు



తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్ 24 (ప్రభాతవార్త): మండల పరిధిలోని రైతులు,కౌలు రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవడానికి శనివారం వరకే గడువు ఉందని మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఒక్క రోజుతోనే గడువు ముగుస్తున్నందున,రైతులు తమ సమీపంలోని రైతు భరోసా కేంద్రాలకువెళ్లి తగిన వివరాలతో పంట నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవడం వల్ల ప్రభుత్వం నుండి అవసరమైన రాయితీలు, త్వరలో ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉపయోగపడుతుందని ఆయన సూచించారు.

## మానవ సేవే మాధవ సేవ: తిరుమలశెట్టి ఉమాశంకర్



పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ముందుకు సాగుతుందని సంస్థ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో మందికి రక్తదానాలు చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేసి సమాజానికి సేవ చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు చేసే సేవనే తాము భగవంతుని సేవగా భావిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నిడుబ్రోలు ఎనిమిదోవార్డులో ఓ వృద్ధురాలు రావులమ్మ గత కొన్నేళ్ళుగా వంట చేసుకునేందుకు గ్యాస్ సిలిండ్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన తాము ఆమెకు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఆర్టీసి బస్టాండ్ ఎదురు ఉన్న ఫ్రెండ్స్ టీ ప్యాలెస్ యాజమాన్యంతో సంప్రదించగా వారు స్పందించి రావులమ్మకు గ్యాస్ సిలిండర్‌తోపాటు ఉండే పొయ్యిను బహూకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్‌తోపాటు కోశాధికారి చిలకపాటి సింహాద్రి తదితరులున్నారు.

## వాహనాలకు రక్షణ ఎక్కడ..?

పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్టీసి బస్సు డీపో వద్ద ఉన్న పార్కింగ్‌లో వాహనాలను పార్కింగ్ చేస్తే కష్టాలు తప్పవని పలువురు వాహనదారులు చెప్తున్నారు. పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న సంబంధిత వ్యక్తులు అందుకు సంబంధించిన భద్రతను కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇక్కడ పార్కింగ్ చేసే వాహనాలు ఎండ, వానలో తడిసి పాడైపోతున్నట్లు పలువురువాహనదారులు చెప్తున్నారు. మోకాలు లోతు వర్షపునీటిలో వాహనాలు ఉండి పోవడంతో అవి స్టార్ట్ అవడం కూడా కష్టంగా ఉందంటున్నారు. పార్కింగ్ ఫీజు వసూలు చేయడమే కాదు...అందుకు తగ్గట్లుగా రక్షణ కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు.



# 'మోగ్లీ' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా సాంగ్ ఈవెంట్‌లో కీరవాణి

రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్, సందీప్ రాజ్, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మోగ్లీ 2025 ఫస్ట్ సింగిల్ సయ్యారే రిలీజ్‌బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సయ్యారేను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. కాల భైరవ అందమైన ఆర్కెస్ట్రేషన్‌తో అద్భుతమైన ట్యూన్ ను కంపోజ్ చేశారు. ఆస్కార్ విన్నర్ చంద్ర బోస్ హార్ట్ టచ్చింగ్ లిరిక్స్ అందించారు. ఈ పాట చెవిటి, మూగ అమ్మాయి, సౌండ్ నిరోధించే డివైజ్ ని ధరించి తన వినికిడి సామర్థ్యాన్ని త్యాగం చేయడానికి నిర్ణయించుకున్న అబ్బాయి చుట్టూ తిరుగుతుంది. ఎమోషనల్ అతను ఆమెకు ఒక లేఖ రాస్తాడు, ఆమెను ప్రేమిస్తానని ప్రామిస్ చేస్తాడు. ఐశ్వర్య దారురితో కలసి కాల భైరవ స్వయంగా ఈ పాటకు సోల్ ఫుల్ వోకల్స్ అందించాడు. రోషన్ కనకాల మెచ్యూర్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్‌తో అతని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఎట్రాక్టివ్‌గా వుంది. అద్భుతమైన కంపోజిషన్,




అర్థవంతమైన సాహిత్యం, సోల్‌ఫుల్ వోకల్స్‌తో సయ్యారే సాంగ్ సినిమా మ్యూజిక్ జర్నీకి పర్ఫెక్ట్ బిగినింగ్. ఈ సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటించగా, హర్ష చెముడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. స్క్రీన్ ప్లేను రామమారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్‌గా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మోగ్లీ 2025 డిసెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్‌లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి మాట్లాడుతూ, కలర్ ఫోటో తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న సందీప్‌కి శుభాకాంక్షలు. విశ్వప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి సుమతో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ఆశీర్వదించ డానికి వచ్చాను. సయ్యారే పాట చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, . రోషన్ తొలి సినిమా బబుల్ గమ్ మేం ప్రజెంట్ చేశాము. ఆ సమయంలోనే రోషన్ తో కలిసి మరో ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాము. ఈ సినిమా చాలా పెద్ద స్పాన్‌వుంటుంది. కంట్రోల్ బడ్జెట్లో క్వాలిటీ ఏమాత్రం మిస్ అవకుండా పెద్ద స్పాన్‌లో తీసిన సినిమా ఇది. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉండే లవ్ స్టోరీ ఇది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, మీడియా మిత్రులకు నమస్కారం. మా ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీరవాణికి ధన్యవాదాలు. ఆయన మా సాంగ్‌ని లంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విశ్వ ప్రసాద్‌ఈ సినిమాని ఎక్కడ తగ్గకుండా చాలా ఘనంగా నిర్మించారు. మాకు సపోర్ట్ చేసిన ఆయనకి కృతజ్ఞతలు. కాలభైరవ ఈ పాటని చాలా ప్రేమతో కసితో చేశాడు. సందీప్ కాలభైరవ కాంబినేషన్ ఐదేళ్ల తర్వాత వస్తుంది. .చంద్రబోస్ తన లిరిక్స్ తో సినిమాకి పాటకి ప్రాణం పోశారు. సందీప్ అద్భుతంగా తీశారు. సాక్షి చాలా నేచురల్‌గా పెర్ఫామ్ చేసింది. హర్ష నేను మా ఇద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా ఉండబోతుంది. ఈ సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసిన బండి సరోజ్‌కి ధన్యవాదాలు. డిసెంబర్ 12న సినిమా రిలీజ్ అవుతుంది. మీరు అంతా సినిమాని ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ, మీ అందరిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా ఫస్ట్ సినిమా. నా లైఫ్ లో మెమొరబుల్ డే. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. సయ్యారే పాట నా మనసుకు చాలా దగ్గర అయింది. మా డైరెక్టర్‌కి, నిర్మాత విశ్వప్రసాద్‌కి హీరో రోషన్‌కి థాంక్యూ సో మచ్.




# 'అఖండ2' బ్లాస్టింగ్ రోర్.. మరో గ్లింప్స్ రిలీజ్

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ద్వారా లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేసిన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేయడానికి మేకర్స్ అఖండ 2: బ్లాస్టింగ్ రోర్ టైటిల్ తో మరో ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియోలో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో హైవోల్టేజ్ యాక్షన్‌తో అదరగొట్టారు. బోయపాటి శ్రీను తన సిగ్నేచర్ స్టైల్‌లో బాలయ్యని లార్జర్ దెన్ లైఫ్ మూమెంట్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలయ్య గర్జన సింహంలా వినిపించగా, ఆయన డైలాగ్ డెలివరీ, యాక్షన్ బ్లాక్స్ అదిరి పోయాయి. చివర్లో



ఆయనకాలు మోపగానే గుర్రాలు భయంతో దూకడం పక్కా మాస్ ఎలివేషన్. "సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్ బంప్స్ తెప్పించింది. రామ్‌లక్ష్మణ్ మాస్టర్‌ల యాక్షన్ కొరియోగ్రఫీ అద్భుతంగా ఉండగా, ఎస్.థమన్ అందించిన బిజిఎమ్ పవర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో వున్నాయి. ఈ కొత్త టీజర్‌తో, అఖండ 2: తాండవం కోసం అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, సంతోష్‌సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. పవర్ ఫుల్ టీం, భారీ అంచనాలతో రూపొందుతున్న 'అఖండ 2:తాండవం' డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజాగా అలరించబోతోంది. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రాసాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంటబ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డిఓపి: ది రాంప్రసాద్, సంతోష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పిఆర్‌ఓ వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో .

## 'సంతాన ప్రాప్తిరస్తు' చాందినీ చౌదరి బర్త్‌డే పోస్టర్ రిలీజ్



యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ నుంచి యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి బర్త్ డే పోస్టర్ రిలీజ్, నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమాకలర్ ఫోటో, గామి వంటి పలు హిట్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి. ఆమె హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కల్యాణి ఒరుగంటి అనే క్యారెక్టర్ లో చాందినీ ఆకట్టుకోనుంది. ఈరోజు చాందినీ చౌదరి పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే విశెస్ చెబుతూ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పెళ్లి కూతురిగా ముస్తాబైన చాందినీ స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విక్రాంత్ హీరోగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెలకిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్‌గోమటం, మురళీధర్‌గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్‌కుమార్, సత్యకృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్‌గీల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్ డైరెక్టర్: సంజీవ్‌రెడ్డి ప్రొడ్యూసర్స్ మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విహరిప్రసాద్ రెడ్డిస్టోరీ, స్క్రీన్ ప్లే సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్, మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అజయ్ అరసాద ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ, మహిరెడ్డి పండుగుల డైలాగ్స్ కల్యాణ్ రాఘవ్‌కొరియోగ్రాఫర్ లక్ష్మీ కాళహస్తి కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ శివకుమార్ మచ్చడిజిటల్ హౌస్‌ఫుల్ డిజిటల్ మార్కెటింగ్, ప్రమోషన్స్ కన్సల్టెంట్, విష్ణు కోమల్ల, లిరికల్ కంపోజిషన్ రైట్ క్లిక్ స్టూడియో.

# శ్రీలంకలో 'పెద్ది' సాంగ్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీకపూర్ 'పెద్ది' శ్రీలంకలో సాంగ్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్నాయి. తాజాగా రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, యూనిట్ సభ్యులు నెక్స్ షెడ్యూల్ కోసం శ్రీలంకకు బయలుదేరారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో అందమైన ప్రదేశాల్లో రామ్ చరణ్ – జాన్వీ కపూర్‌లపై ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్. రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. బుచ్చిబాబు సానా అత్యంత ప్రెస్టీజియస్ తెరకెకిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్‌ను పూర్తిగా కొత్త లుక్‌లో, ఇప్పటివరకూ ఎన్నడూ చూడని గెటప్‌లతో ప్రజెంట్ చేస్తున్నారు. రామ్‌చరణ్ ఈ పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్స్ అవుతూ హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, జగపతిబాబు, దివ్యేందు శర్మా ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. టాప్ టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ ఆర్.రత్నవేలు, నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్, పెద్ది చిత్రం 2026 మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

తారాగణం: గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ

సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన

సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్: వృద్ధి సినిమాస్

నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సహ నిర్మాత ఇషాన్ సక్సేనా, సంగీతం: ఏఆర్ రెహమాన్ డిఓపి: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్‌మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్‌ఓ: వంశీశేఖర్ .



# 'స్కై' సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'స్కై'సినిమా నుంచి 'పోయేకాలం నీకు' లిరికల్ సాంగ్ రిలీజ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న "స్కై" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'పోయేకాలం నీకు..' అనే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు పృథ్వీ పెరిచెర్ల లిరిక్స్ రాయగా, యదు కృష్ణన్, వల్లవన్ పాడారు. శివప్రసాద్ క్యాచీ ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'పోయేకాలం నీకు..' పాట ఎలా ఉందో చూస్తే 'పోయేకాలం నీకు ముందుందని చెబుతుంటే, సచ్చిపోతున్నారు వినవే వినను అంటుంటే, రాంగే రైటై పోదని చెబుతూ నేను ఉంటున్నా, రైటే రైటంటు వేగంగా నువ్వు పోతున్నావ్, నీకోసం పోరి వస్తుంటే పో పో పొమ్మని తరిమేశావ్, చాల్లే నీకు నా గొడవే, ఎందుకు లే నన్ను వదిలేసెయ్. అంటూ సాగుతుందీ పాట. "స్కై" చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'తపనే తెలుపగ.' సాంగ్ ప్రేక్షకాదరణ పొంది మిలియన్ వ్యూస్ రీచ్ అయింది, ఇప్పుడు ఈ పోయేకాలం నీకు.. సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని మేకర్స్ బావిస్తున్నారు. నటీనటులు మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ భారతి, రాకేశ్ మాస్టర్, ఎంఎస్, కేఎల్ కే మణి బమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్ వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ స్క్రీన్ ప్లే, డైరెక్షన్ పృథ్వీ పెరిచెర్ల డీవోపీ రసూల్ ఎల్లోర్ తదితరులు.

# త్వరలో ట్విన్స్‌కు జన్మనివ్వనున్న రామ్‌చరణ్ దంపతులు..



రామ్ చరణ్, ఉపాసన కామినేని కొణిదెల వారి జీవితంలో మరో అందమైన అధ్యాయాన్ని ఆరంభించారు. ఈ జంట రెండోసారి తల్లిదండ్రులు కానున్నారు. త్వరలో ట్విన్స్‌కు (కవలలు) జన్మనివ్వనున్నారు. ఒక క్యూట్ వీడియోను పోస్ట్ చేసిన ఉపాసన.. ఈ దీపావళి మా జీవితంలో డబుల్ సెలబ్రేషన్, డబుల్ లవ్, డబుల్ బ్లెసింగ్స్‌తో ఆనందాన్ని రెట్టింపు చేసిందని ఈ గుడ్‌న్యూస్‌ను షేర్ చేశారు. ఉపాసన బేబీషవర్ వేడుక అద్భుతంగా జరిగింది. ప్రేమ, ఆనందం, కుటుంబ స్నేహం నిండిన ఆ క్షణాలు మెమరబుల్‌గా నిలిచాయి. బేబీ షవర్ వేడుక కుటుంబం, స్నేహితులు, సన్నిహిత వాతావరణంలో కన్నుల పండగలా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వరుణ్ తేజ్ వంటి ప్రముఖులు ఈ వేడుకకు హాజరై తమ ఆశీర్వాదాలను అందించారు. ఉపాసన, రామ్‌చరణ్ కూమార్తె క్లిన్ కారా కొణిదెల జూన్ 20,2023న జన్మించింది. ఇది వారి జీవితాల్లో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆమె పుట్టినప్పటి నుండి ఈ జంట తల్లిదండ్రుల గురించి, అది వారి బంధాన్ని ఎలా మరింతగా పెంచిందో, వారి జీవితాలకు కొత్త అర్థాన్ని జోడించిందో చెప్పారు. ఇప్పుడు కవలలు రాబోతున్నందున ఈ జంట తమ కుటుంబంలోకి ఇద్దరు కొత్త సభ్యులను స్వాగతించడానికి ఉత్సాహంగా ఉన్నారు. అభిమానులు కూడా ఈ కొత్త సంతోషాన్ని ఎంతో ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు.

# ప్రొడక్షన్ నం.3లో హీరోయిన్‌గా నయన సారిక




కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, యదునాథ్ మారుతీ రావు, సుమంత్ నాయుడు .

ప్రొడక్షన్ నంబర్ 3 లో హీరోయిన్‌గా నయన్ సారిక

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో క్రేజీ ఎంటర్టైనర్ చేస్తున్నారు.

ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తుండగా హేమ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి,రామాచారి ఎంసహ నిర్మాతలు.

ఈ చిత్రం సక్సెస్ ఫుల్ హీరో శ్రీవిష్ణు సరసన నయన్‌సారిక హీరోయిన్‌గా నటించనున్నారని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆమెకు బర్త్ డే విషెష్ అందిస్తూ ఒక స్పెషల్ వీడియోని రివిల్ చేశారు. ఈ వీడియో చాలా ఎంటర్టైనింగ్‌గా వుంది.

ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగనుంది. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో శ్రీవిష్ణు హిలేరియస్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. తన సిగ్నేచర్ చార్మ్‌తో అలరించనున్నారు.

ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు. స్టార్ టెక్నిషియన్స్ ఈసినిమాని పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్, డీవోపీ కాగా రథన్ సంగీతం సమకూరుస్తారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు.

తారాగణం: శ్రీవిష్ణు, నయన్ సారిక, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని, సాంకేతిక సిబ్బంది:

రచన, దర్శకత్వం: యదునాథ్, మారుతీరావు,

ప్రొడక్షన్ హౌస్: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్, నిర్మాత: సుమంత్ నాయుడు

జి.సహనిర్మాతలు: సుబ్రమణ్యం నాయుడు. జి.రామాచారి ఎం

డీవోపీ: సాయి శ్రీరామ్,

సంగీతం: రథన్, ఆర్ట్ డైరెక్టర్: ఎ.రామాంజనేయులు, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కొరియోగ్రఫీ: భాను మాస్టర్

పీఆర్వో: వంశీశేఖర్.

## రష్యాపై ఆంక్షల ఎఫెక్ట్..
# భారీగా పెరిగిన సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు



**మాస్కో, అక్టోబరు 24:** రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరగడం గమనార్హం. మధ్య ప్రాచ్యం-చైనా మార్గంలో ఈ ట్యాంకర్ల ఛార్జీలు ఒక్కరోజే 16 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌లపై ఆంక్షలను విధిస్తున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ బుధవారం ప్రకటించారు. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని ఈ కంపెనీలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో డిమాండ్‌కు అనుగుణంగా చమురు దిగుమతి కోసం మధ్యప్రాచ్యం వైపు చూస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యం-చైనా మార్గంలో త్వరలో ముగియనున్న ఫ్రీట్ అగ్రిమెంట్లకు సంబంధించి సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు గురువారం 16 శాతం పెరిగినట్లు బాల్టిక్ ఎక్స్ఛేంజీ డేటా వెల్లడించింది. ట్యాంకర్ల ఛార్జీలు ఈ స్థాయిలోకి రావడం 2023 తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. డిసెంబరు కాంట్రాక్టులకు సంబంధించిన ఛార్జీలు కూడా దాదాపు 13 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. రష్యా కంపెనీలు, వాటికి అనుబంధంగా పనిచేసే డజన్ల కొద్దీ కంపెనీలపైనా ఆంక్షలు అమలవుతాయని అమెరికా స్పష్టం చేసింది. అటు ఇయు కూడా ఆర్థిక ఆంక్షలు విధించింది. ఇవన్నీ నవంబరు 21వ తేదీ నుంచి అమలులోకి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ డేటా ప్రకారం.. రష్యా ఆగస్టులో ప్రతి రోజు 7.3 మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని ఎగుమతి చేసింది. ప్రపంచ ముడిచమురు, రిఫైన్డ్ ఇంధన వినియోగంలో ఇది దాదాపు 7 శాతానికి సమానం కావడం గమనార్హం.

# పాకిస్థాన్‌పై తాలిబన్ల వాటర్‌వార్!
## కాబూల్ నదిపై భారీ డ్యామ్ నిర్మాణానికి ప్రణాళికలు



**కాబూల్, అక్టోబరు 24:** భారత్‌తో జల వివాదాలతో ఇప్పటికే సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మౌల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అ ఫ్ఘానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్ తర్వాత, ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుందని లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. పాకిస్థాన్‌లో దీనిని చిత్రాల్ నది అని పిలుస్తారు. కాబూల్ నది ఆఫ్ఘన్‌పాక్ మధ్య ప్రవహించే అతిపెద్ద నది. ఇది చివరకు అటోక్ వద్ద సింధు నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. భారత్‌తో స్నేహం.. పాక్‌తో కయ్యం2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాలిబన్లు "జల సార్వభౌమత్వం"పై ప్రత్యేక దృష్టి సారించారు.


కార్మిక రాజ్య భీమా సంస్థ
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
कर्मचारी राज्य बीमा निगम
(श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार)
Employees' State Insurance Corporation
(Ministry of Labour & Employment, Govt. of India)
क.रा.बी.नि. E.S.I.C.

ప్రాంతీయ కార్యాలయం/क्षेत्रीय कार्यालय /Regional Office
ఈ ఎస్ ఐ రోడ్డు, గుణదల, విజయవాడ – 520 004
ईएसआइ रोड, गुणदला, विजयवाड़ा–520 004
ESI Road, Gunadala, Vijayawada-520 004
Telephone: 0866-2453498
e-mail : rd-andhrapradesh@esic.nic.in

**ఇ.ఎస్.ఐ.సి. SPREE పథకం-2025**
**ప్రత్యేక రిజిస్ట్రేషన్ విండో**
**1 జూలై 2025 – 31 డిసెంబర్ 2025**

**యజమానులకు గమనిక**

ESI చట్టం, 1948 కింద యజమానులు మరియు ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రమోషన్ కోసం ESI కార్పొరేషన్ SPREE పథకం-2025ను ప్రారంభించింది. ESI చట్టం కింద కవరేజ్ అర్హత కలిగి ఇప్పటివరకు నమోదు చేసుకోని యజమానులు మరియు కవరేజ్ అర్హత కలిగిన ఉద్యోగులను నమోదు చేయని నమోదిత యజమానులు 31.12.2025 కు ముందు తమను తాము నమోదు చేసుకుని తమ ఉద్యోగులను నమోదు చేసుకోవాలని మరియు పథకం కింద అందించబడిన క్రింది ప్రయోజనాలను పొందాలని అభ్యర్థన.

**కీలక ప్రయోజనాలు**

- యజమాని ప్రకటించిన తేదీ నుండి రిజిస్ట్రేషన్ చెల్లుబాటు అవుతుంది.
- రిజిస్ట్రేషన్ కు ముందు కాలానికి ఎటువంటి చందా లేదా ప్రయోజనం వర్తించదు.
- రిజిస్ట్రేషన్ కు ముందు కాలానికి ఎటువంటి తనిఖీ లేదా డిమాండ్ చేయబడదు.
- పాత కాలానికి సంబంధించి ఏ రకమైన జరిమానాలు లేవు.
- చట్టపరమైన అడ్డంకులు లేవు.

**ఎలా నమోదు చేసుకోవాలి**

సందర్శించండి:- ESIC పోర్టల్ : www.esic.gov.in లేదా MCA పోర్టల్: www.mca.gov.in
లేదా శ్రమ సువిధ పోర్టల్: www.shramsuvidha.gov.in

యజమానులకు మనశ్శాంతి, ఉద్యోగులకు రక్షణ




పాట్నా, అక్టోబరు 24

# ఎన్డీయే రికార్డు బ్రేక్ విజయం పక్కా

**- ఆర్‌జెడి పాలనలో శాంతిభద్రతలు కరవు - ఆ కూటమి ముఖ్యనేతలంతా బెయిల్‌పై వచ్చిన వ్యక్తులే - త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి - యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించాం - బీహార్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ - సమస్తిపూర్‌లో కర్పూరీ ఠాకూర్‌కు ప్రధాని నివాళి**

**పాట్నా, అక్టోబరు 24:** ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డిఏ కూటమి విజయం బీహార్‌లో అన్ని ఎన్నికల రికార్డ్‌ను బ్రేక్ చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రతిపక్ష ఇండియా కూటమికి బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పట్టుకొని తిరుగుతున్న నేతలే దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విపక్ష ఆర్‌జెడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఆర్‌జెడి పాలనలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని, దోపిడీ, కిడ్నాప్, హత్యలు వంటివి విపరీతంగా జరిగాయని విమర్శించారు. ఇది రాష్ట్రంలోని తరాలను నాశనం చేసిందని వ్యాఖ్యానించారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు తమ కుటుంబాల రాజకీయ భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచిస్తాయని అన్నారు. వేల కోట్ల స్కామ్‌లు చేసి బెయిల్‌పై బయట తిరుగుతున్న ఆర్‌జెడి, కాంగ్రెస్ నేతలు కూడా భారతరత్న కర్పూరీ ఠాకూర్ లాంటి మహనీయుడి బిరుదును పొందాలని తాపత్రయ పడుతున్నారని మోడీ విమర్శించారు. శుక్రవారం బీహార్‌లోని సమస్తీపూర్‌లోని జరిగిన ఎన్‌డీఏ కూటమి ప్రచార ర్యాలీలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేయమని ప్రధానమంత్రి కోరారు. దీంతో అందరూ ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేసి చూపించారు. ప్రజలందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అక్కర్లేదని మోడీ వ్యాఖ్యానించారు. తద్వారా ఆర్‌జెడి పార్టీ లాంతరు గుర్తుపై సెటైర్స్ వేశారు. '2005 అక్టోబరులో జంగిల్ రాజ్ నుంచి బీహార్‌కు విముక్తి లభించింది. నితీశ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఏ సర్కారు ఏర్పాటైంది. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్– ఆర్‌జెడి కూటమి పాలన ఉండేది. నాటి కేంద్ర ప్రభుత్వం నితీశ్ కుమార్ మార్గంలో చాలా అడ్డంకులను క్రియేట్ చేసింది. అయినప్పటికీ బలమైన సంకల్పంతో నితీశ్ ముందుకు సాగారు. బీహారీలకు సుపరిపాలన అందించారు. నితీశ్ కుమార్‌కు అనుకూలంగా ఓట్లు వేశారనే అక్కసుతో, నాటి కేంద్ర సర్కారులో ఉన్న ఆర్‌జెడి పార్టీ బీహారీలపై ప్రతీకారాన్ని తీర్చుకుంది" అని ప్రధాని మోడీ మండిపడ్డారు. అలాగే వారి పాలనలో నక్సలిజం, ఉగ్రవాదం కూడా పెరిగిపోయిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత నక్సలిజాన్ని విచ్ఛిన్నం చేశామని, త్వరలో దేశం మొత్తం మవోయిస్టు, ఉగ్రవాదం నుంచి విముక్తి పొందుతుందని హామీ ఇచ్చారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక మావోయిజం వెన్ను విరిచాం. త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి లభిస్తుంది. ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. "పేదలు, దళితులు, మహా దళితులు, బీసిలు, ఇబిసిలకు మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. జనరల్ కేటగిరీలోని పేదలకూ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే కీలకమైన నిర్ణయాన్ని మా ప్రభుత్వమే తీసుకుంది. మరో పదేళ్ల పాటు ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను పొడిగించింది కూడా మా ప్రభుత్వమే. పేదల కోసం దేశంలో మేం కొత్త ఉపాధి అవకాశాలను క్రియేట్ చేశాం" అని ప్రధాని మోడీ వివరించారు. ఇండియా కూటమితో పొత్తు పెట్టుకోవడం తాను చేసిన అతి పెద్ద పొరపాటని, ఆలస్యంగా ఆ తప్పును గ్రహించానని బీహార్ సిఎం నితీశ్ కుమార్ అన్నారు. సమస్తిపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితీశ్ ఆర్‌జెడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్‌జెడి ప్రభుత్వం తమ హయాంలో ముఖ్యంగా లాలూ, రబ్రీదేవి పాలనలో బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఉదార సహాయంతో బీహార్ పురోగతి సాధిస్తోందని నితీశ్ ఉద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎన్‌డిఏకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.




## తమిళనాడులోనూ 'సర్' నిర్వహిస్తాం!
### వారంలో ప్రారంభిస్తామని హైకోర్టుకు నివేదన

**చెన్నై, అక్టోబరు 24:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ ఖండించింది. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది.

# మైనార్టీ తీరిన తర్వాత ఆస్తి విక్రయాలు తిరస్కరించే హక్కులుంటాయ్!
## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** భారత దేశంలో ఆస్తి హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ఒక సంచలనాత్మక తీర్పును వెలువరించింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి పేరు మీద ఉన్న ఆస్తులను తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అమ్మినా లేదా ఎవరి పేరుమీదకైనా బదిలీ చేసినా ఆ మైనర్లు తమకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఆ లావాదేవీలను ఎటువంటి ముందస్తు దావా లేకుండానే కోర్టులో సవాలు చేయవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమకు తెలియకుండా జరిగిన ఆస్తి లావాదేవీల విషయంలో మేజర్లుగా మారిన మైనర్లు ఆ ఆస్తులపై స్పష్టమైన చర్యలు తీసుకోవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. వారు గతంలో జరిగిన లావాదేవీలను రద్దు కూడా చేయవచ్చని చెప్పింది. లేదా తిరిగి తమ పేరు మీదకు బదిలీ చేయించుకోవచ్చు అని తీర్పులో వివరించింది. ఈ మేరకు కర్ణాటకకు చెందిన కేఎస్ శివప్ప వర్సెస్ కే నీలమ్మ కేసులో విచారణ జరిపిన జస్టిస్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కీలకమైన తీర్పును వెలువరించింది. కర్ణాటకలోని శామనూరు గ్రామానికి చెందిన రుద్రప్ప 1971లో తన ముగ్గురు మైనర్ కుమారులు అయిన మహా రుద్రప్ప, బసవరాజ్, మంగేశప్ప పేర్లమీద కొంత ఆస్తి (ప్లాట్‌లు) కొనుగోలు చేశారు. అయితే కోర్టు అనుమతి లేకుండానే రుద్రప్ప తన మైనర్ కుమారుల పేరు మీద ఉన్న ఆ ప్లాట్‌లను ఇతరులకు విక్రయించారు. అయితే రుద్రప్ప కుమారులు పెద్దవారైన తర్వాత (18 ఏళ్లు దాటాక) వారు ఆ ప్లాట్‌లను శివప్పకు విక్ర యించారు. అంతకుముందే తండ్రి రుద్రప్ప వద్ద ఆ ప్లాట్‌లను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ ఆస్తి తమకే చెందుతుందని పేర్కొనడంతో వివాదం మొదలైంది. ఈ వివాదం కింది కోర్టుల్లో నడిచినప్పుడు తండ్రి జరిపిన పాత విక్రయాలను రద్దు చేయడానికి కుమారులు ముందుగా కోర్టులో దావా వేయాలని తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈ కేసు సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం క్రింది కోర్టుల తీర్పుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో రుద్రప్ప కుమారులు ప్రత్యేకంగా దావా వేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి సంరక్షకులు జరిపిన అమ్మకాన్ని వారు మేజర్లుగా మారిన తరువాత నేరుగా తిరస్కరించవచ్చని పేర్కొంది.

# 112 ఔషధ నమూనాల్లో నాణ్యత లేమి
## సిడిఎస్‌సిఒ విశ్లేషణలో వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలో ఔషధాల నాణ్యత, భద్రతపై సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ( సీడీఎస్‌సీఓ ) చేపట్టిన నెలవారీ సమీక్షలో తీవ్రమైన లోపాలు బయటికి రావడం తీవ్ర ఆందోళనలు రేకెత్తిం చింది. సెప్టెంబర్ నెలకు సంబంధించిన నాణ్య తా సమీక్షలో దేశంలోని 112 ఔషధ నమూ నాలు నాణ్యత ప్రమాణాలకు సరిపోవని తేల గా ఒక దగ్గు సిరప్ నమూనాను ఏకంగా నకిలీది అని గుర్తించడం కలకలం రేపుతోంది. ఇక ఈ జాబితాలో నిత్యం చిన్న చిన్న వాటికి మనం వేసుకునే సాధారణ మందులు కూడా ఉండటంతో జనం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోట్ ప్రకారం మొత్తం 112 నమూనాల్లో 52 నమూనాలను కేంద్ర ఔషధ ప్రయోగశాలలు.. మిగిలిన 60 నమూనాలను రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాలలు గుర్తించా యని తెలుస్తోంది. ఈ జాబితాలో పారాసి టమాల్, పెంటాప్రజోల్, మల్టీవిటమిన్ సప్లి మెంట్లు వంటి అనేక రకాల మందులు ఉండటం గమనార్హం. మరోవైపు ఇటీవల మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చిన్నారుల దగ్గు సిరప్‌ల కారణంగా చాలా మంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన వేళ తాజాగా ఛత్తీస గఢ్‌లోని రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాల బెస్ట్ కాఫ్ అనే దగ్గు సిరప్ నమూనాను నకిలీగా సీడీఎస్‌సీఓ గుర్తించింది. ఈఫార్మసీ ప్లాట్‌ఫామ్ లలో ఈ బెస్ట్ కాఫ్ సిరప్‌ను బెస్టోకెమ్ ఫార్ములేషన్స్ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీ తయారు చేసిన ఫెనిలెఫ్రిన్, క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, డెక్స్ట్రో మెథార్ఫాన్ హైడ్రోబ్రోమైడ్‌ల ఫార్ములేషన్‌గా పేర్కొన్నారు. లేబుల్‌పై ఉన్న దాని ప్రకారం ఈ సిరప్ అసలు తయారీదారు మాత్రం తాము ఆ బ్యాచ్‌ను తయారు చేయలేదని తేల్చి చెప్పడంతో అది నకిలీదని తేలింది. కల్తీ దగ్గుమందుతో ఇప్పటికే పిల్లల మృతి ప్రస్తుతం ఈ నకిలీ మెడిసిన్‌పై దర్యాప్తు జరుగుతున్నప్పటికీ డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ చట్టం 1940 ప్రకారం ఒక ఔషధం మరొక ఔషధం పేరుతో తయారు చేయబడి ప్రజలను మోసగించే విధంగా ఉంటే అది నకిలీగా పరిగణిస్తారు. అయితే ఇటీవల మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ కారణంగా 24 మంది పిల్లలు మరణించగా దానికి పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఈ నకిలీ సిరప్ వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఇక ఈ కోల్డ్‌రిఫ్ సిరప్‌లో ఔషధ ప్రమాణాల ప్రకారం 0.1 శాతం మాత్రమే ఉండాల్సిన డైథైలీన్ గ్లైకాల్ అనే విషపూరిత ద్రావకం ఏకంగా 48.6 శాతం ఉన్నట్లు కనుగొన్నారు.





pnb Housing Finance Limited
Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001.
ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
విజయవాడ బ్రాంచి : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, #39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయులు జ్యూయలర్స్ పైన, ఎం.జి. రోడ్, విజయవాడ - 520010

తెలియజేసిన సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు, రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో అటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| రుణ అకౌంట్ సం. | రుణగ్రహీత & సహరుణగ్రహీత(లు) పేరు/చిరునామా | హామీదారు (ల) పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/VJWD/0220/778882, B.O.: విజయవాడ | శ్రీ కర్రి శ్రీనివాస రావు S/o సూర్యనారాయణ కర్రి, ఇ.నం.1 3/21/21, గురు కృప రోడ్, ఫోర్ పిల్లర్స్ సెంటర్, విద్యాధరపురం, కామకోటి నగర్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. శ్రీ కర్రి మణికంఠ, S/o శ్రీ కర్రి శ్రీనివాస రావు, ఇ.నం. 1 3/21/21, గురు కృప రోడ్, ఫోర్ పిల్లర్స్ సెంటర్, విద్యాధరపురం, కామకోటి నగర్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. శ్రీమతి కర్రి రాథ W/o కర్రి మణికంఠ, ఇ.నం.1 3/21/21, గురు కృప రోడ్, ఫోర్ పిల్లర్స్ సెంటర్, విద్యాధరపురం, కామకోటి నగర్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. M/s. కర్రి మణికంఠ ఉడ్ వర్క్స్ దాని ఏకైక యజమాని శ్రీ కర్రి మణికంఠచే ప్రాతినిధ్యం, ఇ.నం.1 3/21/21, గురు కృప రోడ్, ఫోర్ పిల్లర్స్ సెంటర్, విద్యాధరపురం, కామకోటి నగర్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012. అందరూ అందుబాటులో వద్ద: ఫ్లాట్ నం.1, గ్రౌండ్ ఫ్లోర్, జనితా రెసిడెన్సీ, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521108. | NA | కృష్ణా జిల్లా, విజయవాడ, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామం లేదా పంచాయతీ యొక్క ఆర్.ఎస్. నం.126/4ఎ, 4బి, ఇ.నం. 2-69/1లో ఉన్న దానిలో అన్ని ఈజ్‌మెంట్ హక్కులతోసహా, 27 చ.అ. స్కూటర్ పార్కింగ్ ఏరియా, 24 చ.అ. కామన్ ఏరియా, 626 చ.అ. ప్లింత్ ఏరియాతో జనితా రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.1 కలిగి ఉన్న అందులోని ఒక ఫ్లాట్‌తోసహా స్థలం యొక్క పడమర వైపు (508-642 చ.మీ.) కు రోడ్ ఉన్నట్లు పరిగణించబడి 608-33 చ.గజాల యొక్క విస్తీర్ణం ఎక్కలైతే 725-83 చ.గజాలు యొక్క మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్య వాటా యొక్క 25 చ.గజాలు (20.9 చ.మీ.) యొక్క విస్తీర్ణం, సరిహద్దులచే: స్థలం సరిహద్దులు: తూర్పు: బంపని శివ సూర్యనారాయణ రాజు ఆస్తి, దక్షిణం: ఉప్పలపాటి రుక్మిణమ్మ ఆస్తి, పడమర: 30 అ. వెడల్పు రోడ్, ఉత్తరం: పిన్నబోట రాఘవయ్య ఆస్తి, ఫ్లాట్ సరిహద్దులు: ఫ్లాట్ నం.1 గ్రౌండ్ ఫ్లోర్‌లో సరిహద్దులచే: తూర్పు: మెట్లు మరియు కారిడార్, దక్షిణం: ఉప్పలపాటి రుక్మిణమ్మ ఆస్తి, పడమర: రోడ్‌కు ఆనుకొని జనితా రెసిడెన్సీ యొక్క ప్రహరీగోడ, ఉత్తరం: పార్కింగ్ ఏరియా. | 10-10-2025 | రూ.6,85,364.22/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల అరవై నాలుగు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) 09-10-2025 నాటికి |

ప్రదేశం : కృష్ణా, తేది: 25.10.2025

సం/- అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)


## 'మూన్‌లైటింగ్'తో భారత సంతతి వ్యక్తి అరెస్టు!

**న్యూయార్కు, అక్టోబరు 24:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి భారీ మోసానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై అరెస్టయ్యాడు. ఒకే సమయంలో రెండు పూర్తిస్థాయి ఉద్యోగాలు చేస్తూ (మూన్ లైటింగ్) ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశాడన్న అభియోగాలపై పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేరం రుజువైతే అతనికి 15 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

# సంక్షిప్తంగా..

## భారత్ సరిహద్దు వద్ద చైనా వైమానిక రక్షణ స్థావరం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** భారతదేశ సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఈ నిర్మాణాలు ఉన్నాయి. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం నిర్ధారణ అయింది. టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలతో ఇది కూడి ఉన్నది. కాగా, వైమానిక రక్షణలో భాగంగా ముడుచుకునే పై కప్పులతో బంకర్లను చైనా నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘశ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.

## 'ఉగ్రవాద నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్'



న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

## భారత్‌పై స్విస్ వ్యాఖ్యలకు జైశంకర్ సీరియస్ కౌంటర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సీరియస్ కౌంటర్ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమితి నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు.

## చెన్నైలో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఏనుగు




**చెన్నై, అక్టోబర్ 24:** అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగు ఒకటి చెన్నైలోని కుప్పేయపాళయం సమీపంలోని రామన్ కుట్టైలో ఒక వ్యవసాయ భూమిలోకి ప్రవేశించింది. అక్కడ తోట వద్ద విద్యుత్ బోర్డు ఏర్పాటుచేసిన హై వోల్టేజ్ విద్యుత్ స్తంభాన్ని ఏనుగు ఢీకొట్టింది. అది కొందపడడంతో లైవ్ విద్యుత్ వైరు తెగి పడింది. వైరు తగలడంతో విద్యుదాఘాతంతో ఏనుగు మరణించింది. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూర్ జిల్లాలో జరిగింది. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది, పశువైద్యులు అక్కడకు చేరుకుని చనిపోయిన ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించారు. విద్యుదాఘాతం వల్ల ఏనుగు చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

25-10pg6exHMNWJQE 10_25-10pg6exHMNWJQE.qxd 24/Oct/25 11:00 PM Page 1



# ఏపిలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

**విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం: మంత్రి నారా లోకేష్**



స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారు చేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ ఆధ్వర్యాన మెల్‌బోర్న్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పడం లక్ష్యంగా... సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. విసిట్ 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు. స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్స్, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థానంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్‌వన్నీ ఫేక్ ప్రచారాలు

- శవ రాజకీయాలు చేయడంలో ఆయనే దిట్ట
- అదానీ డాటా సెంటర్ తెచ్చింది మేమే
- గూగుల్‌ను తన ఖాతాలోకి వేసుకోవాలని తాపత్రయం
- మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం



అనంతపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో ఫేక్ ప్రచారాలు, శవాల మీద రాజకీయం చేయడంలో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. గూగుల్ డేటా సెంటర్‌ను సీఎం చంద్రబాబునాయుడు ఏపికి తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోతోందని, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం అది కూడా తనఖాతాలోకి వేసుకునేందుకు యత్నించడం శోచనీయమన్నారు. శుక్రవారం అనంతపురంలో తాగునీటి సలహా మండలి సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత జిల్లా పరిషత్ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెల్లవారు జామున జరిగిన కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, దీనిని కూడా కొన్ని ఛానెళ్లు శవరాజకీయాలు చేయడం బాధాకరమని పయ్యావుల కేశవ్ అభిప్రాయ పడ్డారు. పక్కనున్న కర్ణాటక రాష్ట్రం బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందని, బస్సు ప్రమాదం జరిగిన కూటమి ప్రభుత్వం అన్ని సహాయక చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. పింక్ డైమండ్, నారా రక్త చరిత్ర, బాబాయ్ హత్య, మామిడి కాయల స్టోరీ ఇలా ఫేక్ రాజకీయాలు చేయడంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అదాని డేటా సెంటర్‌ను 2019 ఫిబ్రవరి 12వ తేదిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో అంకురార్పణ జరిగిందని ఆయన వెల్లడించారు. అధాని డేటా సెంటర్ విస్తరణ చర్యలు టిడిపి ప్రభుత్వంలో మొదలైతే ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం కూడా దాన్ని కొనసాగించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ఆ సెంటర్‌ను కొనసాగిస్తూ వస్తోందన్నారు. అదాని డేటా సెంటర్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వమే తీసుకొచ్చిందని ఇందుకు సంబంధించి మా వద్ద ఆధారాలు జీవోల రూపంలో ఉన్నాయని, ఆ జీవోలు కూడా అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పంపిస్తామని ఆయన వెల్లడించారు. అదాని డేటా సెంటర్ వేరు, గూగుల్ డేటా సెంటర్ వేరని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అధాని డేటా సెంటర్ కొనసాగింపే గూగుల్ డేటా సెంటర్ అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడంలో అర్థం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్‌ను 1000 మెగా వాట్లతో కూటమి ప్రభుత్వం తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోయిందని ఆయన వెల్లడించారు. రూ.1.50 లక్షల కోట్లతో గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటి దశ కింద రూ.87వేల కోట్లను వెచ్చిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్‌ను తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలపై హర్షం వ్యక్తం అవుతోందన్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌ను తానే తీసుకొచ్చానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని, జగన్ తీసుకొచ్చింది బూంబూం బీర్లు, ప్రెసిడెన్సీ మోడల్ లాంటి కల్తీ మద్యాన్ని తీసుకొచ్చాడని కేశవ్ ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కోడిగుడ్డు, అల్లం పరిశ్రమలను తీసుకొచ్చే ఐటి మినిస్టర్‌ను వైసిపి ప్రభుత్వంలో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందన్నారు.

అక్రమ మద్యంతో సంబంధం ఉన్న వారిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. అక్రమ మద్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది మీరు కాదు మేమే అని మాజీ సీఎం వైఎస్.జగన్‌ను ఉద్దేశించి మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. వైసిపి హయాంలో సరఫరా అయిన మద్యంలో ప్రాణానికి హానికరమైన రసాయనాలు ఉన్నాయని ల్యాబ్ రిపోర్టులు వచ్చాయన్నారు. కల్తీ మద్యం కుంభకోణంలో ఉన్నవారంతా ప్రస్తుతం ఏం అవుతున్నారో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని నివారించడానికి క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చామని ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని అందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటప్రసాద్, జెసి అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణపై జగన్ విమర్శలు సరికాదు

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడటం మంచిది కాదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వ్యాఖ్యానించారు. భూసంస్కరణలపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశం సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ.. డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు.



# అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తాం

అమరావతి, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు, సెంటున్నర స్థలాలని నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువుకాని ప్రాంతాల్లో స్థలాలను ఇచ్చి ప్రజలకు గుదిబండల్లా మార్చడం జరిగిందన్నారు. ఎక్కడైతే నిర్మాణాలు జరుగలేదో అటు వంటి లేఅవుట్ల లో లబ్దిదారులను ఒప్పించి చట్టపరంగా వాటిని రద్దు చేసి వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవ కాశాన్ని నేటి సమావేశంలో చర్చించడం జరిగింద న్నారు. చాలా చోట్ల ఈ లేఅవుట్ల నిర్మాణాలకై ప్రైవేటు భూములను సేకరించి, భూ యజమానులకు సొమ్మును చెల్లించకపోవడం వల్ల లబ్దిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరుగలేదన్నారు. అదే విధంగా భూ యజమానులకు డబ్బులు కూడా అందక పలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా తీవ్రంగా నష్టపోవడం జరిగింద న్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఏ విధంగా లబ్దిదారులకు న్యాయం చేయాలనే కోణంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింద న్నారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరొకసారి సమావేశాన్ని నిర్వహించిన తదుపరి మంత్రివర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో లీగల్‌గా ఉన్న అడ్డంకులను అధిగమించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించేందుకు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదిస్తామని, వారి అభిప్రాయ తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తగు నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు.

## జన్మభూమికి అనపర్తిలో హాల్టింగ్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: విశాఖ పట్నం-లింగంపల్లి మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి రైలు సర్వీసులకు అనపర్తి స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అనపర్తి స్టేషన్‌లో నిలపాలని దగ్గుబాటి పురంధేశ్వరి రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన విషయం తెలిసిందే.



## విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

గన్నవరం(కృష్ణా), అక్టోబరు 24 ప్రభాతవార్త: విద్యార్థుల్లో నైపుణ్య, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలను ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమానికి ఎంపికచేసి పథకాల అమలుతీరును మదింపు చేస్తున్నారు. ఇందులో భాగంగా అఖిల భారత సర్వీసు అధికారులు తరచు ఈ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి అభివృద్ధిని నమోదు చేస్తున్నారు. ఈ మేరకు అశోక్‌బాబు గురు, శుక్రవారాల్లో రెండురోజులపాటు ఈ రెండు మండలాల్లో పర్యటించి పలు అంశాలను పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన ఆయన కాచవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించి రోగుల అభిప్రాయాలను సేకరించారు. కేతనకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పూర్వప్రాథమిక విద్యా ప్రణాళికను, విద్యార్థుల గ్రోత్‌రికార్డులను పరిశీలించారు. అనంతరం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడుతున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులో ప్రగతి సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల్లో మధ్యాహ్నభోజన పథకం అమలుతీరును పరిశీలించిన అశోక్‌బాబు అనంతరం కొండపల్లి బొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2023నుండి ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమం 500బ్లాక్‌ల్లో అమలు అవుతుండగా, కృష్ణా జిల్లాలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నంలోనూ అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, మౌలికవసతులు, సామాజిక అభివృద్ధి తదితర మొత్తం 40అంశాల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ మెరుగైన ప్రణాళిక అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ రెండు మండలాల్లో మొదటి దశ సంపూర్ణతా అభయాన్‌ను విజయవంతంగా అమలు చేసారని త్వరలో సంపూర్ణతా అభయాన్ 2.0 ప్రారంభమవుతుందని అశోక్‌బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, డిఈఓ యూవీ.సుబ్బారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ యం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లకు జలకళ

- భారీగా వరదనీరు... నిండుకుండల్లా కనువిందు
- తిరుమల భక్తులకు తీరిన తాగునీటి సమస్య






తిరుమల, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో గత నెలరోజుల నుండి అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడనంతో గత మూడురోజులు కురిసిన కుండపోత వానలకు ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరింది. జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండను తలపింపజేస్తున్నాయి. తిరుమలలో ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 2,833లక్షల గ్యాలన్లు నీరు. ప్రస్తుతం 2,804.89 లక్షల గ్యాలన్లు నీరు ఉంది. గోగర్భమ్ డ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు ఐదునెలల వరకు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 5,240లక్షలు గ్యాలన్లు. ప్రస్తుతం నిల్వ 4,890.65 లక్షల గ్యాలన్లు నీరు ఉంది. ఇక ఒకరోజు భారీగా వర్షం కురిస్తే పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదల చేయాల్సిన అవసరం వుందని నీటివిభాగం అధికారుల సమాచారం. ఆకాశగంగ జలాశయం 865లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం. నిల్వ సామర్థ్యం 685లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 537లక్షల గ్యాలన్లు. తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. పసుపుధార 2,833లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 1,287.51 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 548.16 లక్షల గ్యాలన్లు. కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 4,258.98 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 3,739.05 లక్షల గ్యాలన్లు. కొండపై ఉన్న ఐదు జలాశయాలు కలిపి 14,304.49 లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం ఉంటుంది. అయితే ఈ ఐదు జలాశయాలు పూర్తిస్థాయిలో 12, 886,49లక్షల గ్యాలన్లు నీటితో కళకళ లాడుతున్నాయి. రానున్న ఏడునెలల వరకు నీటిసమస్య తలెత్తే అవకాశం లేదు. ఇక తెలుగుగంగ నుంచి కూడా తిరుమలకు 20లక్షల గ్యాలన్లు నీటిని సరపరా చేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. జలాశయాలన్నీ నీటితో నిండటంతో టిటిడి అధికారులు కొంత సంతోషం వెలిబుస్తున్నారు. ఇంకా ఐదారు రోజులు బలమైన వానలు కురిస్తే అన్ని జలాశయాలు పూర్తిస్థాయిలో నిండితే ఏడాదివరకు నీటిసమస్య తలెత్తదనేది టిటిడి అధికారుల అభిప్రాయం.

## శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి
# మూడు ముక్కలాట!

- ఎవరికి వారు ప్రమాణ స్వీకారాలు
- నవ్వుకుంటున్న జనం
- 26న జనసేన సమావేశం

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో నామినేట్ చేసిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాలు మూడు ముక్కలాటగా మారింది. సాధారణంగా పాలకమండలి నియమించినపుడు ఒకేసారి ప్రమాణ స్వీకారాలు చేయటం జరుగుతుంది. ఎవరైనా అనివార్య కారణాలతో రాలేకపోతే తరువాత ప్రమాణం చేయటం జరుగుతుంది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి నియమించిన ధర్మకర్తల మండలిలో తెలుగుదేశం, బిజెపి, జనసేనలకు అవకాశం కల్పించారు. అయితే శుక్రవారం చోటు చేసుకున్న ప్రమాణ స్వీకారాలకు సంబంధించి పరిశీలిస్తే ఇదేమీ చోద్యం అని పరిశీలకులు ముక్కున వేలేసుకుంటున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సభ్యుల ప్రమాణ స్వీకారాల మహోత్సవాలు ఎవరి తిథి ప్రకారం వారు ప్రమాణ స్వీకారాలు చేయటానికి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7గంటలకు బిజెపి సభ్యురాలు కోలా విశాలాక్షి ప్రమాణ స్వీకారం చేసారు. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు వారి పేర్లు ప్రకారం తిథి మేరకు శుక్రవారం సాయంత్రం 5గంటలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కాగా జనసేన పార్టీ తరఫున చైర్మన్‌గా ప్రకటించిన కొట్టేసాయి తన పేరు బలం ప్రకారం ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 3న ఇతర ప్రాంతాలవారు, తెలంగాణాకు చెందిన వారు వచ్చేనెల 10వ తేది ప్రమాణ స్వీకారం చేయటానికి నిర్ణయించినట్లు సమాచారం.

### కూటమిలో విభేదాల్లేవు: ఎమ్మెల్యే



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాల్లో తేడాలు విభేదాల్లేవని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేసారు. ఎవరి జన్మదిన తేదీలు, తిథుల ప్రకారం ప్రమాణాలు చేస్తున్నారని, అయితే ఈ నెల 26న అందరం కలసి చైర్మన్‌ను ఎన్నుకుంటారని వివరణ ఇచ్చారు. పేరు బలాల ప్రకారం ప్రమాణం చేసుకున్నంత మాత్రాన విభేదాలున్నట్లా? అని ప్రశ్నించారు.

## భోళాశంకరుని అభిషేకం టిక్కెట్లపై ఆంక్షలెందుకు?

**ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్**



శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేక సేవలకు సంబంధించిన టిక్కెట్లుపై ఆంక్షలెందుకని మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక వేళ అభిషేకం టిక్కెట్లును ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలన్నపుడు కోట్లు వెచ్చించి ఎందుకు టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో ఏర్పాటుకు తాము వ్యతిరేకించటం లేదని అలాగే ఆఫ్‌లైన్‌లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్పందించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, పాలకులు స్పందించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. మూడో కాల అభిషేకాన్ని కూడా భక్తులకు అవకాశం కల్పించాలని శ్రీనివాసులు కోరారు.



కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**అన్ని పరిశీలించారు... ప్రారంభానికి అనుమతిచ్చారు**

## లాబ్స్ లేవని కలికిరి వెళ్ళమంటే ఎలా?

**స్కిట్ కళాశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని జెయన్‌టియు అనంత శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థుల పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారింది. ఇక్కడ సుమారు ఏడేళ్ల పాటు మూతపడ్డ ఇంజనీరింగ్ కళాశాలను పునః ప్రారంభానికి అనంతపురంలోని జెయన్‌టియుకి అప్పగించుటకు సుమారు మూడు నెలల పాటు పరిశీలనలు జరిపారు. అంతా ఓకే అని నిర్ధారించారు. రెండవ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు ఆప్షన్ ఇచ్చారు. విద్యార్థులు 68 మంది ఇక్కడ చేరటానికి ముందుకు వచ్చారు. వీరిలో 40 మంది చేరారు. వారిలో 20 మంది బాలికలు, 20 మంది బాలురు ఉన్నారు. శుక్రవారం నుంచి ఇక్కడ చేరిన మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఇక్కడ ప్రిన్సిపల్‌గా వచ్చిన అధికారి శుక్రవారం చల్లగా ఇక్కడ సరైన లాబ్స్ లేదు. కాబట్టి మీరందరూ కలికిరిలోని జెయన్‌టియు కళాశాలకు వెళ్ళాలని ప్రకటించటంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు. ఇదేమి మా పిల్లలకు స్కిట్ అందుబాటులో ఉంటుందని భావించి చేర్చితే ఇలా జరిగిందేమిటని లబోదిబో అంటున్నారు. సుమారు పాతికేళ్ళ పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం పర్యవేక్షణలో సాగిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను జెయన్‌టియుకు అప్పగిస్తూ ప్రభుత్వం జిఓ జారి చేసింది. ఉన్నత విద్యాశాఖ మండలి, జెయన్‌టియు నివేదికల ఆధారంగా జెఎన్‌టియు -అనంతపురంకు అప్పగించారు. ఇక మీదట జెఎన్‌టియుఏ-శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పేరుతో పిలువబడుతుందని పేర్కొన్నారు.

## గుల్బర్గా- బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా ప్రస్తుతం నడుపుతున్న గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు ప్రత్యేక రైలు సర్వీసులను నేటి నుంచి మరికొన్ని రోజుల పాటు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ వెళ్ళే నెంబర్ 06203 ప్రత్యేక రైలు ఈనెల 25న శనివారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి గుల్బర్గా వెళుతుంది. గుల్బర్గా నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 ఆదివారం గుల్బర్గా నుంచి బయలుదేరి యశ్వంతపూర్ వెళుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06207 ఎక్స్‌ప్రెస్ ఈనెల 27 సోమవారం బెంగళూరు నుంచి గుల్బర్గా వెళుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06208 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం గుల్బర్గా నుంచి బయలుదేరుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06209 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06210 ఎక్స్‌ప్రెస్ ఈనెల 29న బుధవారం గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ్బద్ స్టేషన్లలో నిలుస్తాయి.

25-10P g7exHMNWJQE 11_25-10P g7exHMNWJQE.qxd 24/Oct/25 11:58 PM Page 1



# ఎన్‌టిఆర్ జీవితం స్ఫూర్తిదాయకం

**● అభివృద్ధి, సంక్షేమానికి కొత్తబాటలు ● మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**



ఏలూరు/ నూజివీడు, అక్టోబరు 24 ప్రభాతవార్త: నూజివీడు మండలం మర్రిబంధం ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ అసాధారణ జీవితం, దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని ముద్రవేశారని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని, అందరూ ప్రతి రోజు స్మరించుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం 16 నెలల్లో రూ.1 లక్ష కోట్ల రూపాయలు సంక్షేమాన్ని అందజేశామని అన్నారు. 1000 మెగావాట్ల డేటా సెంటరును తీసుకొచ్చామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటి శాఖ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.7 లక్షలు 48 వేల కోట్లు పెట్టుబడిగా తీసుకొచ్చారని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్ల అప్పుపెట్టారని, రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకువెళ్ళారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సంతోషం వచ్చిందన్నారు. పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అందించామన్నారు. ఆడపడుచులు కష్టాలు తీర్చేలా ఏడాదికి మూడు వంట గ్యాసు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు రైతులకు అందిస్తున్నానట్లు చెప్పారు. డీఎస్సీ ద్వారా 16,357 మందికి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామక పత్రాలు అందజేశామని అన్నారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు వేట నిషేధ సాయంగా రూ.20 వేలు వంటివి అమలు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నామని వివరించారు.

ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. ఏ ముహూర్తంలో పార్టీ పెట్టారోగాని ఎంతోమందికి రాజకీయ బిక్ష ద్వారా ఎన్నో పదవులు అందాయని అన్నారు. కేంద్రం, రాష్ట్రం ఒకే పార్టీలో అధికారంలో ఉంటే ఆ రాష్ట్రాలకు అభివృద్ధి సంక్షేమలో తిరుగులేదని అన్నారు. ఉదాహరణకు గుజరాత్ 15 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.

ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అనాడు ఎన్టీఆర్ పార్టీని స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ప్రపంచ స్థాయిలో ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన, వెనుక బడిన, మహిళలకు రాజకీయంలో అవకాశం కల్పించి, చట్టసభల్లో అనేక పదవులు ఇచ్చిన ఘనత సర్గీయ నందమూరు తారక రామారావుకే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ, విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, యన్టీఆర్ వీరాభిమానులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టెన్త్ విద్యార్థి హఠాన్మరణం



జగ్గయ్యపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో పదవ తరగతి విద్యార్థి గోలి వెంకటగణేష్ (15) గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. శుక్రవారం ఉదయం గం.7ల సమయంలో ట్యూషన్‌కు సైకిల్‌పై వెళ్తుండగా ఈసంఘటన జరిగింది. సైకిల్‌పై నుండి కింద పడిపోయిన వెంకటగణేష్‌ను వెంటనే వైద్య సహాయం కోసం తీసుకువెళ్ళేసరికే తుదిశ్వాస విడిచాడు. స్థానిక కాగితాల బజార్‌లో నివాసం ఉంటున్న మృతుని కుటుంబం ఈ ఘటనతో శోకసం ద్రంలో మునిగిపోయింది. గతంలోనే తండ్రి గోలి రామారావు కన్నుమూయగా తల్లి శిరీష, చెల్లెలు లక్ష్మీనవ్య (7) ఉన్నారు. తల్లి శిరీష గత ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేశారు. వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దుచేయటంతో శిరీష ఒక దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూ కుమారుడు, కుమార్తెలను చదివిస్తోంది. బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈసందర్భంగా పలువురు విజ్ఞప్తిచేశారు. సంఘటన సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో ఎమ్మెల్యే రాజగోపాల్ పదివేల రూపాయలను వితరణగా పద్మశాలీ సంఘ ప్రతినిధులు అల్లి లక్ష్మీకిషోర్, మెటికల శ్రీనివాసులు ద్వారా బాలుడి కుటుంబానికి అందజేశారు.




# ఆ కాలువ వెడల్పు చేయాలి

**● హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీలు తరలింపు లక్ష్యం ● తుంగభద్ర నీటి కేటాయింపులు దృష్టిలో పెట్టుకోవాలి ● ఆ దిశగా స్టడీ చేయండి ● ఆయకట్టు రైతులకు ఇబ్బంది రాకుండా హంద్రీ నీవా, హెచ్ఎల్సీ నీరు వాడకంపై యాక్షన్ ప్లాన్ రూపొందించండి ● నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల ఆదేశం**

అనంతపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త బ్యూరో: శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతం మల్యాల వద్ద నుంచి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ వరకు హంద్రీ-నీవా ప్రధాన కాలువను ఎడమవైపు ఏ మేరకు వెడల్పు చేయొచ్చు అన్నది స్టడీ చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాలువ వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కుడివైపు చేశారని, ఎడమవైపు ఏ మేరకు చేయవచ్చు అన్నది పరిశీలించాలని హంద్రీ-నీవా చీఫ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్ ఈ స్వరూప్ కుమార్ ప్రత్యేక బాధ్యతలు తీసుకొని స్టడీ చేయాలని, హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల నీరు ప్రతి ఏటా తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అనంతపురం నగరంలోని జడ్పీ కాంపౌండ్‌లో ఉన్న డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్లో శుక్రవారం నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా బోర్డు సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని నిర్దేశిత సమయంలో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువని వెడల్పు చేశామని, ఇప్పటికే కుడివైపున కాలువ వెడల్పు చేయడం జరిగిందని, ఎడమవైపు కూడా వెడల్పు ఎంత చేయగలరు అనేది పరిశీలన చేయాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఇప్పుడున్న ప్రవాహం కంటే 4,500 నుంచి 5,000 క్యూసెక్కులకు నీరు చేరుకోగలిగేలా, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఎడమవైపు కూడా ఎంత వెడల్పు చేయగలమో చూడాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యతగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపట్టామని, ఎంత మేరకు కాలువను పెంచగలం అనేది స్టడీ చేయాలని సూచించారు. కాలువ వెడల్పు పనులను బాగా చేసిన హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ నుంచి జెఈ వరకు ప్రతి ఒక్క అధికారులను అభినందించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వంద రోజుల్లోనే వెడల్పు పనులను పూర్తి చేసామన్నారు. ఈ ఏడాది హెచ్ఎన్ఎస్ఎస్ చరిత్రలోనే ఎక్కువ నీటిని డ్రా చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. 17.07.2025న మాల్యాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 19.7 టీఎంసిలను తీసుకురావడం జరిగిందని, ఇప్పటికి రెండింతలుపైగా నీరు తెచ్చామన్నారు. ఈ సంవత్సరం 51 టీఎంసీలకు పైన నీటిని వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి తీసుకొచ్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది తమ ప్రభుత్వ ఘనత అని అన్నారు. పీఏబీఆర్‌లో పూర్తిస్థాయి నీటి నిల్వ చేసుకునేందు కోసం సిడబ్ల్యూసిని డ్యాం సేఫ్టీ మీద అడుగుతున్నామని, దానిపైన రిపోర్టు ఇస్తే నీటి నిల్వపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఎక్కువ నీటిని ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. హెచ్.ఎల్.సి కింద నీటి విడుదలకు సంబంధించి జనవరి నెలాఖరు వరకు నీరు ఇచ్చేలా టీబీ డ్యాం అధికారులతో చర్చించి నీటి ఉపయోగానికి సంబంధించి అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. హెచ్.ఎల్.సి కింద ప్రతిపాదించిన తేదీలలో కాలువలకు నీటి విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో తుంగభద్ర జలాశయం కింద 17.07.2025న నీటి విడుదల చేయడం జరిగిందని, పెన్నా అహోబిలం సమతుల జలాశయం (పిఎబిఆర్)కు 05.08.2025న, మధ్య పెన్నార్ జలాశయం (ఎంపిఆర్)కు 23.07.2025న, హైలెవెల్ మెయిన్ కెనాల్ (హెచ్.ఎల్.ఎం.సి)కు 09.08.2025న, గుంతకల్లు ఉపకాలువ (జిబిసి)కి 03.08.2025న, మధ్య పెన్నార్ ఉత్తర కాలవ (ఎంపియస్సి)కి 19.09.2025న, మధ్య పెన్నార్ దక్షిణ కాలవ (ఎంపియస్సి)కి 08.09.2025న నీటి విడుదల చేయడం జరిగిందని హెచ్.ఎల్.సి అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా తాడిపత్రి ఉపకాలువ (టిబిసి)కి 01.11.2025న (తాత్కాలికంగా), చిత్రావతి సమతుల జలాశయం (సిబిఆర్)కు నీటి లభ్యతను బట్టి మరియు పీఏబీఆర్ కుడి కాలువకు 15.11.2025 (తాత్కాలికంగా)న నీటి విడుదలకు ప్రతిపాదించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు, సాగునీటి సలహా మండలి సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసు ఇనాం భూములపై 45రోజుల్లో నివేదిక

**- మంత్రులు అనగాని, నారాయణ, పార్ధసారథి వెల్లడి**



సచివాలయం, అక్టోబరు 24 ప్రభాతవార్త: సర్వీసు ఇనామ్ భూముల సమస్యల పరిష్కారానికి సమగ్ర విధానం తేవాలని నిరయించినట్లు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సర్వీసు ఇనాం భూములపై పూర్తిస్థాయి అధ్యయనం కోసం దేవాదాయ శాఖ అధకారులు, తహసీల్దార్లతో కమిటీలు వేస్తున్నామని, ఈ కమిటీలు సమగ్ర అధ్యయనం చేసి 45రోజుల్లోగా నివేదిక ఇస్తాయని చెప్పారు. ఆ నివేదికపై చర్చించి ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయాలు తీసుకొని సర్వీసు ఇనామ్ భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తామని చెప్పారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరగగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, పయ్యావుల కేశవ్, ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పరిశ్రమలకు ఇతర అవసరాలకు భూముల కేటాయింపుపై ఒక సమగ్ర విధానాన్ని ప్రకటిస్తామని చెప్పారు. ఫ్రీహోల్డ్ భూముల సమస్యపై కూడా చర్చించినట్లు చెప్పారు.

# బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం

**4 రోజులు వర్షాలు కురిసే అవకాశం... ఎడతెరపిలేని వర్షాలతో భారీగా పంట నష్టం**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీని వరుస అల్పపీడనాలు ఏపీని వణికిస్తున్నాయి. ఇప్పటికే వాన దెబ్బకు రాష్ట్ర మంతటా దాదాపుగా అన్ని జిల్లాల్లో భారీ పంట నష్టం జరిగింది. రాష్ట్రంలో వరి 15.58 లక్షల హెక్టార్లలో వరి పంట వివిధ దశలో దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులే చెబుతున్నారు. వరితో పాటు మొక్క జొన్న, సజ్జ, మిర్చి, పత్తి ఇతర వాణిజ్య, మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. వాన దెబ్బకు రైతులు అల్లాడుతున్నారు. ఇక బంగాళా కొన సాగుతున్న ద్రోణి ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా ఏపీకి తుపాను ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం దక్షి ణ కర్ణాటకలో కొనసాగుతున్న మరో అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ, తూర్పు మధ్య మరియు ఆగ్నేయ అరేబియా సముద్రం మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ రెండు అల్పపీడనాల ప్రభావంతో దక్షి ణ భారతదేశం అంతటా వాతావరణం అస్థిరంగా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. తాజాగా ఏర్పడిన అల్పపీడనంతో పాటుగా 27న మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. దీని కారణంగా రానున్న నాలుగు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ ప్రభావం ఉంటుందని పేర్కొంది. దీంతో, అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ఏపీకి తుఫాను ముప్పు పొంచి ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో నేడు మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో మరో 4 రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. కోస్తాలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు, ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాయలసీమలో ఒకటి రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వానలతో పాటు, మరో ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవచ్చని చెప్పింది. దక్షి ణ కోస్తాలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



దెబ్బతిన్న పత్తిచేలు, వరిచేను

# డిసిఎం పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ భేటీ



విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. దాదాపు 2 గంటల పాటు ఈ సమావేశం జరిగిందంటున్నారు. పలు అంశాలపై పవన్ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌తో చర్చించినట్లు సమాచారం. వీరి మధ్య అనేక విషయాలు ప్రస్తావనకు వచ్చాయని వినికిడి. కొన్ని సాంకేతిక అంశాలపై పవన్ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను అడిగి తెలుసుకున్నారంటున్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ పవన్ కలవడం చర్చనీయాంశంగా మారింది.

# ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు రద్దు చేయాలి

**● సిబిసిఐడి దర్యాప్తు చేయించాలి ● ప్రభుత్వానికి ఎరుకుల సంఘాలు విజ్ఞప్తి**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త: ఎస్టీల పేరుతో అక్రమంగా పొందిన సర్టిఫికెట్లు రద్దు చేయాలని ఎరుకుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. యస్.టి. సర్టిఫికెట్లను సునాయాసంగా మంజూరు చేసిన రెవిన్యూ సిబ్బందిపై సిబిసిఐడి చేత విచారణ చేయించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కులానికి చెందిన సర్టిఫికెట్లు దుర్వినియోగంపై స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రంలో ట్రైబల్ డెవలప్మెంట్ అనేక ఎరుకుల సంఘాలు ఫెడరేషన్లు పాల్గొన్నాయి.

రాష్ట్రస్థాయి ఉద్యమానికి ప్రణాళికలో భాగంగా జాతీయ ట్రైబుల్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, ట్రైబల్ డెవలప్మెంట్ అసోసియేషన్ నేత తిమ్మసత్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ యస్‌టి. సర్టిఫికెట్లను బి.సి.కులాలైన పరికిముగ్గుల, పాముల, సాయిలు, పెద్దింటి గొల్లలు, వడ్డెర, కత్తెర కులాలు మేము ఎదుకుల కులానికి చెందిన వారమని తప్పుడు పత్రాలను చూపిస్తూ రెవిన్యూశాఖను తప్పుడు దారిపట్టిస్తున్నారు. అలాగే కొన్ని ఎరుకుల సంఘాలు వారి వద్ద అధికమొత్తంలో డబ్బులు తీసుకుని యస్‌టి సర్టిఫికెట్లు చాలా సులువుగా ఇప్పిస్తున్నారు. వీరు దర్జాగా రాజ్యాంగపరంగా కల్పించే అన్ని హోదాలను పొందుతున్నారు. తమకు అందవలసిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకుంటూ తమ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వారు యథేచ్ఛగా అనుభవిస్తున్నారు. ముఖ్యంగా ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్న జిల్లాలు ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, నెల్లూరు, కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో తీవ్రంగా ఉంది. ట్రైకార్, స్టేట్ డైరెక్టర్‌గా పరికిముగ్గల, బిసి కులస్తులు ఫేక్ ఎస్టీ అతను గతంలో డైరెక్టర్‌గా కొనసాగారు. అలాగే వీరు తాము గిరిజనులం అని రాజకీయ పార్టీల నేతలకు చెప్పి గిరిజన విభాగంలో సభ్యులుగా కొనసాగుతున్నారు. అలాగే ఎంతో మంది వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నతాధికారులుగా పనిచేస్తున్నారు.

నిజమైన యస్‌టిలకు అందవలసిన హక్కులు బోగస్ పత్రములు పొందినవారు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ బోగస్ సర్టిఫికెట్లు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో యస్.టి. బోగస్ సర్టిఫికెట్ల రద్దుకు సెమినార్‌తో పాటు త్వరలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో యస్.టి. బోగస్ సర్టిఫికెట్ల రద్దుకు సెమినార్లు జరుపబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘాల నేత పివి రమణ, మానుకోట నవీన్, శంకర్, కర్రెద్దుల సురేష్, ధర్మ తదితర రాష్ట్ర నాయకులుతో జాతీయ ట్రైబల్ ఫెడరేషన్, ఎరుకుల సంఘ పోరాట సమితి, ఎరుకుల సేవా సంఘం, ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి, ఎరుకుల సంక్షేమ సంఘం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎరుకుల సేవా సంఘాలు ఏకతాటిపై ఈ సమావేశాన్ని నిర్వహించారని అనేక ట్రైబల్ సంఘాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అడవులను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**● ఎంతటి వారైనా ఉపేక్షించం ● శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక ● అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ● అటవీ అధికారుల వర్క్ షాప్‌లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలి. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరం. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్‌లో ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శ్రీశైలం ఘటన నా దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నాను. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశాం. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దు అని పేర్కొన్నారు. అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలి. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దు అని తెలిపారు.

## ఎర్రచందనం విత్తనాలు చల్లేందుకు ప్రణాళిక

శేషాచలం అడవుల్లో 1987 ప్రాంతంలో హెలీకాప్టర్ల ద్వారా విస్తారంగా ఎర్రచందనం విత్తనాలు చల్లారు. అది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి బీజాలు వేసింది. ఆ తర్వాత అలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఇప్పుడు మరోసారి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు విస్తారంగా చల్లే కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాం. దీంతోపాటు ఎర్ర చందనం స్మగ్లింగ్ నిరోధంతోపాటు ఇతర రాష్ట్రాల్లో పట్టుబడుతున్న ఎర్రచందనాన్ని తిరిగి రాష్ట్రానికి రప్పించే చర్యలు తీసకుంటున్నాం. మన రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తూ పట్టుకున్న రూ.110 కోట్ల ఎర్ర చందనాన్ని పట్టుకుని వేలం వేసుకున్నట్టు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుని ప్రభావవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.




## హస్త కళలకు అవసరమయ్యే వృక్షాలు పెంచాలి

ఉడ్ బ్యాంక్స్ ఏర్పాటు, ఎకో టూరిజం మీద దృష్టి సారించాలి. పర్యావరణాన్ని రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని ప్రోత్సహించాలి. తద్వారా గిరిజన యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. అడవులను కాపాడుకుంటూ, గిరిజనుల జీవనాధారానికి ఇబ్బంది కలగకుండా చూడాలి. అడవుల అందాలను ప్రజలు ఆస్వాదించే ఏర్పాటు చేయాలి. కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంపై దృష్టి సారించాలి. అది భవిష్యత్ పర్యాటక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ముడి కలప కొరత ఉంది. అంకుడు, తెల్ల పొనికి చెట్లను విస్తృతంగా పెంచి ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీకి ఇబ్బందులు లేకుండా చూడాలి. కళాకారుల అవసరానికి తగినంతగా సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కొండపల్లి బొమ్మల తయారీకి వినియోగించే తెల్లపొనికి చెట్ల పెంపకం సవాలుతో కూడుకున్న వ్యవహారం. అవి చాలా నెమ్మదిగా పెరుగుతాయి. వీటి వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలి. ఒక పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ముందుకు తీసుకువెళ్లాలి అని డిప్యూటీ సీఎం పవన్ పిలుపునిచ్చారు. అడవుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, గిరిజనుల కోసం ఏదైనా చేయాలన్న తపన, నిబద్ధతతో పని చేయాలని ముందుకు వచ్చే అధికారులకు కూటమి ప్రభుత్వం తరఫున మావంతు సహకారం అందిస్తాం. అడవులను కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకుంటూ పచ్చని హరితాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం" అన్నారు.

## గ్రేట్ గ్రీన్ వాల్ పోస్టర్ల విడుదల

ఈ సందర్భంగా గ్రేట్ గ్రీన్ వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. అంతకు ముందు ఎన్ఐఆర్డీలోని నక్షత్ర వనాన్ని పరిశీలించి ప్రతి మొక్క వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. జమ్మి చెట్టును నాటారు. ఈ వర్క్ షాప్‌లో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ చలపతిరావు, అటవీ శాఖ సలహాదారు మల్లికార్జున రావు, శాఖ ఉన్నతాధికారులు రాహుల్ పాండే, శాంతిప్రియా పాండే, ఎన్ఐఆర్డీ డైరెక్టర్ పి.ఎస్. రెడ్డి, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

25-10pg10exAR 12 VJA_25-10pg10exAR.qxd 24/Oct/25 11:17 PM Page 1



# ఓటమిపై అంతర్మథనం





## ఫీల్డింగ్‌తో భారత్ ఔట్

### రాహుల్, సిరాజ్, అక్షర్ భారీ తప్పిదాలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఆడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఓటమిపై బిసిసిఐ అంతర్మథనం చేస్తోంది. ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లైన కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆసిస్‌కు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్‌అవుట్ వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమై భారత్ సిరీస్ కోల్పోవడానికి కారణమైంది. ఆసిస్ లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆసిస్ ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 రన్స్‌కే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి వీలుండేది. అలాగే సీనియర్లు కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న సిరాజ్ ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ దానిని చేజార్చాడు. ఈతప్పిదమే టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొకసమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్‌అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కుమధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ రాహుల్ స్ట్రైకర్‌ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరోలైఫ్ వచ్చింది. మ్యాథ్యూ, షార్ట్ (74) చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలి, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఇలా ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం 3 క్యాచ్‌లు, ఒక రన్‌అవుట్‌ను చేజార్చింది.



# ఆసియా గేమ్స్‌లో.. కబడ్డీ డబుల్ గోల్డ్

## తైక్వాండో, అథ్లెటిక్స్‌లో డబుల్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్‌లో భారత కబడ్డీ జట్లు స్వర్ణం, ట్రాక్ అండ్ ఫీల్డ్ మెరుపులు మెరిపించాయి. భారత కబడ్డీ జట్లు డబుల్ స్వర్ణాలు సాధించగా, తైక్వాండో మరియు అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలను జోడించాయి. ఈ రోజుతో 10 పతకాలతో (2 స్వర్ణాలు, 3 రజతాలు, మరియు 5 కాంస్యాలు)లతో భారత్ ముగించింది. మొత్తం పతకాల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. కబడ్డీలో మహిళల, పురుషుల జట్లు స్వర్ణాలు సాధించాయి. బాలుర జట్టు ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో ఇరాన్‌ను 35-32 తేడాతో ఓడించి గేమ్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించింది. అలాగే బాలికల జట్టు ఆధిపత్య ప్రదర్శన చేసి, ఫైనల్‌లో ఇరాన్‌ను 75-21 తేడాతో ఓడించి టాప్ పోడియం ఫినిషింగ్‌ను కైవసం చేసుకుంది. మరోపక్క తైక్వాండో, అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలు లభించాయి. దేబాసిష్ దాస్ తైక్వాండోలో దేశం తరపున తొలి పతకాన్ని గెలుచుకుంది. బాలుర వ్యక్తిగత గుర్తింపు పొందిన పూమ్సే విభాగంలో కాంస్యం. ఆ తర్వాత వెంటనే, యశ్విని సింగ్, శివాంష పటేల్ మిక్స్‌డ్ జోడీ మరో కాంస్య పతకాన్ని సాధించింది. ఇది భారతదేశం రెండవ తైక్వాండో పతకాన్ని నమోదు చేసింది. ట్రాక్‌లో బాలికల 100 మీటర్ల హర్డిల్స్‌లో శౌర్య అంబురే రజతం గెలుచుకుంది, 13.73 సెకన్లలో కొత్త వ్యక్తిగత ఉత్తమ సమయాన్ని నమోదు చేసింది, ఈ ఈవెంట్‌లో భారతదేశం తరపున రెండవ ట్రాక్ పతక విజేతగా నిలిచింది. ఫీల్డ్ ఈవెంట్లలో, జాస్మిన్ కౌర్ షాట్ పుట్‌లో 14.86 మీటర్ల వ్యక్తిగత ఉత్తమ త్రోతో కాంస్యం గెలుచుకుంది, ఈ పోటీలో భారత్ యొక్క మొట్టమొదటి ఫీల్డ్ పతకాన్ని సాధించింది.

# ఫ్రెంచ్ ఓపెన్‌లో రోహన్-శివాని ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో భారత జట్టు నిరాశతో ప్రచారాన్ని ముగించింది. సెస్సన్ సెవిగ్నేలో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో, రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని కూడా స్థానిక ఫేవరెట్‌లు థామ్ గిక్వేల్ మరియుడెల్ఫిన్ డెల్రూతో మూడు గేమ్‌ల పోరాటం తర్వాత నిష్క్రమించారు. భారత జంట మొదటి గేమ్‌ను 23-21 తేడాతో గెలిచినా కానీ ఆ జోరును కొనసాగించలేకపోయింది. చివరికి 23-21, 8-21, 17-21 తేడాతో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో ముందుగా ఓడిపోయిన భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ చిరాగ్ శెట్టి-రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ నిష్క్రమంచింది. అలాగే మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 2వ ర్యాంక్ క్రీడాకారిణి చైనాకు చెందిన వాంగ్ జియా చేతిలో ఓడిపోయి భారత షట్లర్ ఉన్నతి హుడా ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 నుండి నిష్క్రమించింది. 39 నిమిషాల పాటు జరిగిన పోటీలో 14-21, 11-21 తేడాతో ఓడిపోయిన 18 ఏళ్ల భారత క్రీడాకారిణి రెండవ సీడ్ క్రీడాకారిణి వేగం మరియు ఖచ్చితత్వాన్ని సమం చేయడం కష్టమైంది. మునుపటి రౌండ్లలో ఆశావహుల మెరుపులను ప్రదర్శించిన హుడా, వాంగ్‌యొక్క స్థిరమైన షాట్‌మేకింగ్, కోర్టు నియంత్ర ణకు వ్యతిరేకంగా పోరాడటంలో వైఫల్యం చెందింది. ఈ సంవత్సరం ప్రారం భంలో సింగపూర్ ఓపెన్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత, వాంగ్ చేతిలో హుడా వరుసగా ఇది రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో ఒక గేమ్ గెలిచి, తదుపరి ఆ మ్యాచ్‌లో పరాజయం చెందింది.

# భారత్‌లో జరిగే హాకీ వరల్డ్‌కప్ నుంచి పాక్ ఔట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో జరగనున్న జూనియర్ హాకీ వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ వైదొలగినట్లు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ధృవీకరించింది. నవంబరు 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జూనియర్ హాకీ వరల్డ్‌కప్ జరగాల్సి ఉన్నది. /0258దేశంలోని చెన్నై, మధురై వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ తప్పుకున్న నేపథ్యంలో ఆ స్థానంలో మరో జట్టును ప్రకటించనున్నట్లు హాకీ ఫెడరేషన్ పేర్కొన్నది. వాస్తవానికి టోర్నీలోని గ్రూప్ బీలో పాకిస్థాన్ ఉన్నది. ఆ గ్రూపులోనే భారత్, చిలీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉన్నాయి. కాగా భారత్‌లో జరుగుతున్న టోర్నీల నుంచి పాకిస్థాన్ వైదొలగడం ఇదే రెండో సారి. గతంలో బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన పురుషుల ఆసియా కప్ తర్వాత పాకిస్తాన్ భారతదేశంలో ఇప్పుడు మరోసారి టోర్నీ నుండి తప్పుకుంది. ఇటీవల మెన్స్ ఆసియాకప్ నుంచి కూడా పాక్ టీమ్ తప్పుకున్నది. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆ టోర్నమెంట్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాది తర్వాత రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు బలహీనపడిన విషయం తెలిసిందే. జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ తప్పుకున్న విషయంపై తమకు సమాచారం లేదని హాకీ ఇండియా పేర్కొన్నది. కాగా పాకిస్తాన్ హాకీ సమాఖ్య కార్యదర్శి రాణా ముజాహిద్ ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. ఇటీవల జరిగిన ఆసియా కప్ క్రికెట్ ఈవెంట్ భారతదేశం పాకిస్తాన్ పట్ల తీవ్ర భావోద్వేగాలను కలిగి ఉందని నిరూపించిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ళు మా ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని పేరొకన్నారు. అంతేకాకుండా మొహ్సిన్ నక్వీ నుండి ట్రోఫీని స్వీకరించడానికి భారత్ నిరాకరించిందని చెప్పారు.

# వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్.. ప్రియా మాలిక్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ అండర్-23 విభాగంలో ప్రియా మాలిక్ పతకాన్ని దక్కించుకుంది. సెర్బియాలో జరిగిన 76 కిలోల కాంస్యంతో మహిళల ఫ్రీస్టైల్‌లో భారత పతకాల జాబితాను ప్రారంభించింది. అమెరికాకు చెందిన ఛాంపియన్ కైలీ వెల్కర్ చేతిలో తన తొలి రౌండ్ బౌట్‌ను కోల్పోయిన తర్వాత, ఆమె అద్భుతంగా పుంజుకుని కెనడాకు చెందిన నైలా బర్గెస్‌పై 10-0 తేడాతో తన రిపీచేజ్ బౌట్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత, ఆమె కాంస్య పతక పోరులో మెక్సికోకు చెందిన ఎడ్నా జిమెనెజ్ విల్లాల్బాను 8-1 తేడాతో ఓడించి, అండర్ 20 వరల్డ్స్‌లో రజతం తర్వాత ఈ సంవత్సరంలో తన రెండవవయస్సు గ్రూప్ పతకాన్ని గెలుచుకుంది. మొత్తం మీద, ఈ ప్రియాకు ఇది ఆరవ ప్రపంచ పతకం. ఇప్పటికే ఆమె రెండు అండర్ 17 ప్రపంచ టైటిళ్లు, మూడు అండర్ 20 పతకాలు సాధించకగా, తాజాగా ఇప్పుడు ఒక అండర్ 23 పతకాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రియా ఈ సంవత్సరం సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో కూడా పోటీ పడింది. కానీ పతకానికి ఒక్కటి మాత్రమే దూరంలో ఉంది.

# ఇవి కార్ల మార్కెట్‌లో లీడర్ 'బివైడి'

## టెస్లాను వెనక్కినెట్టేసిన చైనా సంస్థ



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) గ్లోబల్ మార్కెట్‌లో పెను మార్పు చోటు చేసుకుంది. ఏళ్లుగా అగ్రగామిగా కొనసాగుతున్న అమెరికా దిగ్గజం టెస్లా ఆధిపత్యానికి తెర దించుతూ, చైనాకు చెందిన ఆటోమొబైల్ తయార్షీ సంస్థ బీవైడీ అమ్మకాల్లో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల గణాంకాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తాజాగా విడుదలైన వివరాల ప్రకారం, 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు బీవైడీ సుమారు 16.1 లక్షల ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది. ఇదే సమయంలో టెస్లా అమ్మకాలు 12.2 లక్షల యూనిట్లుగా నమోదయ్యాయి. దీంతో తన ప్రత్యర్థి కంటే బీవైడీ దాదాపు 3. 88లక్షల వాహనాల భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ గణాంకాలతో ఈవీ మార్కెట్‌లో బీవైడీ తిరుగులేని శక్తిగా అవతరించింది. గతేడాది వాహనాల ఉత్పత్తిలో బీవైడీ స్వల్పంగా టెస్లాను అధిగమించింది. ఆ ఏడాది బీవైడీ 17.77 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయగా, టెస్లా కంటే ఇది 4,500 యూనిట్లు మాత్రమే ఎక్కువ. అయితే, అమ్మకాల విషయంలో మాత్రం టెస్లానే ఆధిక్యంలో నిలిచింది. 2024లో టెస్లా 17.9 లక్షల కార్లను అమ్మగా, బీవైడీ 17.6 లక్షల యూనిట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. కానీ 2025లో మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుత అమ్మకాల సరళిని బట్టి చూస్తే, ఈ ఏడాది బీవైడీ 20 లక్షల యూనిట్ల విక్రయాల మైలురాయిని సులువుగా దాటుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు, టెస్లా ఈ మార్కును చేరాలంటే గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే ఈసారి తన అమ్మకాలను 50 శాతానికి పైగా పెంచుకోవాల్సి ఉంటుంది. ఇది టెస్లాకు పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది.

# సెబీ నిబంధనల అతిక్రమణ

## 13 సంస్థలు, వ్యక్తులపై బహిష్కరణ వేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** స్టాక్ ఎక్ఛేంజిల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా 13 సంస్థలు, వ్యక్తులను సెక్యూరిటీస్ ట్రేడింగ్‌నుంచి మూడేళ్లపాటు పాల్గొనకుండా ఆంక్షలు విధించింది. బహిరంగం చేయని సమాచారంతో ఫ్రంట్‌రన్నింగ్‌ట్రేడింగ్ నిర్వహించారన్న ఫిర్యాదుల ఆధారంగా ఉత్తర్వులు అమలు చేసారు. 2021 జనవరి నుంచి 2022 అక్టోబరువరకూ మూడు కుటుంబ ట్రస్టులు భారత్ కనైయలాల్ సేఠ్ కుటుంబట్రస్టు, రవి కనయ్యలాల్‌సేథ్ కుటుంబట్రస్టు, అర్జున్ విచక్షణాత్మక ట్రస్టులు ఈ లావాదేవీలు నిర్వహించాయని బిగ్‌క్లైయింట్‌గా ఈమూడు సంస్థలు సమిష్టిట్రేడింగ్ నిర్వహించాయి. విచారణలో సెబీ ఈ సంస్థలు ట్రేడింగ్ బిగ్‌క్లయింట్‌ట్యాగ్‌ను బహిరంగంగా లేని సమాచారంతోనిర్వహించి ట్రేడింగ్ యాక్సెస్‌చేసినట్లు విచారణలో తేలింది. ఈ ట్రేడింగ్ విధానంవల్ల సెబీ మౌలికసూత్రాలను ఉల్లంఘించినట్లయిందని సెబీ పేర్కొంది. శంకర్ తుకారామ్ వడాత్కర్, సాక్షి శంకర్ వడాత్కర్, దీపేష్ మెహతా, పియూష్ మెహతా మరికొందరు వారు సొంతపేర్లతో కాని లేదా హిందూ అవిభాజ్య కుటుంబాలు, వారి భార్యల పేరిట కానీ ట్రేడింగ్ నిర్వహించారని తేలింది. సెబీ చట్టంలోని సెక్షన్ 12ఎ(ఎ)(బి),(సి), (ఇ)తోపాటు పిఎఫ్‌యుటిపి చట్టంపరిధిలోని 3,4 అధికారణాల ప్రకారం వారు శిక్షార్హులేనని తేల్చింది. ఒక మధ్యవర్తి ఉద్యోగిద్వారా నాన్ పబ్లిక్ సమాచారం సాధించి ఈ సంస్థలతో అనుసంధానించారని సెబీకి ఫిర్యాదులు వెళ్లాయి. సెబీ విచారణలో 424 సార్లు ఇలా అవకత వకలకు పాల్పడి రెండుకోట్లమేర అనుచిత లబ్దిని పొందినట్లు గుర్తించింది. అంతకుముందు ఆరుగురు నిందితులు తమ కేసును 2024లో సెటిల్ చేసుకున్నాయి. అలాగే ఆరునెలలపాటు మార్కెట్ బ్యాన్‌కూడా వీరిపై విధించారు. ఏంజెల్‌వన్ లిమిటెడ్ స్టాక్‌బ్రోకర్ ఎక్కువ ట్రేడింగ్ నిర్వహించింది. 21,64,500 రూపాయలు చెల్లించడం ద్వారా కొంతమేర బయటపడింది. అయితే మరో 13 మంది నిందితులను కూడా కొనుగోళ్లు, అమ్మకాల లావాదేవీలనుంచి బహిష్క రించింది. ఏడాది నుంచి మూడేళ్లపాటు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.



# ఎస్‌బిఐకి రెండు గ్లోబల్ అవార్డులు

**న్యూఢిల్లీ,అక్టోబరు 24:** ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల్లో నిర్వహించిన ప్రత్యేక ఈవెంట్లలో న్యూయార్క్ గ్లోబల్ ఫైనాన్స్‌నుంచి భారతీయ స్టేట్‌బ్యాంకు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించింది. ప్రపంచఉత్తమ వినియోగదారుని బ్యాంకు-2025, భారత్‌లో అత్యుత్తమ బ్యాంకు-2025 పురస్కారాలు సాధించింది. అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజంగా స్టేట్‌బ్యాంకు స్థానాన్ని ఈ అవార్డులు మరింత బలపరిచాయని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు. తమ బ్యాంకు పరిధిలో రోజుకు 65వేల కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నామని, డిజిటల్‌ఫస్ట్, కన్స్యూమర్‌ఫస్ట్ బ్యాంకుగా తమ మొబైల్ అప్లికేషన్ 10 కోట్లమందికిపైగా కస్టమర్లకు సేవలందిస్తోందన్నారు. అలాగే రోజువారి యూజర్లు కూడా కోటిమందికిపైగా ఉన్నారన్నారు. 30లక్షల మందికి హోం లోన్ అందించామని, ఈ విభాగంలోనే ఇప్పటివరకూరూ. 8.50లక్షలకోట్లురుణాలిచ్చినట్లు ప్రకటించారు. జూన్ 2025నాటికి బ్యాంకుడిపా జిట్లు రూ. 54.73లక్షలకోట్లు మార్కును అధిగ మించింది. అడ్వాన్సు లుకూడారూ. 42.54లక్షల కోట్లుగాఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన బ్యాంకుల్లో ఎస్‌బిఐ 4వ స్థానంలో నిలిచింది.

# ఆరురోజుల లాభాలకు బ్రేక్

## స్వల్ప నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ





**ముంబయి, అక్టోబరు 24:** ఆరురోజుల లాభాలకు ఈక్విటీమార్కెట్లలోబ్రేక్‌పడింది. సానుకూల దిశగానే మార్కెట్లుప్రారంభం అయినా చివరి వరకూ ఊగిసలాటనే కొనసాగింది. మెటల్, టెలికాం షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు కూడా ఒత్తిడిలోనే ముగిసాయి. అంతర్జాతీయ పరిణామాలు, త్రైమాసిక ఫలితాలు, ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు వంటివి భారీ ప్రభావంచూపించాయి. నిఫ్టీ 50సూచీ 96.25 పాయింట్లు నష్టంతో 25,795.15 పాయింట్లవద్దముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 344.52 పాయింట్లు క్షీణించి 84,211.88 వద్ద ముగిసింది. గడచిన ఆరు సెషన్లలోసెన్సెక్స్ 3.07శాతం, నిఫ్టీ 2.96శాతం లాభపడిన సంగతి తెలిసిందే. హిందూస్థాన్ యూనిలీవర్ 3.2, ఆదాని 1.65, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.41శాతం దిగజారాయి. మిడ్‌క్యాప్‌సూచీ 0.26శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 0.19శాతం క్షీణించాయి. మార్కెట్ల పరంగా బిఎస్ఇలో 1853 కంపెనీలు పెరిగితే 2323 కంపెనీల షేర్లుక్షీణించాయి. 169 కంపెనీలషేర్లు స్థిరంగా నిలిచాయి. ఇక మార్కెట్‌లో కాల్గేట్ పామోలివ్ 2.23శాతం, ఎల్ అండ్‌టి 0.28శాతం, సాగర్ సిమెంట్స్ 5.85 శాతం క్షీణించాయి. రెఫెక్స్ ఇండస్ట్రీస్ 2.59 శాతం పెరిగింది. పిటిసి ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ 13.48శాతంపెరిగింది. సౌత్ ఇండియా పేపర్‌మిల్స్ 16.14శాతం, క్రాంప్టన్ అండ్‌గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్రికల్స్ 0.95శాతం పెరిగాయి. ఆదిత్యబిర్లా సన్‌లైన్ ఎఎంసి 2.14శాతం పెరిగింది. టిటాన్ ఇన్‌టెక్ ఐదు శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. ఇక గ్లోబల్‌మార్కెట్లపరంగాయూరోపియన్ మార్కెట్లు దిగువన ముగిసాయి. ఆసియా మార్కెట్లు కొంతమేర గరిష్టంగా కొనసాగాయి. ఈవారంలోనే ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీ ఉంటుందన్న ప్రకటనలతో ఆసియా మార్కెట్లు ఊపందుకున్నాయి. ఎస్‌అండ్‌పి 500 0.58శాతంపెరిగితే డౌజోన్స్ పారిశ్రామిక సగటు 144.20 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 0.89శాతం పెరిగినట్లు గణాంకాలు చెపుతున్నాయి. ఎన్వీడియా, బ్రాడ్‌కామ్, అమెజాన్‌ల నుంచి వీటికి మద్దతు లభించింది.

# డాక్టర్ రెడ్డీస్ నికరలాభం 1437.2 కోట్లు

**ముంబయి, అక్టోబరు 24:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మేజర్ ఫార్మాసంస్థ డాక్టర్ రెడ్డిల్యాబ్స్ రెండోత్రైమాసికంలో నికరలాభం రూ. 1437.2కోట్లుగా ఉందని ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన 1255.3 కోట్లకంటే 14శాతం నికరలాభాలుపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా రాబడులు 8805.1కోట్లుగా ఉంది. గత ఏడాది 8016.2 కోట్లనుంచి చూస్తే 9.8శాతం పెరిగింది. క్రమానుగతంగాచూస్తే మూడుశాతం పెరిగింది. రెండోత్రైమాసికంలో ఎక్కువగా బ్రాండెడ్ మార్కెట్లనుంచే రాబ డులుపెరిగాయి. నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ పోర్టుఫోలియో రాణించింది. అమెరికాలో లెనాలి డోమైడ్ సేల్స్ విక్రయాలను ఈ ఎన్నార్టీ కవర్ చేసిందని కంపెనీ చెపుతోంది. కంపెనీకి యూరోప్ దేశాలనుంచి 1376కోట్లు రాబడి వస్తే 138శాతంె ఎరిగింది. భారత్‌లో బిజినెస్ 1578 కోట్లుగా ఉంది. అంటే 13శాతంపెరిగింది. వర్ధమాన మార్కెట్లనుంచి 1655 కోట్లుగా అంటే 14శాతం పెరిగింది. ఎబిటిడా ప్రకారంచూస్తే ఈ త్రైమాసికంలో 2351.1 కోట్లుగా ఉది. గత ఏడాది కంటే 3శాతం పెరిగింది. ఎబిటిడా మార్జిన్ కూడా 26.7జవాతంగా ఉంది. ఆపరేషన్స్ ద్వారా రాబడులు 8805.1 కోట్లురాగా నికర లాభం 1437.2 కోట్లు, ప్రతి వాటాకు రాబడులు 17.26 రూపాయలుగా ఉంది.

# వాణిజ్యప్రకటనల సృష్టికర్త కన్నుమూత

## పీయూష్ పాండే అంటేనే అడ్వర్టయిజ్‌మెంట్ దిగ్గజం అని పేరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** అడ్వర్టైజింగ్ దిగ్గజం పీయూష్ పాండే మృతిచెందారు. ఆయన వయసు 70 ఏళ్లు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్ లాంటి ప్రఖ్యాత బ్రాండ్‌లకు ఆయన యాడ్స్ రూపొందించారు. గత కొన్నాళ్ల నుంచి ఆయన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. శనివారం ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి ఆయన అడ్వర్టైజింగ్ పరిశ్రమలో ఉన్నారు. ఓగ్లివీ యాడ్ కంపెనీలో చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా చేశారు. 1982లో ఓగ్లివీ కంపెనీలో పాండే చేరారు. సన్‌లైట్ డిటర్జెంట్ కోసం ఆయన తొలిసారి యాడ్ రాశారు. ఆరేళ్ల తర్వాత కంపెనీ క్రియేటివ్ శాఖలో చేరాడు. ఆ తర్వాత ఎన్నో పాపులర్ యాడ్స్‌ను ఆయన రూపొందించారు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్, లూనా మోపెడ్, ఫార్చ్యూన్ ఆయిల్‌తో పాటు అనేక బ్రాండ్లకు యాడ్స్‌ను తయారు చేశారు. ఓగ్లివీ ఇండియా యాడ్ ఏజెన్సీ ఆయన నాయకత్వంలో వరుసగా 12 ఏళ్ల పాటు నెంబర్ వన్ స్థానంలో కొనసాగింది. పాండే ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. 2016లో ఆయన్ను పద్మశ్రీ వరించింది. సినిమాల్లో కూడా ఆయన నటించారు. 2013లో రిలీజైన మద్రాస్ కేఫ్‌లో నటించారు. జాతీయ సమగ్రత కోసం రూపొందించిన మిలీ సుర్ మేరా తుమారా పాటకు సాహిత్యాన్ని ఆయనే అందించారు. భోపాల్ ఎక్స్‌ప్రెస్ అనే చిత్రానికి ఆయన స్క్రీన్‌ప్లే సహకారం అందించారు. పీయూష్ పాండే మృతిపట్ల అనేక మంది సెలబ్రిటీలు, నేతలు సంతాపం తెలిపారు. భారతీయ అడ్వర్టైజింగ్ రంగంలో ఆయన లెజెండ్ అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పీయూష్ పాండే సృజనాత్మకత అద్భుతమని ప్రధాని మోడీ అన్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14